ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-1-2023 ఆదివారం సంపుటి : 28 సంచిక : 346, పేజీలు : 10+4 వెల : 8.00


**శబరిమలలో మకర జ్యోతి దర్శనం** 2లో

**జోడో యాత్రలో విషాదం కాంగ్రెస్ ఎంపి మృతి** 5లో

## శుభాకాంక్షలు



మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

**-డా॥ గిరీష్ కుమార్ సంఘీ**
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

### సెలవు

పండుగ సందర్భంగా ఆదివారం 'వార్త' కార్యాలయానికి సెలవు. సోమవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 17వ తేదీ మంగళవారం.

# సంబరాల సంక్రాంతి

## కుటుంబ సమేతంగా వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్

## రైతులకు పూర్తి స్థాయిలో ప్రభుత్వ సాయం లభిస్తుందన్న సిఎం

## తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి



సంక్రాంతి వేడుకల్లో హరిదాసుకు బిక్షవేస్తున్న సిఎం జగన్ దంపతులు

**విజయవాడ,జనవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల జీవితాల్లో ప్రతినిత్యం సంక్రాంతులను నిలిపేదిశలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వారి సంక్షేమ కోసం పలు పథకాలను అందిస్తోందన్నారు. వ్యవసాయరంగానికి అత్యంత ప్రాధాన్యతినిస్తున్న ప్రభుత్వం పలు అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధరలు లభించినప్పుడే వారి శ్రమకు తగిన ఫలితం దక్కుతుందన్నారు.గతంలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు రంగంలో దళారీతనం అధికంగా ఉండేదన్నారు. రైతులను నిలువునా దోపిడి చేసే ఆ వ్యవస్థకు ప్రభుత్వం చెక్‌పెట్టిందన్నారు.రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించి,తదనుగుణంగా కొనుగోళ్లు జరిగే విధంగా ప్రభుత్వమే చర్యలు తీసుకుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. సంక్రాంతి పండుగ వ్యవసాయంపై ఆధారపడ్డ అన్నదాతలకు అత్యంత ముఖ్యమైనదన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాసంలోని గోశాల ప్రాంగణంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఎం జగన్ తన భార్యతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయడం ద్వారా ఈ ఉత్సవాలను ప్రారంభించారు.ఈ వేడుకల్లో సిఎం వైఎస్ జగన్ దంపతులు పాల్గొన్నారు. పంచెకట్టుతో సంప్రదాయ దుస్తుల్లో వేడుకలకు సిఎం హాజరయ్యారు. వేడుకల్లో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ.ప్రభుత్వచీఫ్‌విప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,మంత్రి జోగి రమేష్, టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ≫2



## నేటి నుంచి వందే భారత్

### తెలుగు రాష్ట్రాల్లో పరుగులు తీయనున్న హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, జనవరి 14 ప్రభాతవార్త :** ప్రస్తుత ఆంగ్ల నూతన సంవత్సరంలో తెలుగు వారి తొలి పండుగ అయిన సంక్రాంతి పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని రైల్వే శాఖ, అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో 130 కిలోమీటర్ల గరిష్ట వేగంతో తిరిగే వందే భారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, ఈ నెల 15న వర్చువల్ ద్వారా జరిగే ≫2

## ప్రతి మూడోవారంలో ఉద్యోగ ప్రకటన

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 14 ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మోడి సర్కారు పనిచేస్తుందని, ఇందులో భాగంగా 10లక్షల ఉద్యోగాల భర్తీనిలక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తాము 10లక్షల ఉద్యోగాల భర్తీని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతి నెల లక్షల ఉద్యోగాల భర్తీ కోసం మూడో వారంలో ఉద్యోగ ప్రకటన ఇస్తున్నామన్నారు. ఇప్పటికే రెండు దఫాలుగా ఉద్యోగాలు భర్తీ చేసినట్లు చెప్పారు. ఈనెల 20న మరికొందరికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేస్తామని అన్నారు. ప్రజారోగ్యానికి కేంద్రం పెద్దపీట వేస్తోందని కిషన్‌రెడ్డి చెప్పారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద దేశవ్యాప్తంగా లక్షా 50వేల వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. వెల్‌నెస్ సెంటర్లలో అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. గతంలో దేశవ్యాప్తంగా 387 మెడికల్ కాలేజీలు ఉంటే ప్రస్తుతం ఆ సంఖ్య 606కు పెరిగిందన్నారు. ఏడు ఎయిమ్స్ ఆసుపత్రుల స్థానంలో ఇప్పుడు 22కు ≫2

# వెనక్కి తగ్గని 'కోళ్లు'



### కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాల్లో జోరుగా సాగుతున్న పందాలు

### పోటీలను నియంత్రించలేక చేతులెత్తేసిన పోలీసులు

**విజయవాడ, జనవరి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతున్నాయి.,ప్రభుత్వ ఆదేశాలను, ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కోడిపందాలు జోరుగా సాగుతున్నాయి. పోలీసు హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా ఆ పార్టీ,ఈ పార్టీ అని లేకుండా కోడిపందాల బరులు రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. విద్య, వృత్తి నిమిత్తం సుదూర ప్రాంతాలకు వెళ్లిన వారంతా పండుగ సందర్భంగా సొంతూళ్లకు చేరుకున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లోని పలు కీలక ప్రాంతాల్లో కోడిపందాల సందడి నెలకుంది. కోవిడ్‌ను సైతం లెక్కించకుండా పందాలు కాస్తున్నారు. ఈ సందర్భంగా ఆయా బరుల సమీపంలో వేసిన డేరాల్లో ల్యాప్‌టాప్‌ల నుంచి ఆన్‌లైన్‌లోంచి బరుల్లో పందాలు చేస్తూ బెట్టింగ్‌కు పాల్పడుతున్న బ్యాచ్‌లున్నారు. అంతే కాకుండా బరిలో జరుగుతున్న పందాలను స్క్రీన్‌లపై కొన్ని శిబిరాల్లో ప్రదర్శిస్తూ పోటీలు నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల శివారుల్లో నదీతీరంలోని లంకల్లో సాగుతున్న కోడి పందాలకు వివిధ రాష్ట్రాల నుంచి భారీగా పందాలు చూసేందుకు తరలివస్తున్నారు. పలు బరుల వద్ద పోటీలను నియంత్రించలేక పోలీసులు చేతులు ఎత్తేసారు. అనేక బరులను అధికార,విపక్షాల నాయకులు కలిసికట్టుగా నిర్వహిస్తున్నారు.బరులకు తోడు చక్రజూదం.పేకాట.మూజువాణి ఆటలు, ఇతర కార్యక్రమాలకు కొదవ లేదు.జనం కోవిడ్‌ను లెక్కించని పరిస్థితి.దీంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

తెలుగు వారి పెద్ద పండుగలో మొదటిదైన భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే చిన్నా పెద్ద అంతా భోగి వేడుకల్లో పాల్గొన్నారు. గంగిరెద్దులు, హరిదాసులు, మేలాల నడుమ రంగవల్లులపై గొబ్బెమ్మలు ఉంచి భోగి మంటలు వేశారు. వాటి చుట్టూ ప్రదక్షిణలు చేసి సందడి చేశారు. కరోనా చేదు జ్ఞాపకాలను భోగిమంటల్లో వేసి.. తీపి గురుతులతో సంక్రాంతికి ఆహ్వానం పలుకుదామని రాష్ట్ర దేవాదాయశాఖ నిర్వహిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులతో కలసి భోగి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరి జీవితంపై ప్రభావం చూపిన కరోనాతో పాటు, మనిషిలోని చెడును తగులబెట్టి మన చుట్టూ మంచిని విస్మరించడమే ఈ భోగి మంటల అంతరార్థంగా మంత్రి పేర్కొన్నారు. పాడిపంటలుచేతికొచ్చే సమయంలో చేసుకునే సంక్రాంతి ≫2



నెల్లూరులో శనివారం భోగి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కుటుంబ సభ్యులు

## ఢిల్లీ డిప్యూటీ సిఎం సిసోడియా ఇల్లు సోదా

### లిక్కర్ స్కాం కేసు దర్యాప్తు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా ఇల్లు, కార్యాలయంలో సిబిఐ అధికారులు శనివారం నాడు సోదాలు చేబట్టారు. ఇంతకు ముందు పలుమార్లు ఆయన ఇంటితో పాటు ఢిల్లీలోని ఢిల్లీ సచివాలయంలో గల సిసోడియా కార్యాలయంలో తనిఖీలు చేబట్టిన సిబిఐ అధికారులు మరోసారి రెండు చోట్ల సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిసోడియా కార్యాలయంలోని ఫైళ్లను పరిశీలించిన సిబిఐ అధికారులు ఆయన ఇంట్లోని లాకర్లను తెరిపించి అందులోని పత్రాలను పరిశీలించారు. గంటన్నర పాటు సిబిఐ అధికారులు రెండు చోట్ల తనిఖీలు చేబట్టారు. కాగా సిబిఐ అ ధికారులు తన ఇంటితో పాటు కార్యాలయంపై దాడులు నిర్వహించిన విషయమై సిసోడియా ట్వీట్ చేస్తూ సిబిఐ ఎన్నిసార్లు దాడులు నిర్వహించినా ఆ విభాగం అధికారులకు ఏమీ దొరకదని తెలిపారు. లిక్కర్ స్కాంలో ఏమీ జరగలేదని, ఇందులో తాను నిర్దోషినని ఆయన తెలిపారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, అలాంటప్పుడు సిబిఐ కానీ ఏ విభాగం దాడులు చేసినా ఏమీ లభించదని ఆయన వ్యంగంగా తెలిపారు. కాగా ఈ స్కాంలో మనీష్ సిసోడియా పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సిబిఐ అధికారులు ఛార్జిషీట్‌లో మాత్రం ఆయన పేరును ఎక్కడా ప్రస్తావించక పోవడం గమనార్హం.

**జిఒ-1 ప్రతులు భోగిమంటల్లో వేసిన చంద్రబాబు**
**ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన** 3లో



శనివారం యర్రాతివారిపల్లెలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి

## రాష్ట్రానికి మంచిరోజులు

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**సదుం, జనవరి 14 ప్రభాతవార్త:** వైఎస్ జగన్‌మెహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన 2019వ సంవత్సరం నుంచే రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని రాష్ట్ర విద్యుత్ అటవీ, పర్యావరణ, భూగర్భగనుల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన యర్రాతివారిపల్లెలో విలేకరులతో మాట్లాడుతూ నారావారి పల్లెకు వచ్చిన చంద్రబాబునాయుడు శుభమా అని పండుగ చేసుకోకుండా తనను తలచుకుంటూ జిఒ నెంబరు 1ని దహనం చేస్తు ఏడుస్తున్నాడన్నారు.గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు ఇదేవిదంగా ఏడిచాడని ఇప్పుడు జగన్‌ను, మంత్రి వర్గాన్ని చూసి ఏడుస్తున్నాడన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు వస్తాయని 2024 తర్వాత రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయనిచంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జిల్లా వాసులు ముఖ్యమంత్రులుగా పని చేసినా ఈజిల్లాకు ఏమి చేసింది లేదన్నారు. తాను కాంగ్రెస్‌లో ఉన్నప్పటి నుంచి జిల్లాలో చంద్రబాబు ఎక్కడా మెజారిటి సాధించలేదని చెప్పారు. టిడిపి రౌడీలను, గూండాలను పుంగనూరులో తిప్పుతూ ప్రజలకు నష్టాలు కలిగిస్తుంటే వారిపై కేసులు పెట్టకూడదని చెప్పడం సిగ్గుచేటన్నారు. మీకార్యకర్తలు అరాచకాలు చేస్తుంటే చూస్తూ వదిలేయాలా అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు అనవసరంగా మిధున్‌రెడ్డిని జైలులో పెట్టించలేదా అని నిలదీశారు. మద్యంతర ఎన్నికలు వస్తాయని చంద్రబాబు అనుకుంటున్నాడని, ఆఎ న్నికలు కాదు ఏ ఎన్నికలు వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తప్పకుండా సిఎం అవుతాడని చెప్పారు. ఆరోజు కూడా ఈరోజు ఏడ్చినట్లే ఏడుస్తావని జిల్లాలో ముఖ్యమంత్రిగా ఉండి ఏమి చేశావో చెప్పాలన్నారు. నువ్వు చేయలేని పనులు జగన్‌మోహన్‌రెడ్డి చేశాడన్నారు. అప్పట్లో పేదలకు ఇళ్లు ఇచ్చి ≫2









గుజరాత్‌లోని ఓ దేవాలయంలో గోమాతకు హారతి ఇస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌సా

# నేటి నుంచి వందే భారత్

≫ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారంఉదయం 10:30 గటలకు సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెం.02844 తొలి వందే భారత్ హైస్పీడ్ రైలు ప్రత్యేక సర్వీసును ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పచ్చ జెండా ఊపి ప్రారంభిస్తారని రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రారంభం రోజున సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 02844వ వందేభారత్‌ప్రత్యేక రైలు సర్వీసులు ఆదివారం ఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి విశాఖపట్నంకు రాత్రి 8:45 గంటలకు చేరుకుంటుంది. ప్రజల సందర్శనార్థ:ప్రారంభం రోజున మార్గ మధ్యంలో, చెర్లపల్లి, భువనగిరి, జనగాం, ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, కొండపల్లి, విజయవాడ, నూజివీడు, ఏలూరు, తాడేపల్లి గూడెం, నిడదవోలు, రాజమండ్రి, ద్వారపుడి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ రైల్వే స్టేషన్లలో నిలుస్తోంది. ఇదిలా ఉండగా, ఈ నెల 16 సోమవారం నుంచి శనివారం వరకు (ఆదివారం మినహా) విశాఖ-సికింద్రాబాద్-విశాఖల మధ్య ప్రతిరోజూ తిరిగే నెంబర్ 20833/34 వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకల వివరాలను రైల్వే బోర్డు కోచింగ్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ వివేక్‌కుమార్ సిన్హా విడుదల చేశారు. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 20833 వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు విశాఖ నుంచి ప్రతిరజు ఉదయం 5:45 గంటలకు బయల్దేరి, రాజమండ్రి 07:55/57, విజయవాడ 10:00/05, ఖమ్మం 11:00/01, వరంగల్లు 12:05/06, సికింద్రాబాద్‌కు మధ్యాహ్నం 2:15 గంటలకు చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 20834 వందేభారత్ హైస్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సోమవారం నుంచి శనివారం ప్రతి రోజు మధ్యాహ్నం 3:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, వరంగల్లుకు సాయంత్రం 4:35/36, ఖమ్మం 05:45/46, విజయవాడ 07:00/05, రాజమండ్రి 08:58/9:00 విశాఖపట్నంకు రాత్రి 11:30 గంటలకు చేరుకుంటుంది. ప్రయాణంలో 25శాతంనుంచి 45శాతంమేర సమయం ఆదా అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# మూడోవారంలో ఉద్యోగ ప్రకటన

≫ అందుబాటులోకి వచ్చాయన్నారు. 2024లో మరో తొమ్మిది ఎయిమ్స్ ఆసుపత్రులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. మంత్రి కెటిఆర్ చదువుకున్న అజ్ఞాని అని అన్నారు. ఇటీవల మంత్రి పదేపదే వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో తాను చేసిన సేవా కార్యక్రమాలను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. అనాథ పిల్లలకు కుర్‌కురే ప్యాకెట్లు పంచిపెడితే తప్పుబట్టడం ఎంత వరకు కరెక్టు అన్నారు. సిఎం కెసిఆర్ కంటే మంత్రి కెటిఆర్ దిగజారి మాట్లాడుతున్నారన్నారు. బిజెపిలో కష్టపడి సామాన్య కార్యకర్త నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు. తండ్రిని అడ్డుపెట్టుకుని కెటిఆర్‌లాగా మంత్రి కాలేదన్నారు. కరోనా సమయంలో గాంధీఆసుపత్రికి వెళ్లి బాధితులకు ఎన్నిసార్లు పరామర్శించానో ప్రజలకు తెలుసునన్నారు.

## శబరిమలలో మకర జ్యోతి దర్శనం

**శబరిమల, జనవరి 14:** హరిహర క్షేత్రం శబరిమల 'స్వామియే శరణం అయ్యప్ప అంటూ మార్మోగింది. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనంతో లక్షలాది భక్తులు పులకించి పోయారు. భక్తుల సుదీర్ఘ దీక్ష, నిరీక్షణకు తెరతీస్తూ శబరిమల ఆలయానికి ఈశాన్యదిశలో పొన్నాంబలం మేడు పర్వతశ్రేణుల నుంచి వెలుగులీనుతూ జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో, భక్తులు పరవశించిపోయి స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణు ఘోషలు పెట్టగా శబరి గిరులు ప్రతిధ్వనించాయి. మకర సంక్రాంతి రోజున జ్యోతిని దర్శించుకుంటే సాక్షాత్తూ అయ్యప్ప స్వామిని చూసినట్లేనని భక్తులు భావిస్తారు. అందుకే జ్యోతి దర్శనం రోజున భక్తులు పెద్ద సంఖ్యలో శబరిమలకు చేరుకుంటారు. మకర సంక్రాంతి రోజున పొన్నాంబలంమేడు పర్వత శ్రేణుల నుంచి జ్యోతి దర్శనమవుతుంది.



శనివారం విజయవాడలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు, కళాకారులతో సిఎం జగన్ దంపతులు

# సంబరాల సంక్రాంతి

≫ ఎంపి నందిగం సురేష్ తదితరులుపాల్గొన్నారు. సంబరాల్లో గోదాదేవి కల్యాణం, సంప్రదాయక గంగిరెద్దులు, హరిదాసులు, కనకతప్పెట్లు, ఇతర మేళతాళాలుతో సందడి వాతావరణం చోటు చేసుకుంది. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలో చిన్నారులతో సిఎం జగన్ సరదాగా కాసేపు ముచ్చటించారు. గంగిరెద్దులను ముద్దాడారు. నవజాత శిశువు ఒక తల్లి సీఎం జగన్ వద్దకు తీసుకుని రాగా సంప్రదాయసిద్ధంగా నామకరణం చేసారు. హరిదాసులకు సీఎం జగన్ దంపతలు బిక్షవేసారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని పేర్కొన్నారు. ప్రతి ఇంట ఆనందాలు వెల్లి విరియాలని సిఎం జగన్ ఆకాక్షించారు. రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భోగి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. 'మన సంస్కృతి సంప్రదాయాలకు, సొంత గ్రామాలపై మమకారానికి, వ్యవసాయానికి, రైతులకు మనమంతా ఇచ్చే గౌరవానికి ప్రతీక సంక్రాంతి, భోగిమంటలు, రంగవల్లులు, పండుగ తెచ్చే సంబరాలతో ప్రతి ఇంటా ఆనందాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ప్రజలందరికి భోగి, మకర సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా వ్యవసాయ రంగానికి చెందిన అధికారులు, సిఎంఒ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. వారికి పలు మార్గదర్శకాలు జారీ చేసారు. వ్యవసాయరంగానికి చెందిన పలుఅంశాలకు సంబంధించి వ్యవసాయరంగానికి అనువ్యారీతిలో మనం భారీగా నిధుల కేటాయిస్తున్నామన్నారు, పట్టుబడిసహాయం కోసం రైతుభరోసా ద్వారా ఏడాదికి రూ.13500లను మూడు విడుతలుగా ఒకొక్కక్క రైతుఖాతాకు జమ చేస్తున్నామన్నారు. తద్వారా రైతులు ఆర్థికంగా పటిష్టంగా ఉండేం దుకు ప్రభుత్వం కృషిచేస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం చేసే ప్రతి పని రైతులకు మేలు చేసేదిగా ఉంటుందన్నారు. రైతుభరోసా కేంద్రాలు, పంటలకు పగటిపూట 9గంటలు నిరంతరాయ ఉచిత విద్యుత్తు, మల్టీపర్పస్ సెంటర్లుద్వారా అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పండించిన ధరకు గిట్టుబాటురాదనే దిగులు రైతుల్లో ఉండకూడదన్నారు. కనీస మద్దతు ధర అందక రైతు నష్టపోకూడ దన్నారు. రైతుల ఉత్పత్తులకు గ్రామాల్లో కుడా మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పించడానికి జనతా బజారుల వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రైతుల ఉత్పత్తులకు మంచి మార్కెటింగ్ కోసం ఇప్పటికే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకున్న రిలయెన్స్, ఐటీసీ, పీఅండ్‌జీ, హిందుస్తాన్ లీవరు వంటి సంస్థలు కుడా జనతా బజారుల్లోకి రావాలన్నారు. ఈ-మార్కెటింగ్ ఫ్లాట్‌ఫారం మీద మరింత దృష్టి కేంద్రీకరించడంతో పాటుగా బహిరంగమార్కెట్‌లో ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుదారుల ఇవరాలను డేటా ఆ ఫ్లాట్‌ఫారంకు అనుసంధానం చేయాలని అధికారులను సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ఈ సీజన్‌లో కూడా దాదాపు రూ.5వేల కోట్లుమేరకు వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు జరగాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో మార్కెట్ ఇంటిలిజెన్స్ వ్యవస్థ క్రియాశీలకంగా వ్యవహరించాలన్నారు. మార్కెట్లో పోటీ పెరగాలన్నారు. ఇందుకుగాను రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. రైతన్నకు మనం మెరుగైన ధరను ఇస్తే, మార్కెట్లో మరింతగా రేటు వచ్చే అవకాశం ఉందన్నారు. మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులకు గిరాకి పెంచేందుకు ప్రభుత్వమే ఉత్పత్తులను కొని మార్కెట్లో పోటీ పెంచుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో చేపట్టిన చర్యలను కచ్చితంగా వారికి వివరించాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ సహాయకులు అన్ని విధాలుగా రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాల న్నారు. వ్యవసాయ ఉత్పత్తులు కుడదని అధికారులకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 24 పంటలకు గాను మద్దతుధరలను ప్రకటించిన విషయం రైతులందరికి అవగాహన కావాలన్నారు. దేశచరిత్రలోనే ఎన్నడులేని రీతిలో పసుపు పంటకు క్వింటాకు రూ.6850 మద్దతు ధరను నిర్ణయించినట్లు తెలిపారు. మిర్చి పంటకు క్వింటాకు రూ.7000లకుపైగా మద్దతుధరను నిర్ణయించామన్నారు. ధాన్యం గ్రేడ్‌కి క్వింటాకు రూ,1888లకు, ధాన్యం సాధారణ రకాలకు క్వింటాలుకు రూ.1868లు గిట్టుబాటు ధర ప్రకటించినట్లు తెలిపారు. కొర్రలు, అండు కొర్రలు, అరికెలు, వరిగలు, ఊదలు, సాములు వంటి చిరుధాన్యాలకు క్వింటా ఒక్కింటికి రూ.2500లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. సంకరజాతి జొన్న వంగడాలుకు క్వింటా ఒక్కింటికి రూ.2620ని గిట్టుబాటు ధరగా ప్రకటించారు. పశువుల దాణాగా వినియోగించే జొన్నలకు క్వింటా ఒక్కింటికి రూ.1850గా గిట్టుబాటు ధరలను ప్రకటించారు. జొన్నల్లో మాల్‌దండి రకానికి క్వింటాకి రూ.2640లు, సజ్జలు క్వింటాలుకు 2150, రాగులకు క్వింటాలు రూ.3295లు, మొక్క జొన్నకు క్వింటా ఒక్కింటికి రూ.1850లు గిట్టుబాటు ధరలను ప్రకటించారు.. కందులు క్వింటా ఒక్కింటికి రూ.6000గిట్టుబాటు ధరను ప్రకటించారు. పెసలుకు క్వింటా ఒక్కింటికి రూ.7,196ను గిట్టుబాటు ధరగా ప్రకటించారు. ఖరీఫ్‌లో అక్టోబరు నుంచి డిసెంబరు వరకు రబీలో ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ వరకు కొనుగోళ్లను సాగిస్తారు. మినుములకు క్వింటా ఒక్కింటికి రూ.6000 గిట్టుబాటు ధరను ప్రకటించారువేరుశనగకు క్వింటా ఒక్కింటికి రూ.5275 గిట్టుబాటు ధరనుప్రకటించారు. కొబ్బరి(మర)కు క్వింటాఒక్కింటికి రూ.9960, కొబ్బరి బాల్‌కు రూ.10300లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. పత్తి(పొట్టిపింజ)కు క్వింటా ఒక్కింటికి రూ.5,515, పత్తి(పొడవు పింజకు)కు కి ్వంటా ఒక్కింటికి రూ.5825 మద్దతు ధరను ప్రకటించారు. బత్తాయి, చినీ(మౌసంబీ)లకు క్వింటా ఒక్కింటికి రూ.1400లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. శనగలుకు క్వింటా ఒక్కింటికి రూ.5100లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. సోయాబీన్ క్వింటా ఒక్కింటికి రూ.3880లు గిట్టుబాటు ధర ప్రకటించామన్నారు. పొద్దుతిరుగుడు క్వింటా ఒక్కింటికి రూ.5885లు గిట్టుబాటు ధరను ప్రకటించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులతో పాటుగా, మార్కెటింగ్ అవసరాలకు అనుగుణంగా పంటల ఎంపిక, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరల కల్పనతో పాటు మార్కెటింగ్ తదితర సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలను ప్రకటిస్తూ ప్రభుత్వం ప్రచురించిన పోస్టరు ప్రతి రైతుభరోసా కేంద్రంలోను, గ్రామ సచివాలయంలో ప్రకటించాలని అధికారులకు సూచించారు, చిన్న, మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:14/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 372597
2nd Prize Rs.7000/- 63863
3rd Prize Rs.3500/-
11129 15100 37729 40419 41850
68350 86466 91513 93161 93676
4th Prize Rs.200/-
0960 1592 3763 4441 5197 5685 6625
8613 9057 9882
5th Prize Rs.100/-
1582 1606 2033 2951 3606 4469 6502
6640 7426 7606
6th Prize Rs.50/-
0080 1326 2972 4049 6172 7654 9030
0126 1430 3027 4095 6499 7724 9103
0348 1587 3087 4184 6710 7821 9339
0395 1641 3112 4478 6800 7851 9349
0405 1645 3246 4485 6828 7886 9479
0415 1785 3314 4601 6927 7894 9566
0417 2037 3352 4632 7009 8094 9595
0614 2127 3605 4882 7054 8199 9680
0633 2297 3666 4976 7089 8242 9826
0640 2306 3714 5050 7098 8273 9909
0647 2309 3801 5248 7163 8286
0868 2370 3831 5375 7268 8612
0974 2416 3885 5680 7325 8627
1046 2771 3890 5744 7381 8634
1199 2913 3900 5959 7626 8962

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 197273
2nd Prize Rs.7000/- 69848
3rd Prize Rs.3500/-
03554 28541 47089 49982 57236
59075 62175 64791 79908 95405
4th Prize Rs.200/-
0971 1309 1373 3015 3031 4826 5082
6228 7225 8738
5th Prize Rs.100/-
0207 1521 3968 4975 6638 6681 7226
8256 8950 9816
6th Prize Rs.50/-
0257 1623 3140 4201 5170 6945 8419
0329 1647 3251 4234 5555 7246 8503
0403 1863 3323 4291 5674 7377 8533
0418 1997 3440 4390 5837 7648 8639
0458 2033 3644 4394 5941 7677 8712
0625 2113 3752 4462 5999 7783 8840
0768 2115 3828 4557 6103 7822 8993
0780 2249 3928 4921 6156 7882 9062
0826 2426 3973 4929 6309 7960 9229
0858 2543 3979 4943 6357 8097 9424
1091 2727 3981 5003 6599 8115
1423 2769 4113 5005 6650 8159
1427 3091 4123 5070 6760 8186
1437 3096 4167 5129 6858 8247
1605 3108 4196 5144 6915 8362

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:14/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 874851
2nd Prize Rs.7000/- 71466
3rd Prize Rs.3500/-
10186 21945 31837 32145 42921
53382 54246 87087 87515 91225
4th Prize Rs.200/-
0392 0622 0814 1482 1889 1946 5346
7637 8265 8955
5th Prize Rs.100/-
0930 2627 5684 5993 6296 6733 7402
7961 8319 8909
6th Prize Rs.50/-
0012 1341 2452 3855 5728 7272 9170
0091 1499 2510 3965 5866 7417 9230
0258 1705 2689 3982 6122 7446 9347
0489 1902 2733 4024 6249 7497 9399
0499 1916 2963 4350 6251 7567 9477
0646 1956 2981 4567 6471 7731 9500
0766 2050 3144 4592 6656 8133 9695
0802 2117 3167 4653 6855 8527 9745
0852 2136 3325 4775 6936 8589 9789
0888 2150 3479 4978 6970 8632 9829
0915 2242 3671 5262 7083 8737
1153 2256 3721 5327 7085 8768
1169 2318 3795 5458 7141 8792
1303 2395 3801 5467 7145 8961
1307 2421 3845 5607 7246 9017

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 917182
2nd Prize Rs.7000/- 74142
3rd Prize Rs.3500/-
15146 17093 25805 51858 59164
66037 75847 76188 83981 85446
4th Prize Rs.200/-
1335 1975 2090 2740 2860 4728 5770
7040 8400 9716
5th Prize Rs.100/-
4178 4318 5488 6932 7479 8230 8469
8725 9619 9650
6th Prize Rs.50/-
0257 1687 3105 4330 5967 7358 9307
0260 1726 3243 4517 6022 7394 9387
0355 1797 3484 4551 6085 7498 9507
0448 1906 3540 4572 6086 7741 9511
0488 1958 3575 4657 6170 7832 9635
0738 2050 3582 4773 6303 7985 9697
0834 2140 3706 5027 6327 8048 9711
0843 2247 3721 5061 6438 8611 9842
0951 2256 3741 5094 6525 8870 9889
0982 2572 3780 5266 6568 8889 9961
1402 2777 3813 5395 6743 9120
1405 2856 3957 5477 7172 9139
1426 2889 4024 5766 7197 9158
1483 3059 4065 5779 7222 9169
1627 3090 4099 5965 7353 9177

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:14/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 721469
2nd Prize Rs.7000/- 82671
3rd Prize Rs.3500/-
00360 25788 27058 35489 57607
62607 68388 71814 72291 86624
4th Prize Rs.200/-
0260 1482 1818 2527 3585 4353 5286
7073 9554 9578
5th Prize Rs.100/-
1717 2029 2325 4683 4929 5140 6759
6815 8300 8934
6th Prize Rs.50/-
0230 1072 2853 4398 6287 7568 9061
0283 1435 2938 4525 6289 7803 9132
0346 1486 2977 4528 6429 8124 9406
0357 1532 3107 4560 6430 8211 9494
0422 1635 3189 4674 6641 8213 9529
0488 1780 3204 5241 6690 8294 9588
0586 1921 3257 5387 6715 8359 9641
0621 1985 3493 5402 6960 8392 9753
0633 2036 3517 5412 7019 8420 9776
0641 2125 3522 5561 7024 8446 9870
0783 2469 3660 5563 7116 8498
0904 2517 3829 5636 7269 8614
1012 2650 3832 5724 7283 8657
1036 2700 4168 5780 7411 8695
1069 2760 4234 5946 7445 8724

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 523456
2nd Prize Rs.7000/- 21651
3rd Prize Rs.3500/-
04722 06858 36680 50788 51846
63227 81363 88990 97037 99857
4th Prize Rs.200/-
0620 2385 2751 6289 8531 8727 8877
9441 9566 9694
5th Prize Rs.100/-
1923 3505 4628 6060 6179 6295 6447
8852 9535 9966
6th Prize Rs.50/-
0022 1140 2645 4379 6338 7775 9284
0054 1141 3267 4406 6341 7840 9309
0094 1178 3281 4538 6413 8011 9399
0136 1327 3333 4863 6429 8018 9466
0318 1588 3356 4892 6521 8110 9596
0390 1598 3437 5191 6790 8233 9638
0492 1760 3579 5298 6965 8243 9671
0507 1862 3689 5461 7051 8498 9901
0843 1929 3994 5739 7078 8750 9986
0955 2154 4067 5848 7232 8823 9999
0997 2157 4178 5875 7497 8885
1035 2340 4182 6088 7605 9070
1039 2483 4186 6130 7678 9150
1088 2511 4227 6145 7695 9245
1102 2562 4360 6199 7719 9278

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:14/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 927601
2nd Prize Rs.7000/- 11363
3rd Prize Rs.3500/-
06317 08687 12906 21094 50419
51644 51903 55674 75078 90887
4th Prize Rs.200/-
2047 2836 4412 4493 6179 7093 7461
8160 8545 9106
5th Prize Rs.100/-
1111 1769 2166 3625 4502 6205 6432
7105 9457 9510
6th Prize Rs.50/-
0028 1301 3717 5315 6499 7581 8751
0124 1329 3726 5454 6544 7737 8757
0138 1648 3779 5562 6754 7755 8852
0194 1855 3801 5573 6756 7764 9161
0209 2109 3884 5829 6818 7822 9203
0212 2305 3913 5959 6868 7852 9295
0245 2351 3922 6033 6897 8078 9514
0343 2829 4219 6124 6970 8209 9635
0682 3072 4649 6150 6989 8237 9651
0779 3344 4687 6155 7095 8242 9658
0820 3372 4879 6355 7104 8291
0857 3379 5019 6389 7168 8311
0990 3398 5032 6449 7239 8497
1141 3627 5260 6458 7275 8726
1216 3634 5306 6484 7338 8741

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 543709
2nd Prize Rs.7000/- 83494
3rd Prize Rs.3500/-
00602 00851 20852 21159 26100
40388 40619 48946 59219 71103
4th Prize Rs.200/-
0092 0613 3596 3762 4907 5437 5575
8639 8930 9711
5th Prize Rs.100/-
0113 0319 2659 3084 3086 3224 4101
5047 8118 9570
6th Prize Rs.50/-
0138 1589 3159 4645 6190 7847 8715
0148 1671 3323 4700 6290 7973 8794
0481 1766 3390 4788 6442 8103 8878
0547 1873 3628 5154 6534 8137 8912
0582 1950 3659 5273 6554 8272 9013
0614 1958 3696 5486 6631 8382 9368
0748 2050 3759 5527 6690 8415 9474
0876 2112 3801 5563 6887 8424 9730
0910 2222 4312 5609 6968 8451 9736
0983 2479 4343 5785 6976 8468 9797
1148 2638 4382 5882 7413 8513
1249 2684 4417 5900 7477 8553
1292 2694 4504 5916 7613 8633
1401 2732 4569 5982 7629 8677
1571 2987 4600 6019 7778 8683

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:14/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 233478
2nd Prize Rs.7000/- 22217
3rd Prize Rs.3500/-
09657 09702 17408 29218 31732
34757 41869 72631 76658 80506
4th Prize Rs.200/-
2005 2486 2836 2947 3363 4844 5516
5712 7197 9733
5th Prize Rs.100/-
1854 2878 2999 3153 5791 6108 6620
6787 7426 9685
6th Prize Rs.50/-
0055 1149 2208 3244 5179 6521 8429
0073 1235 2221 3392 5197 6800 8505
0396 1441 2227 3460 5414 6877 8509
0451 1481 2301 3534 5628 6901 8561
0466 1568 2365 3622 5689 7022 8565
0511 1612 2425 3697 5724 7047 8566
0518 1728 2507 3732 5817 7151 8772
0523 1751 2612 3746 5845 7241 8836
0575 1768 2849 3851 5979 7527 9052
0676 1774 2924 3884 6125 7586 9085
0769 1919 3013 4256 6232 7660
0889 1937 3014 4263 6388 7745
0976 2125 3017 4822 6404 7823
1059 2152 3201 4929 6451 7867
1135 2207 3223 5167 6502 7917

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 435749
2nd Prize Rs.7000/- 53343
3rd Prize Rs.3500/-
32598 33572 49290 57488 71645
71851 75323 91009 91401 96976
4th Prize Rs.200/-
0703 3228 3281 5320 7445 8499 8522
8925 9452 9971
5th Prize Rs.100/-
0870 1831 3326 3431 4110 6362 7238
8069 8497 9522
6th Prize Rs.50/-
0096 0969 2286 3840 5014 7236 8997
0144 0997 2439 3845 5502 7302 9034
0157 1101 2489 3867 5707 7334 9257
0212 1146 2562 3919 5934 7447 9416
0273 1212 2729 3934 6198 7531 9419
0347 1435 2850 3999 6282 7620 9443
0376 1459 2954 4011 6430 8124 9779
0515 1510 3053 4028 6553 8244 9793
0589 1596 3065 4036 6817 8299 9864
0674 1726 3101 4262 6846 8405 9952
0685 1769 3151 4366 6865 8551
0745 1820 3567 4482 7129 8781
0855 2051 3771 4631 7170 8830
0878 2236 3774 4658 7208 8898
0905 2240 3819 4677 7227 8964

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:14/01/23

SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 153926
2nd Prize Rs.7000/- 75331
3rd Prize Rs.3500/-
18610 29200 29977 31148 42586
53332 64423 75722 86519 97609
4th Prize Rs.200/-
1349 1390 1546 4096 4840 5425 6200
6531 7679 8850
5th Prize Rs.100/-
0334 0916 1590 2003 2727 4246 4709
6823 7530 7798
6th Prize Rs.50/-
0108 1294 2595 4145 5451 7232 8722
0123 1310 2639 4202 5600 7237 8832
0167 1401 2717 4242 5621 7250 8978
0202 1560 2797 4291 5709 7326 9003
0259 1597 2980 4508 5897 7683 9007
0341 1630 3149 4562 6423 8077 9251
0485 1655 3235 4750 6464 8080 9399
0508 1675 3250 4877 6482 8249 9434
0680 1696 3491 5044 6534 8250 9495
0777 1737 3553 5067 6603 8308 9906
0930 1800 3665 5237 6627 8354
0972 1943 3667 5255 6679 8540
1061 1975 3779 5277 6901 8550
1125 1977 4074 5362 6902 8557
1158 2276 4144 5396 7153 8667

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 728859
2nd Prize Rs.7000/- 52118
3rd Prize Rs.3500/-
17270 28474 39312 39913 41510
52864 63694 74839 85510 96992
4th Prize Rs.200/-
0591 1781 2945 4937 5424 6064 6955
7090 8604 9616
5th Prize Rs.100/-
0353 0868 3069 3162 4905 5732 7665
9452 9688 9860
6th Prize Rs.50/-
0027 1694 3034 4666 6425 7500 8922
0051 1782 3057 4782 6436 7549 9322
0070 1864 3111 4848 6575 7567 9529
0100 1883 3156 4851 6576 7624 9717
0103 2046 3209 4916 6608 7690 9729
0214 2052 3248 5019 6773 7761 9758
0257 2214 3327 5554 6867 7949 9806
0431 2216 3647 5599 6945 8168 9851
0848 2232 3727 5661 7066 8312 9868
1131 2254 3760 5755 7108 8335 9981
1196 2284 4130 5816 7194 8489
1225 2521 4224 6014 7197 8788
1331 2702 4360 6040 7259 8864
1363 2741 4450 6055 7292 8866
1466 2959 4646 6413 7413 8871

# వెనక్కి తగ్గని 'కోళ్లు'

≫ పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాల నడుమ నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు సంక్రాంతి పండుగ సంబరాలు సంప్రదాయబద్దంగా ప్రారంభమయ్యాయి. అనం తరం భోగి చుట్టూ ప్రదక్షిణలు చేసి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. మహామండపం పెద్ద రాజగోపురం ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. భోగి సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు భోగి మంటలు, బొమ్మల కొలువును చూసి ఆనందించారు. సాయంత్రం బొమ్మల కొలువు వద్ద ఏర్పాటు చేసిన ఉత్సవ మూర్తుల వద్ద చిన్న పిల్లలకు భోగి పళ్ల పోస్తామని ఇఒ భ్రమరాంబ తెలిపారు. సంక్రమణ మహాపర్వా నికి ముందురోజు చేసుకునే భోగి పండుగను ఆధ్యాత్మిక నగరి తిరుమలలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. శ్రీవారిఆలయం మహ ద్వారం ముందు వేకువజామున భోగి మంటలు వేశారు. శ్రీవారి సేవకులు, భక్తులు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం స్వామివారికి ధనుర్మాస కైంకర్యాలు, నిత్య కైంకర్యాలు నిర్వహించి భక్తు లనుదర్శనానికి అనుమతించారు. కృష్ణా-గుంటూరు నదీతీరంలో అశ్లీలనృత్య ప్రదర్శనలు జరిగాయి. ఒక దశలో ఈ ప్రదర్శనల్లో దుస్తులు లేకుండా డ్యాన్స్‌లు చేసినట్లు సమాచారం.

# మంచిరోజులు

≫ ఉంటే ఇప్పుడు కుప్పంలో 20వేల ఇళ్లు ఇవ్వాల్సి వచ్చేదా అన్నారు. అప్పట్లో కుప్పంకు తాగునీరు తీసుకు వెళ్లి ఉంటే ఇప్పుడు తమ ప్రభుత్వం హంద్రీనీవా కాలువ ద్వారా నీరు ఇచ్చేదా అనిచెప్పారు. అదేవిధంగా కుప్పంను రెవెన్యూ డివిజన్ చేయమని పెద్దమనిషిగా నువ్వు ముఖ్య మంత్రిని కోరడంతో రెవెన్యూడివిజన్ చేశామన్నారు. అదేవిధంగా కుప్పం మునిసిపాలిటీగా తామే ఏర్పాటు చేశామన్నారు. ఇలా తాము చేసినవి తప్ప చంద్రబాబు చేసినవి ఏమి లేవన్నారు. జిల్లాకు చంద్రబాబు భారమైపోయాడని, వచ్చే ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబు ఓడిపోయి ఇంటికి పోవడం వచ్చే పండుగను అక్కడే జరుపుకోవడం జరుగుతుం దన్నారు. అభివృద్ధిలోకి వస్తున్న వంగవీటి రంగాను హత్య చేయించింది నువ్వుకాదా, పుష్కరాలలో 29 మంది చనిపోవడానికి, కందుకూరు గుంటూరులలో 11 మంది చనిపోవడానికి కారణం నువ్వు కాదా, నీపై హత్య కేసులు ఎందుకు పెట్టకూడదన్నారు. వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే తాము ఏమి చేశామో ప్రజలకు గడప గడపకు వెళ్లి చెబుతున్నా మని ఈసారికూడా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయంఅనిచెప్పారు. సమావేశంలో చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, జడ్పీ చైర్మెన్ శ్రీనివాసులు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, పుంగనూరు వైకాపా ఇన్‌చార్జి జింకా వెంకటాచలపతి, దృశ్య, హస్తకళల చైర్మెన్ కొండవీటి నాగభూషణం, పుంగనూరు ఎంపీపీ భాస్కరరెడ్డి, నాగరాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మకరవేడుకల తొక్కిసలాటలో ఒకరి మృతి

కటక్, జనవరి 14: ఒడిశాలోని కటక్‌జిల్లాలోవనివారం జరిగిన మకర వేడుకల్లో జరిగిన తొక్కిసలాటకు ఒకరు చనిపోగా 20 మంది గాయాలపాలయ్యారు. వీరిలో నలుగురిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. బాదంబా గోపీనాథ్‌పూర్ టిబ్రిడ్జివద్ద భారీ సంఖ్యలోజనం గుమికూడారు. మకరమేళా సందర్భంగా భారీ ఎత్తున జనం దూసుకుని తోసుకుని వచ్చినట్లుపోలీసులు తెలిపారు. బాదంబా నరసింగ్‌పూర్‌ఎమ్మెల్యే మాజీ మంత్రి దేబిప్రసాద్‌మిశ్రా మాట్లాడుతూ ఒకమహిళ 45 ఏళ్ల అంజనా స్వైయిన్ తొక్కిసలాటలో చనిపోయింది. చమరో నలుగురు తీవ్ర గాయాలపాలయితే వారిని కటక్‌లోని ఎస్‌సిబి వైద్యకళాశాల ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మిశ్రా మాట్లాడుతూ ఇతరులను బదంబాలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లోచేర్చారు. భక్తులు ఒక్కసారిగా తోసుకురావడంతో ఈసంఘటన జరిగిందని తెలిపారు.

## వారం - వర్జ్యం

**15-1-2023 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
అష్టమి మ.02-19; చిత్త మ.02-36
వర్జ్యం రా.08-12 ల 09-48
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్మహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** వృత్తి కళాకారులకు ఆర్థికంగా బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** సోదరుల మధ్య మనస్పర్థలు తొలగిపోతాయి. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. కళాకారులకు లాభం.

**సింహం:** అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కన్య:** ధర్మ రక్షణకై పాటుపడతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**తుల:** విశేష వస్తువులు సమకూర్చుకుం టారు. ఉద్యోగులకు ఆశాజనకం.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. వృత్తి కళాకారులకు ఆర్థిక లాభం.

**ధనుస్సు:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొం టారు. ఊహించని ప్రయాణం చేస్తారు.

**మకరం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి.

**కుంభం:** ఆహార, ఆరోగ్య సలహాలు-సూచనలు పాటించండి. చర్చలు వాయిదా.

**మీనం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## వారం - వర్జ్యం

**16-1-2023 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
నవమి మ.01-47; స్వాతి మ.02-40
వర్జ్యం రా.08-10 ల 09-44
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్మహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృషభం:** సాహస నిర్ణయాలు అమలు. ఉద్యోగులకు స్థాన చలన సూచనలు.

**మిథునం:** ప్రయాణాల్లో విలువైన వస్తువుల పట్ల అప్రమత్తత అవసరం.

**కర్కాటకం:** వ్యాపారులకు పోటీ ఎదురైనా ఎవరి లాభాలు వారికి ఉంటాయి.

**సింహం:** తాహతుకు మించిన రుణాలు చేయడం ఏమాత్రం మంచిది కాదు.

**కన్య:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. శత్రువులు మిత్రులవుతారు.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. శుభ వార్తలు వింటారు. ప్రయాణం లాభిస్తుంది.

**వృశ్చికం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** విలువైన వస్తువులు కొనుగోలు. వృత్తి వ్యాపారులకు లాభం.

**మకరం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. గృహ రుణాలు తీరుస్తారు.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొం టారు. శత్రువులు మిత్రులవుతారు.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి. ఉద్యోగం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 28న మినీ బ్రహ్మోత్సవం

## రథసప్తమిన ఒకేరోజు సప్తవాహనసేవలు

## అన్ని ఆర్జితసేవలు, విఐపి బ్రేక్ దర్శనాలురద్దు





**తిరుమల, జనవరి 14ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలపై ఏడాదికొకసారి కన్యామాసంలో తొమ్మిదిరోజులపాటు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరగడం పరిపాటి. ఇదే రీతిలో మాఘమాసంలో వచ్చే సప్తమి తిధిన సూర్యజయంతి సందర్భంగా ఒకేరోజు ఉదయం నుంచి రాత్రి వరకు ఏడువాహనాలపై సప్తగిరీశుడు ఊరేగి భక్తులకు దర్శనమివ్వడాన్ని "మినీబ్రహ్మోత్సవం"(రథసప్తమి)గా పిలుస్తారు.

రథసప్తమి రోజు వరుసగా ఏడు వాహనాలు తొలివాహనంగా సూర్య ప్రభ, చిన్నశేష,గరుడ, చక్రస్నానం, హనుమంత, కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలతో బాటు చివరగా రాత్రి 7గంటలకు చంద్రప్రభ వాహనంపై మలయప్ప స్వామి దర్శనమివ్వనున్నారు. బ్రహ్మోత్సవాల తరహాలోనే మినీ బ్రహ్మోత్సవాన వాహనసేవల వీక్షణకు భక్తులు అశేషసంఖ్యలో తిరుమలకు చేరుకోనున్నారు. ఆ రోజు అందునా శనివారం రావడంతో మరీ పెద్దసంఖ్యలో భక్తులు తరలి వచ్చే వీలుందని టిటిడి భావిస్తోంది. ఆలయ మాఢ వీధుల్లో దాదాపు 1.50లక్షలమంది భక్తులు కూర్చుని వాహనసేవలు వీక్షించేందుకు వీలుగా గ్యాలరీలు ఏర్పాటు, భక్తులకు ఉదయంనుంచి రాత్రి వరకు అల్పాహారం, అన్నప్రసాదాలు, తాగునీరు. కాఫీ, పాలు, టీ నిరంతరాయంగా పంపిణీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. 3లక్షల లడ్డూలను ముందస్తుగా తయారుచేసి నిల్వచేయనున్నారు.

**ఉదయం 5గంటలకే తొలిగా సూర్యవాహనం:**
ఏడుకొండల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యం ఎన్నో ఉత్సవాలు వైఖానస ఆగమ శాస్త్రోక్తంగా ఆచరింపబడుతున్నాయి. దేశంలోనే మరే ఆలయంలోనూ,ఏ దేవునికి జరగని విధంగా పచ్చనితోరణాలతో..భక్తజనులగోవిందనామ స్మరణలతో నిత్యకల్యాణం అత్యంత వైభవంగా జరుపబడుతోంది. ఇదిగాక తెల్లవారుజామున సుప్రభాత సేవ మొదలు అర్ధరాత్రి ఏకాంత సేవ వరకు జరిగే ఉత్సవాలు ,వారోత్సవాలు ఆగమోక్తంగా అర్చకులు నిర్వహిస్తున్నారు. సూర్య జయంతిన మినీ బ్రహ్మోత్సవం రోజున తొలివాహనంగా సూర్య ప్రభ వాహనసేవతో మొదలవుతుంది. ఉదయం 5గంటలకే మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి వాహనమండపం నుంచి సూర్యప్రభ వాహనాన్ని అధిరోహించి ఊరేగుతారు. ఆ తరు వాత వరుసగా గంట తేడా సమయంలో మిగిలిన ఆరువాహన సేవలు, మధ్యాహ్నం చక్రస్నానం నిర్వ హిస్తారు. ప్రతి వాహనంలోనూ శ్రీవేంకటేశ్వరుని ఉత్సవ మూర్తులు శ్రీదేవి భూదేవి సమేత శ్రీమల యప్ప స్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్ట తతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. సూర్య జయంతిన జరిగేమినీబ్రహ్మోత్సవం వాహనసేవలను వీక్షించి తరించడానికి భక్తులు సంబరపడిపోతుంటారు.

వేంకటాచలంలో కొలువైన శ్రీవేంకటేశ్వర స్వామికి జరిగే వాహనసేవల్లో ఒక్కోవాహనసేవకు ఎంతో విశిష్టత ఉంది. ఈ వాహనాలపై పలు రకాల అలంకారాల్లో కొలువుదీరే ఏడుకొండలదేవుడు తన చెంతకు వచ్చిన భక్తులను కటాక్షించి వారి కష్టాలను తొలగిస్తాడనేది కోట్లాదిమంది భక్తుల విశ్వాసం. వార్షిక బ్రహ్మోత్సవాల తరహాలోనే ఒకేరోజు మినీ బ్రహ్మోత్సవాన ఏడువాహనాలపై ఏడుకొండల దేవుడు ఊరేగడం విశిష్టత. ఈ సందర్భంగా 28వ తేదీశనివారం ఆలయంలో అన్ని సేవలు రద్దు చేశారు. విఐపి బ్రేక్ దర్శనాలు కూడా రద్దయ్యాయి. పూర్తిగా సర్వదర్శనంలోనే భక్తులు మూలవిరాట్టును దర్శించుకోవాల్సి ఉంది.



# అయ్యప్పకు ప్రత్యేకాభిషేకాలు

**శ్రీకాళహస్తి,జనవరి 14 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం మకర జ్యోతి సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. శబరిమలలో అయ్యప్ప గుడి తెరచినప్పటి నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో అయ్యప్ప మాల ధరించేభక్తుల సౌకర్యార్థం 16కాళ్ల మండపంలో అయ్యప్ప విగ్రహాన్ని ఏర్పాటు చేసి నిత్యం పూజలు నిర్వహించే వారు. అంతేకాక 16మెట్లను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించటం ఆనవాయితి. అంతేకాక ఆలయ నిర్మాణం సందర్భంగా భక్తకన్నప్ప విగ్రహం పక్కనే స్థంబాలపై అయ్యప్ప బైఠాయించి దర్శనం ఇస్తున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు అయ్యప్పను దర్శించుకుంటూ పూజలు జరుపుతారు. ఈ నేపథ్యంలో శనివారం మకర జ్యోతి దర్శనం సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలోని 16 కాళ్ళ మండపం వద్ద అయ్యప్ప స్వామి విగ్రహానికి షోడషాభిషేకాలు నిర్వహించారు. కలశం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. స్వామి విగ్రహానికి పాలుపెరుగు,నెయ్యి,చందం,నాకేళ్ళ జలాలతో అభిషేకాలు నిర్వహించారు. తరువాత చక్కగా ఆలంకారాలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం ఆధ్యాత్మిక నిలయం అన్నారు. ఇక్కడి ఆలయంలో అడుగుపెడితే ముక్కోటి దేవతలకు దర్శించుకున్నట్లు ఉంటుందన్నారు. అంతేకాక అయ్యప్ప స్వామికి అక్టోబర్ నుంచి జనవరి వరకు పూజలు నిర్వహించుటకు 16కాళ్ళ మండపంలో ఏర్పాట్లు చేసామన్నారు. శనివారం మకరజ్యోతి సందర్భంగా ఏర్పాటు చేసిన పూజలకు అయ్యప్ప భక్తులు వందలాది మంది పాల్గొనటం విశేషం అన్నారు.ఏర్పాట్లను ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్, వేదపండితులు అర్థగిరి, అర్చకులు గోవింద్‌శర్మ పాల్గొన్నారు.



## ముగిసిన తిరుప్పావై


# ప్రవచనాలు

## వేడుకగా గోదా కల్యాణం

**తిరుమల, జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసం ముగింపు సందర్భంగా శనివారం ఉదయం తిరుపతిలోని అన్నమాచార్య కళా మందిరంలో గోదా కల్యాణం వేడుకగా జరిగింది. ధనుర్మాసంలో టిటిడి ఆళ్వారు దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 250 కేంద్రాల్లో నెలరోజుల పాటు ప్రముఖ పండితులతో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించారు. ముందుగా గోదాదేవి(ఆండాళ్), రంగనాధస్వామి ఉత్సవర్లను కొలువుతీర్చారు. అనంతరం శాస్త్రోక్తంగా కల్యాణ ఘట్టం నిర్వహించారు. వేద పారాయణదారుల వేదపఠనం, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గాత్రసంగీతంతో స్వామి అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఎస్‌ఎసిఎఓ బాలాజీ, శ్వేత సంచాలకురాలు ప్రశాంతి, ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పురుషోత్తం, ప్రోగ్రామ్ అసిస్టెంట్ కోకిల, భక్తులు పాల్గొన్నారు.

# అన్నవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## పల్లె సంప్రదాయాలు ఉట్టిపడే పలు సాంస్కృతిక కార్యక్రమాలు



**విశాఖపట్నం, జనవరి 14, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో సంక్రాంతి సంబరాలు సాంప్రదాయంగా ఘనంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకుడు కోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీస్వామి అమ్మవారిని మంగళ వాయిద్యాల నడుమ తోడుకొని వచ్చి కళామందిరం వద్ద ఉన్న సింహాసనంపై ఆశీనులు గావించి తపోవనం స్వామిజీ వేదపండితులు ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్లకు విగ్నేశ్వర పూజ, పుణ్యాహావాచనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపర పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్రప్రసాద్ తపోవనం స్వామిజీ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సత్యనారాయణమూర్తి, చేతుల మీదుగా భోగిమండలను వెలగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ముందుగా శ్రీ సత్యదేవుని సన్నిధికి విచ్చేసిన తపోవనం స్వామీజీ, కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ ఽయులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ వీరిని ఆలయ ఇఒ సత్యనారాయణమూర్తి దేవస్థానం పిఆర్‌ఓ దమోర వెంకటకృష్ణారావు అలయ అర్చకులు ఆలయ ఈవో సత్యనారాయణ మూర్తి, దేవస్థానం పిఆర్‌ఓ దామోర వెంకట కృష్ణారావు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

అనంతరం ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ప్రతి సంవత్సరం శ్రీ స్వామి వారి సన్నిధిలో పల్లె వాతావరణ ఉట్టిపడేలా సాంప్రదాయాలను అనుగుణంగా హరిదాసులు, ఎడ్ల బండి, గంగిరెద్దులు, జంగమదేవరలు, వరినాట్లు, తాటి చెట్లు, కోడిపుంజులు, కుమ్మరినావ, ధాన్యం రాశి, పూరిగుడిసె, కొండపల్లి బొమ్మలు కోలాటం, ఇవన్నీ చూస్తుంటే సంక్రాంతి సెలవులు కావడంతో భక్తులు, గ్రామస్థులు, అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని రామాలయం ఎదురుగా ఉన్న సంక్రాంతి సంబరాలను తిలకించి భక్తులు మాట్లాడుతూ ఈ సంక్రాంతి సంబరాలను ఎప్పుడు మా ఊర్లోలో తిలకిస్తూ ఉంటాం కానీ విచ్చన భక్తులకు సాంప్రదాయాలను పల్లెటూరు వాతావరణం, గుర్తుండి పోయేలా ఏర్పాటు చేసిన దేవస్థాన అధికారులకు,సిబ్బందికి, మా ధన్యవాదాలు అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు, దేవస్థానం అధికారుల, ఎఇఒ దామోర కృష్ణరావు, టెంపుల్ సూపర్డెంట్ రమణ, పిర్వో ఆఫీస్ పర్యవేక్షకులు పోల్నాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భోగిమంటల వేడుకల్లో చంద్రబాబు

## మంటల్లో వేసిన జిఒ నంబర్ 1 ప్రతులు

## మంత్రి పెద్దిరెడ్డికి చంద్రబాబు హెచ్చరిక



**చంద్రగిరి, జనవరి 14 ప్రభాతవార్త:** సంక్రాంతి సంబరాలలో భోగిమంటల వేడుకలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. తిరుపతి జిల్లా, చంద్రబాబు సొంతూరు నారావారిపల్లిలోని తన ఇంటి ఆవరణలో భోగిమంటలు వెలిగించి కుటుంబ సభ్యులతో పాటు నందమూరి కుటుంబ సభ్యులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ క్రమంలో చంద్రబాబు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ప్రభుత్వం అక్రమంగా విడుదల చేసిన జిఒ నంబర్ 1 ప్రతులను భోగిమంటల్లో తగులబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా, పుంగనూరులో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసిపి ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులతో పండుగ రోజుల్లో జైల్లో వున్నారని ఆవేదన చెందారు. వచ్చే ఏడాది సంక్రాంతికి నువెక్కడ వుంటావో చూసుకో అంటూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అందరి లెక్కలు రాస్తున్నా ఏ ఒక్కరినీ క్షమించే ప్రసక్తే లేదంటూ విరుచుకు పడ్డారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంద్రకీలాద్రిపై సంక్రాంతి సంబరాల శోభ



భోగి మంటలు ప్రజ్వాలనలో ఇఒతో ఆలయ వైదిక కమిటీ, సిబ్బంది

**ఇంద్రకీలాద్రి, జనవరి 14, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో ప్రారంభమైన సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆలయ వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమములు నిర్వహించి మంత్రోచ్చారణల నడుమ సాంప్రదాయబద్ధముగా రంగవల్లుల నడుమ గొబ్బెమ్మలను పూలతో అలంకరించి హరిదాసు కీర్తనలు, మంగళ వాయిధ్యములతో వైభవంగా భోగి మంటలు వేసి ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులు ఆలయ అధికారులు, సిబ్బంది మరియు భక్తులు ప్రదక్షిణలు చేశారు. శ్రీ స్వామి అమ్మవార్ల కృపాకటాక్షములు అందరికి ఉండాలని ఆలయ ఈవో భక్తులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి సందర్భంగా రాజగోపురం ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. రంగవల్లులు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసు కీర్తనలు భక్తులను పరవశింపచేశాయి. చిన్న పిల్లలకు సాయంత్రం 5 గంటలకు ఆశీర్వచనాలతో భోగిపళ్ల పోశారు. కార్యక్రమంలో శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ, వైదిక కమిటీ సభ్యులు శ్రీనివాస శాస్త్రి, ఆలయ ఏఈవో పి.సుధారాణి, పి.చంద్రశేఖర్, ఎన్.రమేష్, పర్యవేక్షకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**నిత్యన్నదాన విరాళ దాతలు :**
శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో నిత్యము నిర్వహించే అన్నదాన పథక మునకు విజయవాడకు చెందిన అప్పారి సత్యనారాయణ, నాగలక్ష్మి దంపతులు కుటుంబసభ్యులతోసహా ఆలయ అధికారులకు రూ.1,00,116/-లు విరాళమును అందచేశారు. వారికి స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేదపండితుల ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటము, ప్రసాదము, శేష వస్త్రము అందచేశారు.



## టిటిడికి కూరగాయల

# లారీలు విరాళం

**తిరుమల, జనవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానానికి టివిఎస్ సంస్థ ఏసి సౌకర్యం ఉన్న రెండు కూరగాయల లారీలను విరాళంగా అందజేశారు. భోగి పర్వదినం పురస్కరించుకుని శనివారం ఉదయం 80లక్షల రూపాయలు విలువైన రెండు లారీలను టివిఎస్ సంస్థ వైస్‌ప్రెసిడెంట్ చెన్నైకి చెందిన సెల్వం తిరుమలకు తీసుకువచ్చారు.

ఈ లారీలకు ఆలయం ముందు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దాత సెల్వం వాహనాల తాళాలను టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డికి అందించారు. అన్నప్రసాద కార్యకలాపాలకు కూరగాయలను తీసుకెళ్ళేందుకు ఏసితో ఉన్నఈ వాహనాలను ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపారు. దాతలకు శ్రీవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు.

# నేడు తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 14 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలిసిన శ్రీ అయ్యప్పస్వాముల వారి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే జోన్ ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలైకు ఆది, సోమ వారాల్లో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07123 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు నేడు(ఆదివారం) ఉదయం సికింద్రాబాద్ నుంచి 6:40 గంటలకు బయల్దేరి, సోమవారం మధ్యాహ్నం 12:55 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07124 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16 సోమవారం మధ్యాహ్నం 3:00 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి మంగళవారం అర్ధరాత్రి 12:30 (బుధవారం తెల్లవారు జామున) సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈరైళ్లు బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సేరం, మల్ఖాయిడ్ రోడ్, సూలేహళ్లి, యాద్గిర్, రాయచూరు మంత్రాలయం, ఆధోని,గుంతకల్లు గుత్తి తాడిపత్రి కొండాపురం, ఎర్రగుంట్ల కమలాపురం, కడప రాజంపేట కోడూరు రేణిగుంట కాట్పాడి, జోలారుపేట, సేలం, ఈరోడ్,తిరుప్పూర్, కోయంబత్తూరు, ఎర్నాకులం, కొట్టాయం, చెంగనసేరి, తిరువళ్ల, చెంగనూరు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# ఉత్సాహంగా సాగిన రాష్ట్ర స్థాయి ఎడ్ల పోటీలు

## కనివిని ఎరుగని రీతిలో35 ఎడ్ల జట్లు హాజరు

**కోవూరు (నెల్లూరు),జనవరి 14 ప్రభాతవార్త** కోవూరులోని కొత్తూరురోడ్డు ప్రాంతంలో అరవింద రైసుమిల్లు సమీపంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. మొత్తం 35 జట్లు ఈ పోటీలో పాల్గొన్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో అభిమానులు ఈ ప్రాంతానికి చేరుకొన్నారు. యువత కేరింతలు, రైతు హుషారు మధ్య ఈ పోటీలు ఆధ్యాంతం ప్రతి ఒక్కర్ని కనువిందు చేశాయి. మూడు కిలోమీటర్ల దూరాన్ని ఏ జట్టు అయితే తక్కువ సమయంలో వస్తుందో దీనికి ప్రథమ బహుమతి, వెండి కప్పు నగదు పారితోషకం ఉండటంతో దీనిని సాధించేందుకు ఎడ్ల జట్టు నిర్వాహకులు పోటీలు పడ్డారు. చెట్ల మీద, ఎక్కడ చూసిన అభిమానులే దర్శనమిచ్చారు. గత 35 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ఎడ్ల పోటీలను నిర్వహిస్తున్నారు.

ప్రతి సంవత్సరం బోగి పండుగ సందర్భం గానే ఈ పోటీల్ని నిర్వహించడం ఆనవాయితీగా పెట్టుకొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు డి. వెంకటేశ్వరరావు, సుబ్బారావు, ఏఎస్సై సత్యనారాయణ, పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# భక్తులతో కిట కిట, అతిధులతో కళ కళ



**శ్రీకాళహస్తి,జనవరి 14 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. వారం రోజులుగా భక్తుల్లేకుండా వెల వెల బోయిన ఆలయం శనివారం ఒక్కసారిగా రద్దీ పెరగటంతో కళ కళ లాడింది. ఓ వైపు భక్తులు మరో వైపు అతిధులతో కిటకిట లాడింది.భోగి పండగ అయినా అధికారులు ఊహించని రీతిలో భక్తులు వచ్చారు.

అలాగే అతిధులు ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు విచ్చేశారు. వచ్చిన అతిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనాల్ని ఏర్పాటు చేయటంలో ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరి యాదవ్, వెంకటమునిలు చక్కగా పర్యవేక్షించారు. వచ్చిన వారికి ఆలయ మర్యాదలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ధర్మకర్తల మండలి సభ్యులు స్వాగతం పలికారు. విఐపిలకు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితునితో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు.

**ఎటుచూసినా భక్తజనమే.**
శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం సాధారణంగానే భక్తులతో కిటకిటలాడుతుంది. రాహుకేతుదోష నివారణపూజలు, అభిషేకాలకు అధికప్రాధాన్యత ఉంటుంది. అలాంటిది శనివారం భోగిపండగ రావటంతో తిరుమలేశుని దర్శనానికి వచ్చిన అతిదులు ఇక్కడకు రావటంతో అతిదులతో ఆలయం కిట కిట లాడింది. ఎటుచూసినా భక్తజనమే శివనామ స్మరణే అన్నట్లు మారింది. వచ్చిన అతిధులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ముఖ్యంగా తెలుగురాష్ట్రాల నుంచి తండోపతండాలుగా అతిధులురావటంతో ఏర్పాట్లలో అధికారులు సిబ్బంది సతమతమయ్యారు.

**పురవీధుల్లో గౌరమ్మ దర్శనం:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా ప్రతి రోజూ అమ్మవారు గొబ్బెమ్మగా పట్టణ భక్తులకు దర్శనం ఇవ్వటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శనివారం ఉదయం ఆలయ ఇన్స్‌పెక్టర్ హరి యాదవ్ పర్యవేక్షణలో గ్రామోత్సవం జరిపారు. నాలుగుమాడావీధుల్లో గొబ్బెమ్మ దర్శనమిచ్చి, స్థానికుల నుంచి హారతు లందుకున్నారు.

## చిరుధాన్యాల పంటలపై

# రైతులకు అవగాహన

## 2023 చిరుధాన్యాల సంవత్సరం

## వ్యవసాయ ఎడిఎ భాస్కరయ్య

**తిరుపతి,జనవరి 14 ప్రభాతవార్త ప్రతినిధి:** వాతావరణ పరిస్థితులను తట్టుకుని,రైతాంగానికి స్థిరమైన దిగుబడులను ఇవ్వగలిగిన చిరుధాన్యాల పంటలసాగుకు రైతులు చొరవచూపాలని తిరుపతి వ్యవసాయ జిల్లా వనరులకేంద్రం ఎడిఎ మెరుగు భాస్కరయ్య పిలుపు నిచ్చారు. సమాజంలో వస్తున్న మార్పులకనుగుణంగా, ప్రబలుతున్న జీవనశైలి వ్యాధుల నుంచి రక్షణకు కీలకపాత్ర పోషించగల చిరుధాన్యాల సాగు, వినియోగంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు 2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి "అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం"గా ప్రకటించిందన్నారు. శాస్త్ర సాంకేతిక, విద్య, వ్యవసాయ రంగాల్లో మనదేశం గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు, జీవనశైలి, ఆహార అలవాట్లలో విపరీతమైన మార్పులు వచ్చాయని, సంప్రదాయ ఆహారపు అలవాట్లు మరుగున పడుతూన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యవసానంగా అనేక రకాల రుగ్మతలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ వ్యాధుల నుండి తప్పించుకునేందుకు వైద్యులు, నిపుణులు ఆహారపు అలవాట్లలో మార్పులు అవసరమని సూచిస్తున్నారన్నారు. శరీరానికి కేలరీలు పెంచే ఆహారపదార్థాలు తగ్గించి, పీచు, ఖనిజలవణాలు, మాంసకృత్తులు అధికంగా కలిగి కొవ్వుపదార్థాలు తక్కువ ఉన్న చిరుధాన్యాలతో చేసిన ఆహారాన్ని స్వీకరించాలన్నారు. సంప్రదాయంగా వర్షాధార ప్రాంతాల్లో సాగుచేసే జొన్న, రాగి, సజ్జ, కొర్ర తదితర చిరుధాన్యాల సాగు ఆశాజనకంగా,అత్యవసరంగా కనిపిస్తోందన్నారు. వాతావరణంలో మార్పులు,ప్రజల్లో ప్రబలుతున్న జీవనశైలి వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చిరుధాన్యాల ఆహారపదార్థాలను స్వీకరించాలని సూచించారు. కరువుప్రాంతాల కల్పతరువులుగా, తక్కువ పెట్టుబడితో స్థిరమైన దిగుబడులు, పోషకబాండాగారాలుగా, జీవనశైలి వ్యాధులకు దివ్యౌషధంగా చిరుధాన్యాలు మారాయన్నారు. ప్రస్తుతం గ్రామీణప్రాంత రైతులు కూడా చిరుధాన్యాల పంటలపై ఆసక్తిచూపుతున్నారని, ఈ పంటలు పండించే శాతం పెరగాలని వ్యవసాయ ఎడిఎ భాస్కరయ్య సూచించారు.

# కాంగ్రెస్‌లో ఐకమత్యం కలేనా?

తిరుమలరావు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో దేశ వ్యాప్తంగా యాత్రచేపట్టారు. మరోవైపు జనవరి 26 నుంచి హాత్ సే హాత్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు అనూహ్య స్పందన వస్తుంది. రాష్ట్రంలో సైతం రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రకు భారీ స్పందన వచ్చింది. కలిసికట్టుగా ముందుకు సాగాలంటూ రాహుల్‌గాంధీ యాత్ర సమయంలో నేతలకు నిర్దేశనంచేశారు. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. రాహుల్‌యాత్ర ఉన్నంతకాలం సద్దుమణిగాయి. రాహుల్ రాష్ట్ర బార్డర్ దాటడమే ఆలస్యం నేతల్లో మళ్లీ అదే పరిస్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికలలో నేతల మధ్య సయోధ్యలేకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయమన్న వాదన వినిపిస్తుంది. మరోవైపు



కిందిస్థాయి కేడర్‌లో భరోసా కల్పించేవారు కరవయ్యారు. దీంతో రాష్ట్రంలో ఈసారి అధికారంలోకి రాకపోతే, గతంలో వెలుగు వెలిగిన నేతలతోపాటు కిందిస్థాయి కేడర్‌కు సైతం కష్టమే అన్నవాదన వినిపిస్తుంది. రాష్ట్ర కాంగ్రెస్ లో ఐకమత్యం కలగానే మిగిలేపరిస్థితులు కనిపిస్తున్నాయి. కొంతకాలం సీనియర్లు వర్సెస్ జూనియర్లు, ఒరిజినల్ వర్సెస్ వలసలు అంటూ ఒకరికొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చేందుకు అందరు కలిసికట్టుగా ముందుకు పోవాలని, అధిష్ఠానం ఆదేశిస్తూనే ఉంది. కానీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగితే అధికారం కాదు కదా పార్టీ అధ్వాన్న స్థితికి చేరే అవకాశం ఉంది.

తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. కానీ తెలంగాణలోనే కాంగ్రెస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రధాన కారణం నేతల మధ్య సయోధ్య ఏమాత్రం కుదరడం లేదు. రోజుకు ఒక నేత, ఒక సమస్యను లేవనెత్తుతూ పార్టీ పరువు తీస్తున్నారంటూ ఆరోపణలు తీవ్ర స్థాయిలో వెల్లువెత్తున్నాయి. సయోధ్యగా ఉండి, పార్టీని అధికారంలోకి తేవాలన్న లక్ష్యం ఏ ఒక్క నేతలలో కనిపించడం లేదు. క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టం లేకపోతే వచ్చే ఎన్నికల్లో గెలవడం కష్టమే. దీంతో పార్టీలోని కింది స్థాయిలో భరోసా కల్పించేవారు ఎవరు అనదిప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు నేతలు సయోధ్యగా ఉంటూ, ఏకతాటిపై నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు కనిపించవు. రాష్ట్రనేతల వ్యవహారం ప్రతిసారి అధిష్టానానికి తొలనొప్పిగా మారుతూనే ఉంది. ఏ నిర్ణయం తీసుకున్న నేతలు ఢిల్లీకి వెళ్లడం ఫిర్యాదులు చేసుకోవడం ఆనవాయితీగా మారుతూనే ఉంది. దీంతో కొన్నిసార్లు ఢిల్లీకి రావొద్దంటూ ఆదేశాలు సైతం ఇచ్చారంటూ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థంచేసుకోవచ్చు. కలిసికట్టుగా ఉండాలంటూ అధిష్టానంలోని అగ్రనేతలు ఆగ్రహానికి గురై ఆదేశించినా పరిస్థితులు సద్దుమణగడం లేదు. సీనియర్ నేతలు కలిసికట్టుగా ఉండాలని, కిందిస్థాయి నేతలకు భరోసా ఇచ్చి కేడర్‌ను కాపాడుకోవాలంటూ ఎన్ని రకాలుగా సూచించినా ఫలితం మాత్రం శూన్యం. అధిష్టానం ఆదేశించినప్పుడు ఓ వారం పదిరోజులు సద్దుమణిగినట్లు కనిపించడం ఆ తరువాత యధావిధిగా ఉంటున్నాయి. గత కొంత కాలంగా కాంగ్రెస్‌లో పరిస్థితులు దారుణంగా కనిపిస్తున్నాయి. ఈసారి ఏకంగా పరిస్థితులను చక్కదిద్దలేక రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్‌తప్పుకున్నారు. కొత్త ఇంఛార్జ్ వచ్చి కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఎంతమేర ఉంటారన్నది సైతం ప్రశ్నార్థకంగా మారింది. టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి వచ్చినప్పటి నుంచి సీనియర్లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు తమ నిరసన వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఒక్కొక్కరు ఒక్కో విధంగా తమ నిరసనను వ్యక్తం చేస్తూనే ఉన్నారు. ఈ విషయంలో ఒరిజినల్ వర్సెస్ వలస అంటూ రెండుగా చీలిపోయారు. కొంత కాలం సీనియర్ వర్సెస్ జూనియర్లు, మరికొంత కాలం ఒరిజినల్ వర్సెస్ వలస పేరుతో కాంగ్రెస్‌లో నేతల మధ్య సయోధ్య కరవైంది. నేతల మధ్య సయోధ్యలేకపోవడంతోనే తెలంగాణలో ఏ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ ఓటమి పాలౌతూనే ఉన్నది. ఉపఎన్నికలలో కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయాయి. మరోవైపు కాంగ్రెస్ పార్టీలో గెలిచి అధికార పార్టీలోకి



వెళ్లారు. ఒక్కొక్కరుగా నేతలు చేజారుతూనే ఉన్నారు. ఒకవైపు నిరసనలు, మరొకవైపు నేతలు పార్టీని వదిలి వెళ్లిపోవడంఅన్ని కలిసి కాంగ్రెస్ అధిష్టానానికి తలనొప్పిగా మారుతూనే ఉంది. గత కొంతకాలంగా క్రితం అధిష్టానం వేసినకమిటీ వ్యవహారం కూడా రచ్చరచ్చ అయింది. తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారికే పదవులు ఇచ్చారని సీనియర్ నేతలు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆ 13మంది నేతలు తమ పదవులకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. గత రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మణికం ఠాగూర్ 2020 సెప్టెంబరు నుంచి గత కొద్ది రోజుల వరకు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు ఎన్నో ప్రయత్నాలు చేశారు. కానీ ఫలితం మాత్రం శూన్యం. ఇటీవల నేతల మధ్య ముదురుతున్న ఆధిపత్య పోరును నివారించేందుకుపలు రకాలుగా ప్రయత్నాలను చేశారు. కానీ నేతల మధ్య సయోధ్య కుదిరినట్లే కుదిరి, మళ్లీ రచ్చకెక్కుతున్నారు. మరోవైపు దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల విషయంలో నేతలు కలిసికట్టుగా పనిచేయాలంటూ దిశా నిర్దేశనం చేసినా, క్షేత్ర స్థాయిలో మాత్రం నేతలు దృష్టిసారించకపోవడంతో దారుణంగా ఓటమి పాలవ్వడం, డిపాజిట్ కూడా దక్కించుకునే స్థితిలో లేకపోవడం కాంగ్రెస్ దయనీయ స్థితికి అద్దం పడుతుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లో పరిస్థితులు సయోధ్య కుదిరే పరిస్థితి కనిపించడంలో రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్‌మణికం ఠాగూర్ తప్పుకున్నారు. దీంతో కొత్త ఇంఛార్జ్ మాణిక్‌రావు ఠాక్రేను అధిష్టానం నియమించింది. గతవారం హైదరాబాద్ వచ్చిన ఠాక్రే సీనియర్ నేతలతో భేటి అయ్యారు. ఒక్కొక్కరితో ప్రత్యేకంగా భేటి అయ్యారు. నేతలు చెప్పినవి కూలంకషంగా విన్నానని, పూర్తి వివరాలు అధిష్టానానికి వివరించనున్నట్లు తెలిపారు. అయితే పలువురు సీనియర్ నేతలుమాత్రం కొత్త ఇంఛార్జ్‌తో భేటి అయ్యేందుకు ఆసక్తి చూపలేదు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొత్త ఇంఛార్జ్ ఉన్న సమయంలో బాహాటంగా వ్యాఖ్యలుచేశారు. తాను ఓడిపోయే వారితో కూర్చునేది లేదని పేర్కొన్నారు. పలువురు నేతలు కోమటిరెడ్డితో మాట్లాడి సయోధ్య కుదిరించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. మరో అడుగు ముందుకేసి తనకు ఇచ్చిన షోకాజ్ నోటీసు చెత్తబుట్టలోకి చేరిందన్నారు. అంతేకా కుండా ఆయన పలువురు నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త ఇంఛార్జ్ మొదటిరోజు నుంచే తలనొప్పి మొదలైందని చెప్పొచ్చు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విషయంలో అధిష్ఠానం వ్యవహరించే తీరుపై పలువురు నేతలకు మింగుడుపడటం లేదు. ఎన్ని రకాలుగా వ్యాఖ్యలు చేసినా ఎందుకు కఠినంగా వ్యవహరిం చడం లేదు అంటూ ప్రశ్నించారు. మరోవైపు కలిసికట్టుగా ఉంటూ తెలంగాణలో అధికారంలోకి రావాలంటూ అదిష్టానం నేతలు దిశానిర్దేశనం చేస్తున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర పేరుతో దేశ వ్యాప్తంగా యాత్రచేపట్టారు. మరోవైపు జనవరి 26 నుంచి హాత్ సే హాత్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన యాత్రకు అనూహ్య స్పందన వస్తుంది. రాష్ట్రంలో సైతం రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రకు భారీ స్పందన వచ్చింది. కలిసికట్టుగా ముందుకు సాగాలంటూ రాహుల్‌గాంధీ యాత్ర సమయంలో నేతలకు నిర్దేశనంచేశారు. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. రాహుల్‌యాత్ర ఉన్నంతకాలం సద్దుమణిగాయి. రాహుల్ రాష్ట్ర బార్డర్ దాటడమే ఆలస్యం నేతల్లో మళ్లీ అదే పరిస్థితి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికలలో నేతల మధ్య సయోధ్యలేకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయమన్న వాదన వినిపిస్తుంది. మరోవైపు కిందిస్థాయి కేడర్‌లో భరోసా కల్పించేవారు కరవయ్యారు. దీంతో రాష్ట్రంలో ఈసారి అధికారంలోకి రాకపోతే, గతంలో వెలుగు వెలిగిన నేతలతో పాటు కిందిస్థాయి కేడర్‌కు సైతం కష్టమే అన్న వాదన వినిపిస్తుంది. రాష్ట్ర కాంగ్రెస్‌లో ఐకమత్యం కలగానే మిగిలేపరిస్థితులు కనిపిస్తున్నాయి. కొంత కాలం సీనియర్లు వర్సెస్ జూనియర్లు, ఒరిజినల్ వర్సెస్ వలసలు అంటూ ఒకరికొకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చేందుకు అందరు కలిసికట్టుగా ముందుకు పోవాలని, అధిష్టానం ఆదేశిస్తూనే ఉంది. కానీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగితే అధికారం కాదు కదా పార్టీ అధ్వాన్న స్థితికి చేరే అవకాశం ఉంది. గతంలో వెలుగులు వెలిగిన నేతలతోపాటు కిందిస్థాయిలో ఉన్న కేడర్ సైతం పార్టీ మారే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రానికి కొత్త ఇంఛార్జ్‌ని ఇచ్చిన అధిష్టానం, ఇంఛార్జ్ కంటే కూడా నేతల మధ్య సయోధ్య కుదిర్చి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టిసారిస్తే ఎంతో మంచిదన్న వాదన వినిపిస్తుంది. సయోధ్య లేకపోతే కాంగ్రెస్ మనుగడ కష్టమే. పార్టీ పూర్తి స్థాయిలో కనుమరుగు అయ్యే ప్రమాదం ఉంది. ●

# ఎందుకీ రగడ!

తమిళనాడు

ఎ.వి.వి ప్రసాద్

అసెంబ్లీలలో అవాంఛనీయ ఘటనలు కనిపించడం, వినిపించడం కొంతకాలం నుంచి అలవాటయిపోయినా, గత వారం తమిళ అసెంబ్లీలో జరిగిన ఘటనలు అందరిలో మరింత దిగ్భ్రాంతిని కలిగించాయి. ఔరా! అనిపించాయి. అదే గవర్నర్ అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయడం. ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేయడం సాధారణంగా జరుగుతుంటుంది. అధికారపక్ష సభ్యులు చేసినా అదీ ఆశ్చర్యపోవలసిన అంశంకాదు. కానీ రాజ్యపాలకుడైన, చట్టసభలకు అధిపతి అయిన గవర్నర్ స్వయంగా వాకౌట్ చేయడమంటే అది అసెంబ్లీ చరిత్రలోనే అపూర్వం. గవర్నర్‌కు, పాలనా వ్యవస్థ నాయకుడైన ముఖ్యమంత్రికి మధ్య విభేదాలు ఇప్పుడు చాలా రాష్ట్రాలలోనే కనిపిస్తున్నా, అసెంబ్లీ జరుగుతుండగా, అక్కడి ఘటనలకు నిరసన వ్యక్తం చేస్తూ గవర్నర్ వాకౌట్ చేయడం ఆశ్చర్యకరమనే చెప్పాలి. గవర్నర్ ఆ విధంగా తన నిరసనను ప్రకటించడానికి ఆయన కారణాలు ఆయనకు ఉండవచ్చు. కానీ ఆ ఉదంతం చరిత్రలోరికార్డవుతుంది. గవర్నర్ వ్యవహారశైలినే అది ప్రశ్నిస్తుంది. అసెంబ్లీల తీరుతెన్నులకు అది ఒక మచ్చగా మిగులుతుంది. గవర్నర్ అయినా, ముఖ్యమంత్రయినా, ఇతర సభ్యులైనా తాము ఏదైనా అనే ముందు, చేసేముందు ఈ అంశాలు తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. గత సోమవారం (9, జనవరి) గవర్నర్ ఆర్.ఎస్.రవి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే తొలి ప్రసంగం చేస్తూ తనకు నచ్చినట్లుగా, అసెంబ్లీలో చదవడానికి ప్రభుత్వం ముద్రించిన ప్రతిలో లేని విషయాలు చదవడంతో తర్వాత జరిగిన గలభా ఆయన వాకౌట్ చేయడానికి దారితీసింది. అయితే అది హఠాత్తుగా జరిగిన ఘటన కాదనీ, అందుకు ప్రేరేపించిన అంశాలు మరికొన్నికూడా ఉన్నాయనీ జాగ్రత్తగా పరిశీలిస్తే అర్థమవుతుంది. అయితే అటువంటివి ఎన్నిఉన్నా, గవర్నర్ వాకౌట్ చేయవచ్చునా? అనేదే ఇప్పుడు అందరిలో కలుగుతున్నసందేహం. బిజెపియేతర రాష్ట్రాలు, రాజ్‌భవన్‌ల మధ్య నడుస్తున్న వివాదాన్ని ఆయన పరాకాష్ఠకు తీసుకువెళ్లారనే విమర్శలు దీనితో మొదలయ్యాయి.

అసెంబ్లీలో గవర్నర్ చర్యకు నిరసనగా, 'గవర్నర్ గెటౌట్' అనే నినాదంతో మర్నాడే వీధివీధిలో పోస్టర్లు వెలిసాయి. దీనితో ప్రభుత్వం రాజ్‌భవన్ వ్యవస్థమధ్య రగిలిన చిచ్చు తారస్థాయికి చేరింది. దానికి ముందు జరిగిన ఘటనల్లో రాజ్‌భవన్ ముద్రించిన ఆహ్వాన పత్రికను ప్రధానంగా చెప్పవచ్చు. పొంగల్ (సంక్రాంతి) తమిళనాట చాలా పెద్దఎత్తున జరుపుకొనే పండుగ. ఈపండుగకు రాజ్‌భవన్ తరపున ముద్రించిన ఆహ్వాన పత్రికలలో రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నాన్ని ప్రచురించడం విస్మరించారు.



ఆర్.ఎన్.రవి

పైగా దానిలో తమిళనాడు అని కాకుండా 'తమిళగం'అని ముద్రించి రాష్ట్రం పేరును మార్చివేశారు. ఇది పెద్ద ఎత్తునే చాలా మందిలో ఆగ్రహజ్వాలలు రగిలించింది. ద్రవిడ ఉద్యమం ప్రాతిపదికగా రాజకీయం నడుపుతూఅధికారంలో పలుమార్లు కొనసాగుతున్న డిఎంకె పార్టీకి ఇది అసలే రుచించదు గనుక ముఖ్యమంత్రి స్టాలిన్‌సహా చాలా మంది గవర్నర్ తీరుపై ముందే అభ్యంతరాలను వ్యక్తంచేశారు. నిజానికి దానికి చాలా నెలల ముందు నుండే వారిమధ్య విభేదాలు విజృంభించాయి. గవర్నర్ తాజా చర్యతో అవి మిన్నుముట్టాయి. ఈ వివాదం సంచలనం సృష్టిస్తుండగా అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి. అసెంబ్లీలో ఆయన తన ప్రసంగాన్ని ప్రభుత్వం ముద్రించి ఇచ్చినట్లుగాక తనకు నచ్చినట్లుగా చదవడంతో ఆగ్రహజ్వాలలు మరింతగా పెల్లుబికాయి. 'అసెంబ్లీ నుంచి ఎంతవేగంగా బయటకు వెళ్లిపోయారో అంత వేగంగా రాష్ట్రంనుంచి కూడా వెళ్లిపోండి' అంటూ డిఎంకె నేతలు గట్టిగా డిమాండ్ చేయడంతోపాటు చెన్నైలో ప్రతిచోటాపోస్టర్లు అతికించడంతో ఇప్పుడీ వివాదం పరాకాష్ఠకు చేరుతోంది. పుదుక్కొట్టై, కోయంబత్తూరు వంటి చోట్ల ఘర్షణలు కూడా చెలరేగినట్లు సమాచారం. డిఎంకె పోస్టర్లకు వ్యతిరేకంగా బిజెపి కూడా పోస్టర్లు అతికించడంతో అది 'పోస్టర్ వార్'గా కూడా మారింది. వారి పోస్టర్లను వీరు, వీరి పోస్టర్లను వారు చించివేయడంతో అక్కడక్కడ ఘర్షణలు చెలరేగాయి. తమిళనాడు, ద్రవిడ అనేపదాలు వచ్చినచోట ఆయన ప్రత్యామ్నాయ పదాలు పలకడం, ద్రావిడ సిద్ధాంతకర్త పెరియార్, డిఎంకె వ్యవస్థాపకుడు అన్నాదురై, అగ్రనేత కరుణానిధి, అలాగే అంబేద్కర్ పేరును కూడా వదిలేసి, ఆ పేర్లున్న పేరాలన్నిటినీ తీసివేసి గవర్నర్ ప్రసంగం కొనసాగించడంతో అసెంబ్లీలోనే డిఎంకె సభ్యులుతమ నిరసనలు ప్రకటించారు. ఇక్కడ గమనించవలసిన విషయం మరొకటి కూడాఉంది. ముందుగా గవర్నర్‌కు చూపించి, ఆయన ఆమోదించిన తర్వాతనే ప్రసంగాన్ని పుస్తకాలుగా ముద్రించిఇస్తారు. అలా తాము ముందుగా ఇచ్చిన ప్రతినే ముద్రించామనీ, అప్పుడు ఆమోదించిన గవర్నర్‌ఇప్పుడు వ్యతిరేకించడమేమిటని సిఎంస్టాలిన్, మిగిలిన నేతలు ప్రశ్నిస్తున్నారు. వారి వాదాన్ని అంగీకరించవలసిందే. గవర్నర్ తన అభ్యంతరాలను ముందే చెప్పి ఉండవలసింది. కానీ సభలో రచ్చకు కారణం కావడం, వాకౌట్ వరకు వెళ్లడం, తర్వాత పోస్టర్‌వార్ మొదలవడం అన్నీ అవాంఛనీయ ఘటనలే. మరో నాలుగైదు రాష్ట్రాలలో గవర్నర్- ప్రభుత్వ వివాదాలు ఉన్నా, తమిళనాట గవర్నర్ తీరు అందుకే అందరిలో మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. సంప్రదాయంగా వస్తున్న విధానాలకు విరుద్ధంగాగవర్నర్ ఇష్టానుసారం అసెంబ్లీలో మాట్లాడడం ఎంతవరకు సబబు? అనేది ప్రస్తుతం జాతీయ చర్చగా మారింది. ఇటువంటివి మరింత ముదరకుండారాష్ట్రప్రభుత్వం, రాజ్‌భవన్ ఒక సయోధ్యమార్గం అనుసరించడం చాలాఅవసరం. అధినేతలు ఇలారోడ్డెక్కడాన్ని రాష్ట్రపతి సీరియస్‌గా తీసుకొని, ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలను తీసుకోవాలి. రాష్ట్రం మర్యాదను గవర్నర్ కాపాడాలి, గవర్నర్ మర్యాదను రాష్ట్ర ప్రభుత్వమూ కాపాడాలి. ●

# ప్రపంచం వద్దంటున్నా ఆగని 'ఉరి'శిక్షలు

ఇరాన్

గన్ని మోహన్

ప్రపంచదేశాల్లో ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయ వాదులు ఉరిశిక్ష లేదా మరణశిక్షలను అమలు చేయడం నిలిపివేయాలని కోరుతుంటే ఇరాన్ మాత్రం తన విధానాలను కొనసాగిస్తోంది. ప్రపంచదేశాలన్నీ తీవ్రంగా వ్యతిరేకించి, ఆక్షేపణలు అభ్యంతరాలు వ్యక్తంచేసినా లక్ష్యపెట్టని ఇరాన్ తన రక్షణ మంత్రిత్వశాఖలో అత్యున్నత స్థానంలోపనిచేసిన అధికారినే దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడన్న అభియోగాలపై ఏకంగా ఉరిశిక్షను అమలుచేసింది. మొండిగా నిరంకుశ వైఖరితో ఇరాన్ ఈశిక్షను అమలుచేయడంతో దేశవ్యాప్తంగా ఇపుడు భారీ ఎత్తున నిరసనలు వ్యక్తం అయ్యాయి. ఆలిరెజా అక్బరీ ఇరాన్‌లోని అత్యున్నత స్థాయి రక్షణ అధికారి ఆలిశంఖానికి అత్యంత సన్నిహితుడుగా మసలిన వ్యక్తిగాపేరుంది. దైవపరిపాలనతో నడుస్తున్న ఇరాన్‌లోని అంతర్యుద్ధంలోనే ఆలీరెజాకు మరణశిక్షను అమలుచేసారని తెలుస్తోంది. ఇరాన్‌లో బురఖాలపై నిషేధాన్ని వ్యతిరేకిస్తూ చేసిన నిరసనల్లో సివిల్‌పోలీస్‌దుస్తుల్లోని అధికారులు ఆమెపై దాడిచేసి హింసించడంతో మెహసాఅమిని అనేయువతి చనిపోయింది. ఆమెమృతికి నిరసనగా దేశవ్యాప్త నిరసనలను కట్టడిచేయడంలో ఇరాన్ అధికారులు విఫలం అయ్యారన్న భావన ఈ దైవపాలకుల్లోఉంది. 1979 నాటి ఇరాన్‌లో వెల్లువెత్తిన ఇస్లామిక్ విప్లవాన్ని తలపించేలా ఇటీవలికాలంలో ఈ నిరసనలుమిన్నంటాయి. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికి, ప్రపంచదేశాలకు ఇరాన్ తనసత్తాను చాటుకునేందుకే ఈ ఉరితీయడం ద్వారా మరణ శిక్షను అమలుచేస్తున్నట్లు తెలుస్తోంది. గూఢచర్యం చేస్తున్నాడన్న ఆరోపణలపైనే ఆలిరెజాకు ఉరిశిక్షను అమలుచేసింది. ఇరాన్‌బ్రిటన్ జాతీయునిగా అత్యున్నతస్థాయిలో ఉన్న రెజా పాశ్చాత్యదేశాలకు అనుకూలంగా దేశద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు ఇరాన్ అనుమానాలను పెంచుకుంది. బ్రిటన్‌లో అత్యంత శక్తివంతమైన నిఘావ్యవస్థ ఎం16గా ప్రసిద్ధి పొందిన సీక్రెట్ ఏజెన్సీ సర్వీసెస్‌కు అక్బరీకీలక వ్యక్తిగా పనిచేసారని ఆధారాలు లేకుండానే ఇరాన్ అభియోగాలు నమోదుచేసింది. అక్బరీ ఎం16కి సమాచారం చేరవేసినందుకు లండన్‌లో పెద్దమొత్తం డబ్బు, అతనికి బ్రిటన్‌పౌరసత్వం ఇతరత్రా భారీఎత్తున సహాయ సహకారాలు అందినట్లు ఆరోపించింది. విదేశాలకువెళ్లేవారు పాశ్చాత్యసంబంధాలను కలిగి ఉన్నవారు గూఢచర్యం చేస్తున్నారని ఇరాన్ చాలాకాలంగా ఆరోపణలుచేస్తూనే ఉంది. తదనంతరం చర్చల్లో వారితో బేరసారాలుచేస్తూ వారినితరచూ వినియోగించుకుంటూ వస్తోంది. ప్రైవేటు మేధోమధనం గ్రూపును నిర్వహిస్తున్న అక్బరీని 2019లోనే ఇరాన్ అరెస్టు



ఆలిరెజా అక్బరీ

చేసింది. గూఢచర్యం, జాతీయభద్రతకు సంబంధించిన వివిధ అభియోగాలపై అతడిని అరెస్టుచేసినట్లు ఇరాన్ మీడియాలోప్రముఖంగా వార్తలురావడమేకానీ ప్రభుత్వం నుంచి ఇతిమిద్ధమైన వివరణ కానీ, స్పష్టతకానీ లేదు. సహజంగానే ఇరాన్‌లో ఈఆరోపణలున్నవారిని రహస్యంగా విచారణచేస్తారు. పౌరహక్కులసంఘాలు, నాయకులకు ఇక్కడ ఎంతమాత్రం ఆస్కారం ఉండదు. వారి న్యాయవాదులను కూడా అనుమతించరు. భౌతికంగాను, మానసిక వేధింపులద్వారా తనను పిచ్చివాడిగా మార్చారని, నాస్వేచ్ఛను విచ్ఛిన్నంచేసారని అలీరెజా అక్బరీ చేసిన విడియోఒకటి బయటకు రావడంతో మొత్తం వ్యవహారం వెలుగుచూసింది. అయినా కూడా అధికారికంగా ఇరాన్ ఎక్కడా వ్యాఖ్యలు చేయలేదు. అలీరెజాను ఉరితీయడం అనేది రాజకీయంగా ప్రేరేపిత చర్యగానే ఐక్యరాజ్యసమితివంటి అంతర్జాతీయ సంస్థలు పేర్కొన్నాయి. అక్బరీకి మాదకద్రవ్యాలు ఇచ్చారని, కస్టడీలో చిత్రహింసలకు గురిచేసి వేలగంటలు విచారణచేసారని, అభియోగాలు ఒప్పుకోవాలని నిర్బంధంగా వేధించారని పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ ప్రపంచదేశాల్లో ఉరిశిక్షను అమలుచేస్తున్న దేశాల్లో ఇరాన్ పేరుప్రముఖంగా వినిపిస్తుంది. 1984లో సోవియట్ యూనియన్ కోసం గూఢచర్యంచేసారన్న ఆరోపణలపై ఇరాన్ నావికాదళ చీఫ్ అడ్మిన్ బహరమ్ అఫ్జాలీని తొమ్మిది మంది సైనికులతోపాటు ఉరితీసింది. సెప్టెంబరులో యువతి అమ్నిని ఇరాన్ నైతికత పోలీసులు నిర్బంధించిన తర్వాత ఇస్లామిక్‌రిపబ్లిక్‌దేశంలో అశాంతినెలకొన్నదని చెప్పాలి. అదే దారిలో విదేశాలు కూడా ఇపుడు ఇస్లామిక్ రిపబ్లిక్‌లో అశాంతికి ప్రస్తుత పాలకులే కారణమన్న వాదనను లేవనెత్తాయి. ఇరాన్ అనుసరిస్తున్న అణ్వాయుధ విధానాలపై అగ్రరాజ్యాలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్న సంగతి తెలిసిందే. అమెరికా ఇందుకు సంబంధించి ఇజ్రాయిల్ మద్దతుతో దాడులకు సైతం తెగబడుతోందని ఇరాన్ ఆరోపిస్తోంది. 2020లో ఇరాన్ అణుశాస్త్రవేత్త హత్య ఇందుకు బీజివేసింది. ఇజ్రాయిల్‌సహకారంతోనే అమెరికా ఈ హత్యచేసిందని ఇరాన్ ఆరోపణలుచేసింది. విదేశీ నిఘా ఏజెన్సీలు దేశంలోకి ప్రవేశించాయని ఇక్కడి నుంచే ఇరాన్‌ప్రచారం ప్రారంభించింది. ఇరానీ బ్రిటన్‌దేశస్తునిగా అత్యంత శక్తివంతమైన సీక్రెట్ అధికారిగా పేరున్న ఆలిరెజా అక్బరీని ఎలా తన దారికి తెచ్చుకోవాలో తెలియని ఇరాన్ చివరకు అతడిని తొలగించుకుంటేనే తమదేశ రహస్యాలు బయటికి పొక్కవన్న భావనతోనే ఇలా ఉరిశిక్షను అమలుచేసిందని ఇపుడు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అక్బరీ గతంలో ఇరాన్ ఇరాక్‌మధ్య ఎనిమిదేళ్ల యుద్ధం తర్వాత 1988లో కాల్పుల విరమణ అమలును పర్యవేక్షించాడు. ఐక్యరాజ్యసమితి పరిశీలకులతో కలిసి పనిచేసారు. సంస్కరణల వాద అధ్యక్షుడు మహ్మద్ హయాంలో అతడు శంఖానీ ఆధ్వర్యంలో డిప్యూటి రక్షణమంత్రిగా కూడా పనిచేసాడు. తనమాట వినని, నిష్పాక్షిక వైఖరిని ప్రదర్శించే అధికారులకు ఈ దైవపాలనలో మరణశిక్షలే ఉంటాయనడానికి అలీరెజా ఉరి ఒక ఉదాహరణ అని చెప్పవచ్చు. ●

# కష్టాల కడలి నుండి కర్షకులు గట్టెక్కేదెప్పుడు?



తండ సదానందం

జై జవాన్, జై కిసాన్ అంటూ నినదిస్తూ దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించడానికి సిద్ధపడి విధులను నిర్వర్తిస్తున్న సైనికుడు మట్టి పొత్తిళ్ల నుండి తన చెమట చుక్కలను చిందించి ఆహారాన్ని అందిస్తున్న రైతును కీర్తిస్తూ చెప్పిన లాల్ బహుదూర్ శాస్త్రి నినాదం ఎప్పటికీ అజరామారం. కానీ నేటి పాలకుల మాటలు కోటలు దాటుతున్నాయి. కానీ చేతలు గడప దాటడం లేదు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించడానికి సిద్ధపడి సైన్యంలో చేరుదామంటే ఆ సైన్యంలోని ఖాళీలను కూడా అగ్నిపత్ పేరిట తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకుంటున్నారు. మరోవైపు తాను పస్తులు ఉండి, వాననక, ఎండనకా, చలి అనక ఆరుగాలం శ్రమించి ఆహారాన్ని అందిస్తున్న రైతన్నను 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసి రాజును చేస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రకటించి గద్దెనెక్కిన తర్వాత పాలకులు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు ఆఘమేఘాల మీద, దేశమంతా కరోనా విపత్కర పరిస్థితుల్లో మునిగితేలుతుండగా మూడు నల్ల చట్టాలను తీసుకురావడంతో, దేశవ్యాప్తంగా రైతున్నలు ఏకతాటిపైకి వచ్చి సంవత్సరం పాటు పోరాడి, 700 మందిపైగా రైతుల బలిదానాల తర్వాత ప్రభుత్వం దిగివచ్చి చట్టాల అమలును రద్దు చేసి వెనక్కి తీసుకుంటున్నామని ప్రకటించి రైతుల సంక్షేమం కోసం పాటుపడతామని రైతులు పండించే ప్రధాన పంటలకు కనీస మద్దతుధర చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం గడిచినప్పటికీ, అమలుపరచకపోగా వ్యవసాయ రంగానికి ప్రభుత్వ నిధులు, సబ్సిడీలు, బ్యాంకుల ద్వారా అందించే అప్పులు తగ్గించబడ్డాయి. మరోవైపు ఎరువుల సబ్సిడీలు ఎత్తివేయడంతో ఎరువుల ధరల పెరుగుదల, చమురు ధరలు విపరీతంగా పెరగడం, విద్యుత్‌సబ్సిడీలు తగ్గించడంతో విత్తనాల, పురుగు మందుల, ఇతర వ్యవసాయ ఉత్పాదక ధరలు విపరీతంగా పెరగడంతో వ్యవసాయ సాగు ఖర్చులు బాగా పెరిగి రైతుల ఆదాయంపై ప్రభావం చూపడంతో అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పంటల ధరలు పడిపోవడం, వరి గోధుమలకు తప్ప మిగతా ప్రధాన పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం లేదు. రైతులు పండించిన పంటలలో సగం మాత్రమే ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నది. 91శాతం వరి ఉత్పత్తిదారులు, 83శాతం గోధుమ ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తులను కనీస మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకుంటున్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులప్రకారం కనీసమద్దతు ధర నిర్ణయించేందుకు ప్రభుత్వం నిరాకరిస్తున్నది. 2022 నాటికి భారతదేశంలోని రైతులందరికీ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని సాక్షాత్తు ప్రధాన మంత్రి 2016 ఫిబ్రవరి 28న ఉత్తరప్రదేశ్‌లోని బరేలిలో జరిగిన రైతు ర్యాలీలో హామీ ఇచ్చారు. 2022 ముగిసి 2023లోకి అడుగు పెట్టడం జరిగింది. కానీ రైతుల ఆదాయం రెట్టింపు ఏమోగాని రైతుల ఆదాయం క్షీణించడం ప్రారంభమైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రైతుల ఆదాయం రెట్టింపు అవ్వాలని ఆ లక్ష్యంతోనే తమ ప్రభుత్వం పనిచేస్తుందని చెబుతూనే మరోవైపు వ్యవసాయం నిర్వీర్యం అయ్యే చర్యలు చేపడుతుండడం ఆశ్చర్యకరం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సంవత్సరాలు మారుతున్నప్పటికీ పాలక ప్రభుత్వాలు ఎన్ని మారినను వ్యవసాయరంగ అభివృద్ధితోపాటు రైతుల సంక్షేమం, అభివృద్ధి శూన్యం. రోజురోజుకు పెట్టుబడి వ్యయం పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అప్పులు పెరిగిపోతున్నాయి. 2018-2019 సంవత్సరంలో దేశంలో సగటున ఒక్కో కుటుంబంపై 74,121 రుణభారం ఉందని కేంద్ర ప్రభుత్వం నివేదికల ద్వారా బహిర్గతం చేసింది. దీంతోపాటు రైతుల ఆత్మహత్యల పరంపర కూడా కొనసాగుతూనే ఉంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రధాన మంత్రి ప్రకటన తర్వాత దేశంలో 28,572 మంది రైతులు ఆత్మార్పణ చేసుకున్నారు. దీన్ని బట్టి అర్థంచేసుకోవచ్చు. రైతుల ఆదాయాన్ని



రెట్టింపు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదా? లేదా వ్యవసాయరంగాన్ని కార్పొరేట్లకు ధారాదత్తం చేసే దిశగా పయనిస్తున్నదా? ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2022-2023లో 11వ విడతలో 10కోట్ల 45లక్షల 59వేల 905మంది రైతులకు వర్తిస్తే ఈ సంవత్సరం 12వ విడతలో 8కోట్ల 42 లక్షల 14వేల 408 మంది రైతులకు మాత్రమే వర్తింపచేశారు. రెండు కోట్ల మూడు లక్షల 45వేల 497 మంది రైతులు తొలగింపబడ్డారు. ఫలితంగా 5108 కోట్లు ప్రభుత్వం ఆదా చేసుకుంటుంది. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతుల ఆదాయం రెట్టింపు చేసే సత్వరచర్యలు చేపట్టవలసిందిపోయి గతంలో ఆర్థిక సహాయం అందే ప్రధానమంత్రి కిసాన్ సమాన్ నిధి నుంచి రైతులను తొలగించడం ఇబ్బందికరం. 2020నుండి కరోనా సంక్షోభం ప్రజలను, రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ ఉండడం, అదే సమయాన కేంద్రప్రభుత్వం అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగుతాయి అన్ననెపంతో ఎరువుల, సబ్సిడీలకుమంగళం పాడుతూ, ఎరువుల ధరలపై నియంత్రణ కోల్పోవడంతో, ఎరువుల తయారీదారులు ఇష్టానుసారం ధరలు పెంచడం వలన రైతులు భరించలేక, వ్యవసాయాన్ని వదిలిపెట్టలేక కొట్టుమిట్టాడుతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎరువుల ధరలు పెరిగినా మూడు సరుకులకు తగ్గట్టు సబ్సిడీ నిర్వహించకుండా ఎంతోకొంత నిర్ణయించి చేతులు దులుపుకుంటున్న వైనం కనిపిస్తుంది. ఎరువుల ధరలు 30 నుంచి 40 శాతం వరకు పెరిగాయి. రైతులకు కావలసిన ఎరువుల ధరలు అందుబాటులో లేకపోవడం, సరఫరాలో ఇబ్బందుల వల్ల కృత్రిమకొరతని సృష్టిస్తుండడంతో నానాటికి పెరుగుతున్న ఎరువుల ధరలను భరించలేక రైతాంగం ఆందోళన చెందుతుంది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వం ఎరువుల సబ్సిడీని సగానికి సగం తగ్గించి వేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆహారం ఎరువుల సబ్సిడీ వ్యయాన్ని 3.7 లక్షల కోట్లకు కుదించుకోవాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణలో కస్టమర్ సర్వీస్ ఛార్జీలు రైతాంగం మెడకు చుట్టుకుంటున్నాయి. కస్టమర్ సర్వీస్ ఛార్జీలు చెల్లించడం లేదని వ్యవసాయ పంప్ సెట్లకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు కరెంటు సరఫరాను నిలిపివేస్తున్నాయి. దీంతో మోటార్లు నడవక సాగునీరు అందక పంటలు ఎండిపోతు న్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్వీస్ ఛార్జీలు పాత బకాయిలతో సహా చెల్లించలేకపోతే వచ్చే కరెంటు బిల్లుకు లింక్ చేసి బలవంతంగా వసూలు చేస్తున్నారు. వ్యవసాయానికి 24 గంటలు ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నట్లు ప్రకటిస్తూ మరోవైపు వివిధ ఛార్జీలతో రైతులపై అదనపు భారాలు మోపు తున్నారు. తెలంగాణలోని ఎస్పీడీసీఎల్ పరిధిలో మొత్తం 27.13 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. లెక్క ప్రకారం 360 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, పలు జిల్లాల్లో ఇష్టారాజ్యంగా ఒక మండలంలో 500రూపాయలు, మరో మండలంలో ఆరువందలు, మరికొన్ని మండలాల్లో 700 చొప్పున వసూలు చేస్తున్నారు. రైతే రాజు, రైతే దేశానికి వెన్నెముక అని అందమైన నినాదాలతో ప్రకటన చేస్తూ చేతల్లో మాత్రమే రైతుల జీవితాలను బలిపెట్టే విధంగా పాలకుల చర్యలు ఉండటం విచారకరం. ప్రతిరోజూ రైతుల ఆత్మహత్యలతో కూడిన వార్తలు లేని పత్రిక లేదు. కార్పొరేట్లకు అప్పనంగా 19 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేసిన కేంద్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేయకపోవడం, రైతులకు మేలు చేసే సబ్సిడీలలో భారీగా కోతలు విధించడం విడ్డూరం. కరోనా కాలంలో కూడా కార్పొరేట్ల ఆదాయం వందల రేట్లు పెరగగా, రైతుల, సామాన్య ప్రజల ఆదా యం పూర్తిగా తగ్గిపోయింది. ప్రపంచమంతటా ఆర్థిక మాంద్యం కమ్ముకొస్తున్న పరిస్థితులలో ఆహార భద్రతకు ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉండగా, వ్యవసాయరంగాన్ని నిర్మూలించేదిగా ప్రభుత్వాల పనితీరు ఉండటం ఇబ్బందికరం. ఆత్మహత్యల ఆర్తనాదాలతో, ఆకలి కేకలతో, ఉపాధి లేక అల్లాడుతుంటే దేశం వెలిగిపోతుంది, ప్రగతి పదంలో దూసుకుపోతోంది, ఐదు ట్రిలియన్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థను అధిగమిస్తుందని సన్నాయి నొక్కులు నొక్కుకోవడం హాస్యాస్పదం. అన్నదాతల ఆత్మహత్యలు, ఆక్రందనలు నిలువరించినప్పుడే దేశాభివృద్ధి సాధ్యం. ఆ దిశగా పాలకులు చర్యలు చేపట్టాలి. ●



# సరిహద్దుపై చైనా భూటాన్ మళ్లీ భేటీ

## మూడంచెల వ్యవస్థలతో సమస్యలు పరిష్కారం

**న్యూఢిల్లీ, జనవరి 14:** చైనాభూటాన్‌లమధ్య నెలకొన్న సరిహద్దు వివాదాన్ని సంప్రదింపులద్వారానే పరి ష్కరించుకునేందుకు రెండుదేశాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. సరిహద్దులపై జరిగిన ఒప్పందాలకు కట్టుబడి ఉండి వివాదాలను మూడంచెల వ్యవస్థలో పరిష్కరించుకునేందుకు నిర్ణయించాయి. 11వ నిపుణుల బృందం సమావేశం చైనా భూటాన్ సరిహద్దు వివాదాలపై ఈనెల 10నుంచి 13వ తేదీవరకూ జరిగింది. భూటాన్‌కు 477 కిలోమీటర్ల మేర చైనాతో సరిహద్దు ఉంది. ఈ వివాదంపరిష్కరించుకునేందుకు రెండుదేశాలు 24 పర్యాయాలు సమావేశం అయ్యాయి. ఈరెండుదేశాలమధ్య దౌత్యపరమైన సంబంధాలు లేకపోయినా తరచూ రెండుదేశాల ప్రతినిదులు పరస్పరం పర్యటనలు చేస్తున్నారు. భూటాన్‌తోపాటు భారత్‌కు కూడా చైనాతో సరిహద్దుసమస్యలున్నాయి. చైనా మాత్రం ఇతర 12 దేశాలతో తనకు ఉన్న సరిహద్దు వివాదాలను పరిష్కరించుకున్నది. 11వ ఇజిఎంలో సామరస్య వాతావరణంలో చర్చలుజరిగాయని, మరింత లోతుగా చర్చల్లోపరస్పర అభిప్రాయాలు ప్రస్తావించారని, అంతేకాకుండా మూడంచెల రోడ్‌మ్యాప్‌ను చైనాభూటాన్ సరిహద్దు సంప్రదింపులపై ఏర్పాటు చేస్తున్నట్లు తేలింది. మరో విడత అంటే 25వ సారి చైనాభూటాన్ సరిహద్దు చర్చలు నిర్ణయించుకనేందుకు తేదీలు కూడా నిర్ణయించుకున్నట్లు సంయుక్త ప్రకటన వెలువరించాయి. స్నేహపూర్వక వైఖరిని చెపుతున్న చైనా ఒక బ్యాచ్ ఉత్పత్తులను సరఫరా చేసింది. భూటాన్‌వైపు నుంచి ఇందుకు అభినందనలు వెల్లువెత్తాయి. 2021నుంచి ఈరెండు దేశాల సరిహద్దు వివాదంపై చర్చలు జరుగుతున్నాయి. చైనా సహాయ విదేశాంగ మంత్రి వూ జియాంఘో ఈ ఒప్పందంపై సంతకాలు చేసారు.

# గుజరాత్‌లో పెరుగుతున్న కార్మికుల ఆత్మహత్యలు

## రాజ్యసభలో కేంద్రమంత్రి నిత్యానంద్‌రాయ్

**అమ్మాదాబాద్, జనవరి 14:** అభివృద్ధిచెందిన గుజరాత్ రాష్ట్రంలోకూడా ఉపాధికోసం సతమతం అవుతూ దినసరి కూలీల ఆత్మహత్యలు పెరిగాయి. రోజువారీకూలీల ఆత్మహత్యలు గడచిన ఐదేళ్లలో 50.44శాతంపెరిగినట్లు తేలింది. ప్రతిరోజు రాష్ట్రంలో తొమ్మిది మంది దినసరి కూలీలు ఆత్మహత్యలుచేసుకుంటున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. గడచిన ఐదేళ్లలో ఆత్మహత్యలు మరింతగాపెరిగినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ రాజ్యసభలో చెప్పారు. 2017లో 2131 మంది కాగా సగటున ఆరుగురుచనిపోయినట్లు రికార్డు అయిందన్నారు. 2018లో ఈ సంఖ్య 2522కి పెరిగింది. ఒక్కఏడాదిలోనే 18.34 శాతం ఆత్మహత్యలుపెరిగాయి. 2019లో 2649, 2020లో 2754, 2021లో 3206మంది దినసరికూలీలు ఆత్మహత్యలుచేసుకున్నట్లు తేలింది. కేవలం చాలీచాలని రోజువారిభత్యం చెల్లింపులే వీరి ఆత్మహత్యలకు కారణం అవుతున్నట్లు ఆర్థికవేత్తలుపేర్కొంటున్నారు. ద్రవ్యోల్బణం సమయంలో వారు బతుకుభారంగా ముందుకెళుతున్నట్లు తేలింది. ఆర్థికవేత్త ఇందిరా హిర్వే మాట్లాడుతూ రోజువారి కూలీలకు గుజరాత్‌లో భారత్‌లోని ఇతర అన్నిప్రాంతాలకంటే తక్కువగా ఉంది. రోజుకు 295.9రూపాయలుగా వస్తోంది. అదే కేరళలో 837.7రూపాయలుగా ఉంది. తమిళనాడులో 478.6గా ఉంది. జమ్ముకాశ్మీర్‌లో 519, హిమాచల్‌ప్రదేశ్‌లో 462రూపాయలుగా ఉంది. బీహార్‌లో 328.3, ఒడిశాలో 313.8 రూపాయలుగా ఉంది. గుజరాత్‌లో అసంఘటిత రంగ కార్మికులసంఖ్య ఇతర రాష్ట్రాలకంటే ఎక్కువగా ఉంది. మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, హర్యానా ఇతర రాష్ట్రాలతోపోలిస్తే గుజరాత్‌లోనే ఎక్కువమంది ఉన్నారు. ఇతరరాష్ట్రాల్లో వలే కార్మికులకు ఇక్కడ భద్రత రక్షణ లేదని తేలింది. ప్రభుత్వం ఇటీవలే వార్షిక ఆదాయపరిమితిని నిరుపేదలుగా అంచనావేసేందుకు ఎనిమిది లక్షలుగాప్రకటించింది. ఆర్థికంగా వెనుకబడిన తరగతులుగా వీరిని అంచనావేసింది. ఈ పద్ధతిలో నైపుణ్యంలేని, పాక్షిక నైపుణ్యకార్మికులు గుజరాత్‌లో నిరుపేదల కేటగిరీకిందకే వస్తారు. ప్రభుత్వ ప్రమాణాలప్రకారమే వీరంతా ఇపుడు తక్కువ వేతనాలతో పేదరికంలో ఉన్నారని తేలింది. నిరుద్యోగం, తక్కువ వేతనాలు, సామాజికభద్రత కొరవడటం వంటి వాటివల్లనే కార్మికులు ఎక్కువ ఆత్మహత్యలుచేసుకుంటున్నారని నిర్మాణరంగ కార్మికసంఘం కార్యదర్శి విపుల్‌పాండ్య తెలిపారు. గుజరాత్ ఉద్యోగాల్లో నాణ్యతాప్రమాణాలు తక్కువని, కార్మికులకు ప్రతిరోజూ పనులు ఇవ్వరని, గుజరాత్‌లో 85శాతం కార్మికులు అసంఘటిత రంగంలోనే ఉంటున్నారని, వారందరికీ శాశ్వతపనులు లేవని తెలిపారు. కొవిడ్‌కాలంలోప్రభుత్వం కార్మికులుకు వెయ్యిరూపాయలు ఇస్తామని ప్రకటించిందని, వెల్ఫేర్‌ఫండ్‌నుంచి ఇవ్వాల్సి ఉందని, ఇప్పటికీ మూడు లక్షలమందికి ఈసొమ్ము అందలేదని వెల్లడించారు. పేదరికంనుంచి బయటపడలేకనే జీవనభృతి కొరవడుతుండటంతో వారు ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకని ఆత్మహత్యలుచేసుకుంటున్నారని తెలిపారు. ఎంఎన్‌రేగా కింద భారీగా ఉపాధి లభిస్తున్నదన్న వాదనను కార్మికులసంఘాలుకొట్టివేస్తున్నాయి. గుజరాత్ లేబర్‌పంచాయత్ నేతలు మాట్లాడుతూ ఎంఎన్‌రేగా కిందప్రభుత్వం భారీగా లెక్కలు చెపుతోందని, ఎక్కువమందికి ఇప్పటికీ ఎంఎన్‌రేగాగురించి తెలియనే తెలియదని సంఘ కార్యదర్శి జయంతి పంచల్ తెలిపారు. ప్రభుత్వ వైఫల్యం వల్లనే గుజరాత్‌లోకార్మికులు ఎక్కువమంది ఆత్మహత్యలుచేసుకుంటున్నారని తెలిపారు.



## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని చంపుతామంటూ బెదరింపులు

### దావుద్ పేరుతో ఫోన్లు

**న్యూఢిల్లీ, జనవరి 14:** కేంద్ర రవాణా శాఖ మంత్రి, బిజెపి సీనియర్ నేత నితిన్ గడ్కరికి హత్య చేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. నాగ్‌పూర్‌లోని గడ్కరి కార్యాలయానికి కాల్ చేసిన గుర్తు తెలియని దుండగులు చంపుతామంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. నాగ్‌పూర్‌లోని మంత్రి కార్యాలయానికి బెదిరింపు కాల్స్ రెండుసార్లు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. గడ్కరీ కార్యాలయానికి దావూద్ పేరుతో బెదిరింపు కాల్స్ వచ్చాయని, దుండగులు 100 కోట్లు ఇవ్వాలని కోరినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. డబ్బులు ఇవ్వకుంటే చంపేస్తామని బెదిరించినట్లు తెలుస్తున్నది. బెదిరింపుకాల్స్ నేపథ్యంలో గడ్కరి కార్యాలయానికి భద్రత పెంచారు. సమాచారం అందిన వెంటనే నాగ్‌పూర్ పోలీసులు అప్రమత్తమై దర్యాప్తు ప్రారంభించారు. నాగ్‌పూర్‌లోని కేంద్ర మంత్రి కార్యాలయం వెలుపల నాలుగు ఫోన్ నెంబర్లు ఉంచారు. ఈ నంబర్లకు ఉదయం నుంచి మూడు సార్లు ఫోన్లు వచ్చాయి. స్థానిక పోలీసులతో పాటు ఎటిఎస్ బృందం గడ్కరీ కార్యాలయానికి చేరుకుంది. ఇందుకు సంబంధించిన యాంటీ టెర్రరిజం స్క్వాడ్ బృందం పలు వివరాలను సేకరించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఎవరైనా ఆకతాయిలు ఫోన్ చేశారా. లేక దీని వెనుక ఉగ్రవాదులున్నారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

••••••••••••••••••••••••••

# ప్రపంచదేశాల్లో 67.10 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

## 67.29 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జనవరి 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. కొత్తగా వెల్లువెత్తుతున్న ఉపవేరియంట్లతోనే చిక్కులన్నీ వస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 67.10 కోట్లమందికి కరోనాసోకి 67.29 లక్షలమంది చనిపోయారు. మరో 45,903 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 64.21కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.22 కోట్లమందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.39 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.94 లక్షలమందిచనిపోయారు. మరో 7233 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.90 కోట్లకుపైగా నమోదుకాగామరో 29.49 లక్షలమంది ఇప్పటికీ ఆందోళనకరపరిస్థితుల్లోనే ఉన్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.24 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.87 లక్షలమంది చనిపోయారు. మరో 10,032 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.71 కోట్లకుపైగా నమోదు కాగా మరో 37.92 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.06 కోట్లకుపైగా ఉంటే వారిలో 15.20 లక్షలమందిచనిపోయారు. మరో 17,353 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.52 కోట్లకుపైగా నమోద్యాయి. మరో 1.38 కోట్ల మందికిపైగా ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతూనే ఉన్నట్లు ఆదేశాలుప్రకటించాయి. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.74 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.44 లక్షలమందిచనిపోయారు. మరో 10,314 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 5.51 కోట్లకుపైగా ఉంటే మరో 8.88 లక్షలమందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.58 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉంటే వారిలో 4.48 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లు తెలుస్తోంది. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే 1.38 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 24.168 మందిచనిపోయారు. రికవరీలు 1.35 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.04 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నట్లు ఆదేశాల నివేదికలు స్పష్టంచేస్తున్నాయి.



## రష్యా ఆక్రమణలోకి ఉక్రెయిన్ కీలక నగరం సోలెడార్

**మాస్కో, జనవరి 14:** తూర్పు ఉక్రెయిన్‌లోని ఉప్పు గనుల పట్టణం సోలెడార్‌ను పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్నట్లు రష్యా ప్రకటించింది. ఆ నగరం కోసం ఇరు పక్షాల మధ్య నెలల తరబడి యుద్ధం సాగింది. ఎట్టకేలకు రష్యా సేనలు ఓ కీలక పట్టణాన్ని చేజిక్కించుకున్నాయి. డొనెట్స్కవైపు తమ పురోగమనానికి ఈ విజయం కీలక ముందడుగుగా రష్యా సైన్యం ప్రకటించింది. సమీపంలోని పెద్ద నగరం బాఖ్ముత్‌లోని ఉక్రెయిన్ దళాలను దెబ్బతీయడానికి ఇది తోడ్పడుతుందని పేర్కొంది. అయితే, రష్యా ప్రకటనను ఉక్రెయిన్ తోసిపుచ్చింది. సోలెడార్‌లో తమ బల గాలు ఇంకా పోరాడుతున్నాయని ఉక్రెయిన్ అంటోంది. జనవరి 12 సాయంత్రమే తాము సోలెడార్‌ను పూర్తిగా స్వాధీనంలోకి తీసుకున్నామని రష్యా రక్షణశాఖ అధికార ప్రతినిధి లెఫ్టినెంట్ జనరల్ ఇగార్ కోనాషెంకోవ్ తెలిపారు.

# ఒక్కనెలలోనే చైనాలో కొవిడ్‌తో 60 వేల మంది మృతి

## అధికారికంగా వెల్లడించిన బీజింగ్ ప్రభుత్వం

**బీజింగ్,జనవరి 14:** దేశవ్యాప్తంగాచైనాలో ఒక్కనెలరోజుల్లోనే 60వేలకుపైగా కరోనా సంబంధిత మరణాలు సంభవించినట్లు దేశ వైద్య యంత్రాంగం వెల్లడించింది. చైనా ప్రభుత్వం మొట్టమొదటిసారిగా భారీ సంఖ్యలోమరణాలు సంభవించాయని ప్రకటించింది. గడచిన డిసెంబరునుంచి పరిస్థితులు క్షీణిస్తున్నా నోరువిప్పని చైనా ఇపుడు ఏకంగా ఒకేనెలలో 59,938 మంది చనిపోయినట్లుప్రకటించింది. గత ఏడాది డిసెంబరు 8నుంచి ఈఏడాది జనవరి 12వరకూ ఈ మరణాలు సంభవించాయని వైద్యపరిపాలనా బ్యూరో అధిపతి జియావో యాహ్యూ వెల్లడించారు. ఈ గణాంకాలు కేవలం వైద్యసదుపాయాలున్న కేంద్రాల్లో మృతుల వివరాలేనని, ఈ మొత్తం మరింతగాపెరిగే అవకావం కూడా లేకపోలేదన్నారు. 5503 మంది శ్వాసకోసవ్యాధులవల్ల మృతిచెందారు. కరోనా వైరస్‌కారణంగా వారికి శ్వాస నిలిచిందని తేలింది. 54,435 మరణాలు కొవిడ్‌తో ఇతర వైరస్‌లు సోకి మరణించారని జియావో వెల్లడించారు. ఇప్పటికే ప్రపంచదేశాలు చైనాను మృతులసంఖ్య, బాధితులసంఖ్య తక్కువచేసి చూపిస్తున్నదన్న విమర్శలు చేస్తున్నాయి. ఈనేపథ్యంలో ఒకేసారి భారీ సంఖ్యను చైనా ప్రకటించింది. కేవలం శ్వాసకోససంబంధిత వైరస్, ఊపిరితిత్తుల సమస్యలతోచనిపోయిన వారిని కొవిడ్ సంబంధిత వ్యాధులున్నవారిని వేరువేరుచేసి వివిధ కేటగిరీల్లోచూపిస్తున్నా వీరంతా కొవిడ్‌సోకడం వల్ల చనిపోయినవారుగానే భావించాల్సి ఉంటుందని విదేశీ నిపుణులుచెపుతున్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ చీఫ్ టెడ్రోస్ అతనామ్ గాబ్రియేసస్ చైనా మరింతగా వేగవంతమైన చికిత్సలు అందచేయాలని, మరణాలనుకట్టడిచేయాలని సహేతుకమైన గణాంకాలుప్రకటించాలనిసూచించారు. శనివారం చైనా అధికారులు కొవిడ్‌మరణాలపై నివేదిక ఇస్తూ కరోనాసోకి మరణిస్తున్నవారి సగటు వయసు 80.3 ఏళ్లుగా ఉంది. 90శాతం మరణాలు 65ఏళ్లకుపైబడి ఉన్నాయి. ఎక్కువమంది కొవిడ్‌తోపాటు ఇతరత్రా సమస్యలున్నవారే కావడం విశేషం. అలాగే 60ఏళ్లకుపైబడిన మిలియన్లకొద్దీజనాభాకు ఇప్పటికీ కరోనా వ్యాక్సినేషన్‌జరగలేదు.




## భారత్ అమెరికన్లు జనాభాలో ఒక్క శాతమే

# 6 శాతం పన్నులు వారివే

### కాంగ్రెస్ సభ్యుడు మెక్ కార్మిక్

**వాషింగ్టన్, జనవరి 14:** అమెరికా జనాభాలో భారత మూలాలున్నవారు ఒక్క శాతమే ఉన్నా దాదాపు 6 శాతం పన్నులు చెల్లిస్తున్నారని ఆ దేశ కాంగ్రెస్(ప్రతినిధుల సభ) సభ్యుడు రిచ్ మెక్‌కార్మిక్ అన్నారు. భారత అమెరికన్లు సమస్యలు సృష్టించరని, చట్టాలను అనుసరిస్తారని ఆయన ప్రశంసించారు. రిపబ్లికన్ అయిన మెక్ కార్మిక్ జార్జియా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జార్జియాలో దాదాపు లక్షమంది భారతీయులున్నారు. తన ప్రాంతంలో ఉన్న ప్రతి ఐదుగురు వైద్యుల్లో ఒకరు భారత్‌కు చెందినవారని ఆయన పేర్కొన్నారు. భారత అమెరికన్లు గొప్ప దేశ భక్తులని, ఉన్నతమైన పౌరులు, మంచి స్నేహితులని ఆయన కొనియాడారు. దేశ ఉత్పాదకతలో వారిది కీలక స్థానమని ఆయన అన్నారు. అమెరికాకు వలస వచ్చి స్థిరపడాలనుకునే భారత్‌కు చెందిన వారికి వలస విధానాన్ని మరింత సులభతరం చేయడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. భారత రాయబారిని కలిసి మాట్లాడేందుకు ఎదురు చూస్తున్నానని మెక్‌కార్మిక్ తెలిపారు.

# అధికార లాంఛనాలతో శరద్‌యాదవ్ అంత్యక్రియలు




**భోపాల్, జనవరి 14:** సోషలిస్టునాయకుడు జెడియు మాజీ అద్యక్షుడు శరద్ యాదవ్‌కు పూర్తి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తయ్యాయి. గురుగ్రామ్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శరద్‌యాదవ్ కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన స్వస్థలం మధ్యప్రదేశ్‌లోని నర్మదాపురం జిల్లా అంఖ్‌మౌకు శనివారం తీసుకువచ్చారు. ప్రత్యేక విమానంలో వచ్చిన ఆయన భౌతికకాయాన్ని మధ్యప్రదేశ్ సిఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, కాంగ్రెస్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ ఇతరప్రముఖులు ఎయిర్‌పోర్టునుంచి ప్రత్యేక వాహనంలో ఆయన స్వగ్రామానికి తరలించారు. స్వగ్రామంలో పూర్తి అధికార లాంఛనాలతో మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఆయనకు వీడ్కోలుపలికింది. కుమారుడు శంతను బుందేలా, కుమార్తె సుభాసినిలు ఆయన అంత్యక్రియల్లోపాల్గొన్నారు. శనివారం సాయంత్రం ఐదుగంటలకల్లా ఆయన క్రతువును మొత్తంపూర్తిచేసారు.

# రహస్య సమాచారం పట్ల బైడెన్ సీరియస్

## సీక్రెట్ ఫైల్స్‌పై అధ్యక్షుడిని సమర్థించిన వైట్‌హౌస్

**వాషింగ్టన్, జనవరి 14:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు చెందిన ప్రైవేట్ కార్యాలయాలు, ఇళ్లలో రహస్య పత్రాలు వెలుగు చూసిన నేపథ్యంలో వైట్‌హౌస్ స్పందించింది. రహస్య సమాచారాన్ని బైడెన్ చాలా సీరియస్‌గా తీసుకుంటారంటూ వైట్‌హౌస్ సమర్థించుకొచ్చింది. తాజాగా బయటపడ్డ పత్రాల్లో ఏముందన్నది కూడా ఆయనకు తెలియదని పేర్కొంది. వాషింగ్టన్‌లోని పెన్ బైడెన్ సెంటర్, డెలావర్‌లోని బైడెన్ ప్రైవేట్ నివాసంలో అధికారిక పత్రాలు వెలుగు చూశాయి. అవి 2009 నుంచి 2016 వరకు అమెరికా ఉపాధ్యక్షుడిగా బైడెన్ పని చేసిన కాలానికి సంబంధించినవి. ఈ రహస్య పత్రాల అంశంపై దర్యాప్తునకు రాబర్ట్ హర్ అనే న్యాయవాదిని నియమిస్తున్నట్లు అటార్నీ జనరల్ మెరిక్ గార్లండ్ ప్రకటించారు. సున్నితమైన అంశాల్లో న్యాయశాఖ స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తుందనడానికి ఈ నియామకమే నిదర్శనమన్నారు. అధికారిక పత్రాలు తన ప్రాంగణాల్లో వెలుగు చూడటంపై బైడెన్ ఆశ్చర్యం వ్యక్తం చేశారని శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కెరిన్ జీన్ పియర్ తెలిపారు. వాటిలో ఏమున్నదీ బైడెన్‌కు తెలియదని, వాటిని గుర్తించిన ఆయన తరఫు న్యాయవాదులు వెంటనే న్యాయశాఖను సంప్రదించారని, వాటిని నేషనల్ ఆర్కైవ్స్‌కు పంపారని జీన్ పియర్ వెల్లడించారు. ఆ పత్రాలు పొరపాటున అక్కడికి చేరాయని దర్యాప్తులో తేలుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ప్రాంగణంలోనూ ఇలాంటి పత్రాలు వెలుగు చూశాయి. ఈ నేపథ్యంలో ఇద్దరు నేతలు వ్యవహరిస్తున్నతీరుపై విశ్లేషకులు పోల్చి చూస్తున్నారు. తన ఎస్టేట్‌లో బయటపడ్డ వందలాది పత్రాల స్వాధీన ప్రక్రియకు ట్రంప్ ఎన్నో అడ్డంకులు సృష్టించారని సెనేట్ న్యాయవిభాగం చైర్‌పర్సన్ డిక్‌డర్బిన్ తెలిపారు. బైడెన్ బృందం మాత్రం వాటిని వెంటనే అధికారులకు అప్పగించారని పేర్కొన్నారు. అటార్నీ జనరల్ కూడా నిష్పక్షపాతంగా దీనిపై దర్యాప్తునకు చర్యలు తీసుకున్నారని గుర్తు చేశారు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 178

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,80,936

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 178కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,936కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,983మంది కోలుకోగా 2227 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,726కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,915కి చేరగా,79,88,353 మంది వరకు కోలుకున్నారు.1,48,419మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,140కి చేరింది.అందులో 67,56,230మంది కోలుకున్నారు. 71,570మంది మరణించారు.

# 2024 ఎన్నికల్లో బిజెపి 50 సీట్లు కోల్పోతుంది

### *ప్రతిపక్షాలకు 290 వరకూ వస్తాయి: కాంగ్రెస్ ఎంపి శశిథరూర్*



**తిరువనంతపురం, జనవరి 14:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 2019నాటి ఆధిక్యత రాదని, 50 స్థానాలను కోల్పోతుందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపి శశి థరూర్ జోస్యం చెప్పారు. బిజెపి 250 సీట్లకే పరిమితమవుతుందని, ప్రతిపక్షాలకు 290 సీట్ల వరకూ వస్తాయని ఆయన అంచనా వేశారు. అయితే, 290 సీట్లు సాధించిన ప్రతిపక్షాలు ఐక్యంగా ఉంటాయా..? లేదా..? అన్నది అనుమానాస్పదమేనని ఆయన అన్నారు. ప్రతిపక్షాల్లో ఓ పార్టీ నుంచి 10 మందిని, మరో పార్టీ నుంచి 20 మందినో తీసుకొని బిజెపి తిరిగి అధికారం చేపడుతుందా..? అనేది ఇప్పుడే చెప్పలేమన్నారు. కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌లో ఇండియా 75: ఎ వాక్ త్రో ది డెమోక్రటిక్ ఇనిస్టిట్యూషన్స్ అనే అంశంపై ప్రసంగిస్తూ థరూర్ ఈ అంచనాలు చెప్పారు.

బిజెపి ఇప్పటికే చాలా రాష్ట్రాలను కోల్పోయిందని, కేంద్రంలోనూ ప్రభుత్వాన్ని కోల్పోయే అవకాశమున్నదని థరూర్ ఆశాభావం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికలకు ముందు జరిగిన పుల్వామా దాడి, బాలాకోట్ సంఘటనలాంటివి బిజెపికి కలిసి వచ్చాయని ఆయన గుర్తు చేశారు. 2024లో అలాంటి పరిస్థితి ఉండదని, బిజెపికి తగిన ఆధిక్యం రావడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 303 స్థానాలు రాగా, కాంగ్రెస్ 52కే పరిమితమైంది.

## లక్షద్వీప్ ఎంపి ఫైజల్ లోక్‌సభ సభ్యత్వం రద్దు

### హత్యాయత్నం కేసులో ఎన్‌సిపి నేతకు పదేళ్ల జైలు



**న్యూఢిల్లీ, జనవరి 14:** లక్షద్వీప్ ఎంపి, ఎన్‌సిపి నేత మహ్మద్ ఫైజల్ లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. హత్యాయత్నం కేసులో ఇటీవల కవరత్తి సెషన్స్ కోర్టు ఫైజల్‌కు పదేళ్ల జైలుశిక్ష విధించిన నేపథ్యంలో ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. లోక్‌సభ సెక్రటేరియట్ అందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేసింది. జనవరి 11న సెషన్స్ కోర్టు తీర్పు వెల్లడించింది. అదే రోజు నుంచి ఆయనపై అనర్హత అమలులోకి వస్తుందని లోక్‌సభ సెక్రటేరియట్ పేర్కొంది. కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీమంత్రి పిఎం సయీద్ అల్లుడు పదాంత సాలిహ్‌పై మహ్మద్ ఫైజల్‌తోపాటు మరికొందరు హత్యాయత్నానికి పాల్పడినట్లు 2009లో కేసు నమోదైంది. మారణాయులతో దాడి చేయగా..బాధితుడిని వెంటనే ఆస్పత్రికి తరలించడంతో ప్రాణాలతో బయటపడ్డారు. 2009 లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిగిన ఈ ఘటన వెనుక రాజకీయ కక్షలు ఉన్నాయని అభియోగాలు నమోదయ్యాయి. ఈ కేసుపై విచారణ జరిపిన సెషన్స్ కోర్టు ఎంపి ఫజల్‌తోపాటు నలుగురిని దోషులుగా తేల్చింది. వారందరికీ పదేళ్ల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరూ రూ.లక్ష చొప్పున జరిమానా చెల్లించాలని కోర్టు ఆదేశించింది. 2014 నుంచి ఫైజల్ లక్షద్వీప్ ఎంపీగా కొనసాగుతున్నారు.

# యాత్ర జరుగుతుండగా కుప్పకూలిన ఎంపి

## భారత్ జోడో యాత్రలో విషాదం - కాంగ్రెస్ ఎంపి సంతోఖ్‌సింగ్ మృతి

లూధియానా, జనవరి 14: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో విషాదం చోటు చేసుకుంది. శనివారం ఉదయం యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ ఎంపి సంతోఖ్‌సింగ్ చౌదరి(76) కుప్పకూలి ప్రాణాలు కోల్పోయారు. గుండెపోటుతో ఆయన మరణించినట్లు తెలుస్తోంది. పంజాబ్‌లోని ఫిలౌర్ ప్రాంతంలో రాహుల్‌తో యాత్రలో పాల్గొన్న జలంధర్ ఎంపి సంతోఖ్‌సింగ్ ఉన్నట్టుండి కుప్పకూలి పోయారు. దాంతో, వెంటనే ఆయణ్ని లూధియానాలోని ఆస్పత్రికి తరలించారు. అయితే, ఆయన అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఎంపి మరణవార్త వినగానే రాహుల్ యాత్రను నిలిపివేసి హుటాహుటిన ఆస్పత్రికి తరలివెళ్లారు. సంతోఖ్‌సింగ్ 1946 జూన్ 18న జలంధర్‌లోని ధలివాల్‌లో జన్మించారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో జలంధర్ స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు. ఆయన మరణంపై రాహుల్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.' సంతోఖ్ మరణం దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆయన ఎంతో కష్టపడి పని చేసే నాయకుడు. కాంగ్రెస్ కుటుంబానికి బలమైన వ్యక్తి. యూత్ కాంగ్రెస్ నుంచి పార్లమెంట్ సభ్యుని వరకు తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారు. ఈ శోక సమయంలో ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా అని రాహుల్ ట్వీట్ చేశారు. యాత్రలో సంతోఖ్‌తో కలిసి నడిచిన ఫోటోలను షేర్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, పంజాబ్ సిఎం భగవంత్ మాన్, పంజాబ్ మాజీ సిఎం కెప్టెన్ అమరీందర్‌సింగ్ కూడా సంతోఖ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.



# రాష్ట్రంలో సైకో పాలన వేస్ట్ సైకిల్ పరిపాలన బెస్ట్

## సిఎం జగన్ పాలనపై టిడిపి నాయకులు రఘురామ్, రాజగోపాల్ ధ్వజం



జిఓ నెం.1 ప్రతులను భోగిమంటల్లో దగ్ధంచేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టిడిపి నాయకులు.

**జగ్గయ్యపేట, జనవరి 14, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో సైకో పరిపాలన కొనసాగుతోందని, రోజురోజుకు పతనమవుతున్న రాష్ట్ర పరిస్థితులను, కూలిపోతున్న వ్యవస్థలను చక్కదిద్దాలంటే చంద్రబాబునాయుడు నాయకత్వంలో సైకిల్ పరిపాలన అనివార్యమని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో శనివారం బంగారం కొట్ల వద్ద నిర్వహించిన భోగి పండుగలో పాల్గొన్న నాయకులు జిఓ నెం.1 ప్రతులను భోగిమంటల్లో దగ్ధంచేశారు. బ్రిటీష్‌వారి కాలం నాటి చట్టాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష పార్టీలను ప్రజల వద్దకు వెళ్ళనీయకుండా జిఓను విడుదల చేయటం ఘోర తప్పిదమన్నారు. గాడితప్పిన రాష్ట్ర పరిస్థితులను తిరిగి గాడిలో నిలపాలంటే అపార అనుభవం కలిగివున్న చంద్రబాబు వల్లనే సాధ్యమవుతుందన్నారు. అందుకు ప్రజలు ఆశీస్సులివ్వాలని కోరారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని నందిగామ మండలం రుద్రవరం గ్రామంలో శనివారం ఎన్‌టిఆర్ విగ్రహాన్ని గ్రామ ప్రజలు, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మాజీమంత్రి రఘురామ్, మాజీ ఎంఎల్‌ఏ రాజగోపాల్ చేతుల మీదుగా రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ 2023 సంవత్సరం చరిత్ర సృష్టించబోతుందని, ఎన్టీఆర్ శత జయంతి వేడుకలతో ప్రారంభమై రాష్టానికి మంచి రోజులు వచ్చే దిశగా తెలుగుదేశం పార్టీ ప్రయాణం జరుగుతుందని అన్నారు. కాగా ఈకార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం చినబాబు, గింజుపల్లి రమేష్, కానూరి కిషోర్, కర్రి చిన్నా, కళ్యాణం మురళి, బిసి మహిళా సంఘం జిల్లా నాయకురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టె నాగరాజు, నకిరికంటి వెంకట్, సంగెపు బుజ్జిబాబు, సామినేని మనోహర్, కర్ల జోజి, మెడక కోటేశ్వరరావు, మారేపల్లి శౌరి, మీసాల బాబ్జి, మల్లెల కొండ, షేక్ మదార్, మారేపల్లి బాషా, షేక్ అన్వర్, పున్నా ఉపేంద్ర, వీరంకి వీరస్వామి, తోట నాగమల్లేశ్వరరావు, మెన్న కళావతి, సజ్జ అజయ్, వేజెండ్ల వెంకటేశ్వరరావు, మండవ శ్రీనివాసరావు, కె వెంకటేశ్వరరావు, గింజుపల్లి శ్రీనివాసరావు, కొంకమపాక వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీర పౌరుషం కుత్తుక తెగినా ఆగని పోరాటం



**జగ్గయ్యపేట, జనవరి 14, ప్రభాతవార్త :** ప్రకృతిలో పౌరుషానికి ముందుగా కోడి పుంజులనే చెప్తుంటారు. కోడి పుంజులు, గొర్రె పొటేళ్ళు, కుక్కలు, పశువులు ఎప్పుడైనా ఎదురుపడితే పౌరుషాన్ని ప్రదర్శించటం మనం చూస్తుంటాం. కాని తొలి చూపు నుండే పౌరుషంతో ఒకదాన్ని ఒకటి చంపేయాలన్నంత కసితో తలపడుతుండటంలో కోడిపుంజుల సహజ గుణం. వాటికున్న స్వభావసిద్ధమైన ఈగుణం మనుషులకు సరదాగా, వినోదంగా, డబ్బు సంపాదన మార్గంగా పరిణమించింది. అవి ప్రాణాలతో చెలగాటమాడుతుంటే జనం పందాలు కాయటం, వాటి పోరాటాన్ని వినోదంగా చూడటం హింసాత్మక క్రీడలు తగవనే ఇంగితజ్ఞానం లేకుండా ప్రవర్తించటం నేటి సమాజంలో ఎక్కువశాతం మందికి బలహీనతగా మారింది. ఈక్రమంలో సంక్రాంతి సందర్భంగా శనివారం ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో కత్తులతో రంగంలోకి దించిన రెండు కోడిపుంజుల సమరంలో ఒకటి హృదయవిదారకంగా నేలకొరిగింది. రెండో దానికి కూడా కత్తిగాయాలు తగిలినా అవి ప్రాణం తీసేంతగా లేకపోవటంతో కోడిపుంజు ఆసామి సంబరపడ్డాడు. పందెం గెలిచిన వారు ఉద్వేగంతో చిందులు వేస్తుండగా, ఓడిన వారు పుంజు సరిగా తిరిగి సమాధానం చెప్పలేకపోయిందంటూ పెదవులు చప్పరిస్తూ మరోక పోటీకి బెట్టింగ్ కాసేందుకు సిద్ధమయ్యారు. ఇది కోడిపందాల శిబిరాల్లో జరిగిన తంతు, కొనసాగుతున్న బహిరంగ జీవహింస.! ధాన్యం ఇళ్ళకు చేరి రైతులు ఆనందంగా గడిపేవేళ, ప్రకృతిపరమైన శోభకు, పాడిపంటల పశుసంపదను ఆరాధించే ప్రాచీన సంస్కృతి ఔన్నత్యానికి ప్రతీకగా జరుపుకునే సంక్రాంతి సంబరాలు కరోనా ప్రమాద ఘంటికలు మోగిస్తున్న వేళ ఎలాంటి భయాలకు తావులేని రీతిలో స్వేచ్ఛాయుతంగా ప్రభుత్వ యంత్రాంగ సహకారంతో కొనసాగుతున్నాయి. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణం, జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల పరిధిలో కోడిపందాలు, అనుసంధాన జూదాలు యువతను ఉర్రూతలూగిస్తున్నాయి. పలు గ్రామాల్లో శనివారం ఉదయం నుండి కోడి పందాలు, కాయ్ రాజా కాయ్ జూదాలు జోరుగా ప్రారంభమయ్యాయి. గ్రామాల శివార్లలో పొలాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి బెట్టింగ్స్ బృందాలు విజృంభించాయి. తొలుత పోలీసులు కఠినవైఖరితో హెచ్చరికలు చేశారు. బైండోవర్ నమోదుచేశారు. చదునుచేసివున్న పందాల శిబిరాలను దున్నించారు. అయినా కత్తివేటుకు నేరకొరుగుతున్న పుంజుల రక్తం శిబిరాల్లోని సందర్శకుల కేరింతలకు దారితీస్తూ పందెంలో గెలిచిన వారి ఆనందోత్సాహాలు, ఓడిన వారి మౌన ముద్రలతో వాతావరణమంతా ఉద్వేగభరితంగా మారిపోతున్న సంఘటనలు నిశిత సందర్శకుల హృదయాలను ద్రవింపజేస్తున్నాయి. ఒకపక్క కోడి పందాలు జరుగుతుండగా మరోపక్క పేకాటలు, మూడు ముక్కల జూదాలు, మద్యం అమ్మకాలతో చట్టం అపహాస్యం పాలైపోతోంది. ముందురోజు జరిపిన పోలీసుల మెరుపుదాడులు తదనంతరం వారి అశక్తతను చాటుతూ వ్యవస్థలోని లోపాలను కళ్ళముందు సాక్షాత్కరింపజేస్తున్నాయి. ట్రాక్టర్లతో దున్నిన బరి భూములు తిరిగి నోరులేని జీవుల రక్తాన్ని ఇంకింపజేసుకునే శ్మశానాల్లా రూపాంతరం చెందాయి. పోలీసులు ఎంత జాగ్రత్త వహించినా తుదకు ఔత్సాహికుల మనోరథమే నెరవేరుతుండటం ప్రజాస్వామ్య వ్యవస్థలో చర్విత చరణమే అవుతోంది.

ఏప్రభుత్వంలోనైనా ఇది సహజంగా జరుగుతుండే తంతుగా మారింది. కోర్టు ఉత్తర్వులు, జిల్లా ఉన్నతాధికారులు జారీచేసివున్న ఆదేశాలతో పోలీస్‌శాఖ తమ విధ్యుధర్మాలను నిర్వర్తిసుండటం, పరిపాలకుల మౌఖిక సూచనలతో సంప్రదాయ క్రీడలకు అవకాశం ఇవ్వాలనే ఔన్నత్యంతో మూడు రోజులపాటు పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించటం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగే ప్రహసనమే అనేది బహిరంగ రహస్యంగా ప్రతీసారి రుజువవుతూనేవుంది మరి !

# రోడ్లను సైతం బ్లాక్ చేసి కోడిపందాలు ఆడిస్తున్నారు: అచ్చెన్నాయుడు

**మంగళగిరి, జనవరి 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధికారపార్టీ నేతలు యధేచ్ఛగా కోడిపందేలు, జూదం ఆడిస్తూ వేలాది కుటుంబాలను రోడ్డునపడేస్తున్నారు. పండగపూట నిబంధనలకు విరుద్ధంగా కోడిపందేలు, జూదకేంద్రాలను నిర్వహిస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అధికార పార్టీనేతలు శాసనసభ్యులు, మంత్రులు ఆధ్వర్యంలో నే పెద్దఎత్తున జూద కేంద్రాలను నిర్వహించడం దేనికి సంకేతం? అని ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నడిరోడ్లపై టెంట్లు వేసి, రోడ్లను బ్లాక్‌చేసి కోడిపందాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో జూదం లాంటి క్రీడలను జరగనివ్వమంటూ భీషణ ప్రతిజ్ఞలు చేసిన జగన్‌రెడ్డి, ఆయన ప్రభుత్వం రెండేళ్ళక్రితం జూదనిరోధక చట్టంపేరుతో తీసుకొచ్చిన బిల్లు ఏమైందో చెపా ్పలి? ఓట్లేసిన ప్రజల యోగక్షేమాలు, రాష్ట్రాభివృద్ధి గురించి పట్టించుకోవడానికి మాత్రం తీరుబడిలేని వైసీపి ఎమ్మెల్యేలు, ఎంపిలు, మంత్రులు ఇటువంటి అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ కోసం మా త్రం రాత్రి పగలనే బేధం లేకుండా సమయాన్ని వెచి ్చస్తున్నారు. అధికార పార్టీ నేతలు బరుల నిర్వహణకు ధరలు నిర్ణయిస్తూ సంక్రాంతి మూడు రోజులపాటు జూదక్రీడలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూసుకుంటున్నారు. ప్రభుత్వం పోలీసులు ఏం చేస్తున్నారు? రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా...పోలీసులు ఇకనైనా స్పందించాలన్నారు.

## స్కూల్ ఫీజు కట్టనందుకు పరీక్షలకు

# అనుమతించని ప్రిన్సిపాల్‌పై కేసు నమోదు

**ముంబయి, జనవరి 14:** ఫీజు చెల్లించలేదనే కారణంతో రెండో తరగతి విద్యార్థినిని పరీక్షకు అనుమతించనందుకు ఓ స్కూల్ ప్రిన్సిపల్‌తోపాటు క్లాస్ టీచర్‌పై కేసు నమోదైంది. ఈ ఘటన ముంబయిలోని దాదర్‌లో జరిగింది. దాదర్‌లోని శ్రద్ధాశ్రమ్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో ఎనిమిదేళ్ల బాలిక రెండో తరగతి చదువుతోంది. ఆ చిన్నారి తల్లిదండ్రులు స్కూల్ ఫీజు చెల్లించలేదు. ఆ కారణంతో ఇటీవల జరిగిన యూనిట్ పరీక్షలకు పాఠశాల యాజమాన్యం ఆ బాలికను అనుమతించలేదు. దీనిపై ఆ బాలిక తండ్రి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. పరీక్ష సమయంలో తరగతి గదిలో ఇతర చిన్నారులకు దూరంగా తన కూతురిని కూర్చోబెట్టారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పిర్యాదును స్వీకరించిన పోలీసులు జువైనల్ జస్టిస్ యాక్ట్ కింద స్కూల్ ప్రిన్సిపల్‌తోపాటు క్లాస్ టీచర్‌పై కేసు నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు జరుపుతున్నామని, ఇంకా ఎవరినీ అరెస్ట్ చేయలేదని పోలీసులు తెలిపారు. మరోవైపు ఈ విషయాన్ని చిన్నారి తండ్రి విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారి సూచనతో చిన్నారికి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించినట్లు తెలుస్తోంది.

# అమెరికా దక్షిణ రాష్ట్రాల్లో టోర్నడోల బీభత్సం

## 9మంది మృతి, పలువురికి గాయాలు

**సెల్మా, జనవరి 14:** అమెరికాలోని దక్షిణ రాష్ట్రాలపై టోర్నడోలు విరుచుకు పడ్డాయి. అలబామా, జార్జియా రాష్ట్రాల్లో వీటి ప్రభావం తీవ్రంగా ఉంది. అక్కడ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించాయి. భీకర గాలుల ధాటికి అక్కడి ఇండ్లు, చెట్లు నేల కూలాయి. పలు ప్రమాద ఘటనల్లో కనీసం 9మంది మరణించినట్లు అధికా రులు తెలిపారు. పదుల సంఖ్యలో గాయాల పాలయ్యారు. బాధితుల కోసం సహాయక బృందాలు గాలిస్తున్నాయి. దాంతో, మృతులు, గాయపడినవారి సంఖ్య మరింత పెరిగే అవకాశమున్నది. విద్యుత్ సరఫరా దెబ్బతినడంతో పలుచోట్ల చీకట్లు అలుముకున్నాయి. సెల్మా నగరంపైనా టోర్నడో ప్రభావం అధికంగా ఉంది. ఇక్కడ ఏర్పడ్డ టోర్నడో వల్ల ఓక్ వృక్షాలు నేలకూలాయి. కార్లు బోల్తా పడ్డాయి. పదుల సంఖ్యలో ఇండ్లు నేలకూలాయి. కనీసం 35 టోర్నడోలు ఏర్పడినట్లు పలు రాష్ట్రాల నుంచి సమాచారం అందిందని ఫెడరల్ ఎమర్జెన్సీ ఏజెన్సీ తెలిపింది.

# బడా డ్రగ్స్‌స్మగ్లర్ డిసౌజాపై పిడి అమలు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** గోవాకు చెందిన బడా డ్రగ్స్ స్మగ్లర్ డిసౌజాపై సిటీ పోలీసులు పిడి అమలు చేశారు. దీంతో గోవాకు చెందిన ముగ్గురు బడా డ్ర గ్స్ స్మగ్లర్లపై పిడి అమలయినట్లయ్యింది. గత సెప్టెంబర్ నెలలో ఉస్మానియా యూనివర్శిటీ పోలీసులు డిసౌజాతో పాటు నారాయణ్ బోర్కర్ అనే మరో మాదకద్రవ్యాల స్మగ్లర్‌ను అరెస్టు చేయడం తెలిసిందే. గోవాలో హిల్‌టాప్ అనే రెస్టారెంట్‌ను నడుపుతూ తన రెస్టారెంట్‌కు వచ్చే వారికి మాదకద్రవ్యాలను అందించే డిసౌజా దశాబ్దానికి పైగా పోలీసులకు సవాల్‌గా మారడం తెలిసిందే. దేశవ్యాప్తంగా అనేక నగరాలలో ఇతనికి ఏజెంట్లు వున్నారు. ఆయా నగరాలలో తన ఏజెంట్ల ద్వారా అక్కడి యువత కు మాదక ద్రవ్యాలను సరఫరా చేయడంలో డిసౌజా పేరుగాంచాడు. డిసౌజాకు హైదరాబాద్‌లోనూ వందల సంఖ్యలో ఖాతాదారులు, పదుల సంఖ్యలో ఏజెంట్లు వున్న ట్లు పోలీసులు గుర్తించారు. ఉస్మానియా పోలీసులు అరెస్టు చేసే వరకు డిసౌజా గురించిన వివరాలు పెద్దగా వెలుగు చూడలేదు. డిసౌజాను అరెస్టు చేసేందుకు సిటీ నార్కోటిక్ ఎన్ఫోర్స్ మెంట్ వింగ్ అనేక వ్యయప్రయాసాలకు ఓర్చిందని చెప్పాలి. డిసౌజాతో పాటు అప్పట్లో నారాయణ్ బోర్కర్ అనే మరో స్మగ్లర్ కూడా దొరికిపోయాడు. వీరిద్దరు అప్పటి నుంచి చంచల్‌గూడ జైల్లో వున్నారు. వీరిని అరెస్టు చేసిన తరువాత గోవాకు చెందిన మరో బడా డ్రగ్స్ స్మగ్లర్ ఎడ్విన్‌ను కూడా పోలీసులు స్పెషల్ ఆప రేషన్ నిర్వహించి అరెస్టు చేశారు. డిసౌజా, బోర్కర్, ఎడ్విన్‌లను అరెస్టు చేసిన తరువాత గోవాలో ముగ్గురికి చెందిన మాదకద్రవ్యాల సామ్రాజ్యం నెలకొరిగింది. గోవా లో వీరికి రాజకీయంగా, పోలీసుల పరంగా అండదండలు వుండడంతో ఏళ్ల తరబడి ఆడింది ఆట పాడింది పాటగా సాగింది. వీరి సామ్రాజ్యాన్ని సిటీ నార్కోటిక్ ఎన్ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు నేలకూల్చారు. కాగా డిసౌజా, బోర్కర్‌లను అరెస్టు చేసిన తరువాత వీరికి బెయిలు వచ్చేందుకు జమాల్ జట్టిల్లాంటి న్యాయవాదులు నాం పల్లి కోర్టులో వాదించారు. ఇందులో మొదట బోర్కర్‌కు బెయిలు లభించింది. అయితే ఈలోపే ఇతనిపై పిడి అమలు చేసి ఏడాది పాటు చంచల్‌గూడ జైల్లో నిర్బంధం లో వుండేలా చేయడంలో పోలీసులు విజయం సాధించారు.

# అంబానీ కంటే ఖరీదైన ఇల్లు రేమాండ్‌దే!

## గ్రూప్ చైర్మన్ ఇంటి ఖరీదు అక్షరాలా 6,000 కోట్లు




**ముంబయి, జనవరి 14:** ఇంటి బాల్కనీ నుండి సూర్యోదయం, సూర్యాస్తమయం చూడవచ్చు. కుటుంబసభ్యులు కూడా అద్భుతమైన సముద్రం అందాలను వీక్షించేందుకు వీలుగా ఉంటుంది. దేశంలోని టాప్ 10 అత్యంత ఖరీదైన ఇళ్లలో అనిల్ అంబానీ నివాసం. ముఖేష్ అంబానీకి చెందిన యాంటిలియా అత్యంత ఖరీదైన ఇల్లు. భారత్‌లోని 11 అత్యంత ఖరీదైన ఇళ్లు, వాటి పేర్లు, ప్లానింగ్, ఆర్కిటెక్చర్, సొగసైన ఇంటీరియర్‌లు, ప్రపంచస్థాయి సేవలు, 7 స్టార్ సౌకర్యాలను కలిగి ఉన్నాయి. ఇవి ఆసియాలోని అత్యంత ధనవంతులైన వ్యక్తుల సొంతం. భారత్ 140 మంది బిలియనీర్లను కలిగి ఉన్న దేశంగా ఏర్పడింది. ప్రపంచంలో మూడో అతిపెద్ద బిలియనీర్లను కలిగి ఉన్న దేశంగా గుర్తింపు పొందింది. భారత్‌లోని బిలియనీర్లలో ఒకరైన రిలయన్స్ గ్రూప్ చైర్మన్ ముఖేష్ అంబానీ దేశంలోనే అత్యంత ఖరీదైన ఇంట్లో నివసిస్తున్నారు. అతని సోదరుడు అనిల్ అంబానీ ఇల్లు కూడా అత్యంత ఖరీదైన ఇళ్ల జాబితాలోకే వస్తుంది. కానీ దేశంలోని బిలియనీర్ వ్యాపారవేత్త ఇల్లు అనిల్‌అంబానీ కంటే ఖరీదైనది. దాదాపు రూ.12,000 కోట్ల విలువైన యాం టిలియా తర్వాత భారత్‌లో అత్యంత ఖరీదైన ఇళ్ల జాబితాలో ఇది రెండవస్థానంలో ఉంది. భారత దేశపు ప్రసిద్ధ ఫాబ్రిక్, ఫ్యాషన్ రిటైలర్ అయిన రేమండ్ గ్రూప్ చైర్మన్ గౌతమ్ సింఘానియా జెకె ఇల్లు అనిల్‌అంబానీ ఇంటికంటే ఖరీదైనది. 145మీటర్ల ఎత్తైన ఈ భవనం ముంబైలోని అల్టామౌంట్ రోడ్‌లో ఉంది. అంటే రిలయన్స్ చైర్మన్ ముఖేష్ అంబానీకి చెందిన యాంటిలియా ఉన్న ప్రాంతంలోనే ఉంది. గౌతమ్ సింఘానియా జెకె హౌస్ 30 అంతస్తుల భవనం. నివేదికల ప్రకారం ఇది భారత్‌లో రెండో ఎత్తైన ప్రైవేట్ భవనం. దీని ప్రతి అంతస్తు చాలా విలాసవంతమైనది. ఈ భవనంలో రెండు స్విమ్మింగ్‌పూల్స్, హెలిప్యాడ్స్, స్పా, జిమ్, అనేక ఇతర వినోద సాధనాలు కూడా ఉన్నాయి. ఈ భవనంలో ఖరీదైన కార్లను పార్క్ చేసేందుకు అయిదు అంతస్తులు ఉన్నాయి. ముంబైలోని పోష్ ఏరియాలో ఉన్న ఈ ఆకాశహర్మ్యం విలువ దాదాపు రూ.6,000 కోట్లు. దీనిపై అంతస్తులు వేర్వేరు నివాస రంగాలుగా విభజించబడ్డాయి. దాంతో వారి కుటుంబంలోని ప్రతి సభ్యుడు వారి పర్సనల్ లైఫ్‌ని ఎంజాయ్ చేసేలా ఉంది. ఇది కాకుండా ప్రతి అంతస్తులో పచ్చని తోటలు పూల మొక్కల కోసం ప్రత్యేక స్థానాన్ని కేటాయించారు. ఇది ప్రతి అంతస్తును అందంగా ఆకర్షణీయంగా మార్చేస్తుంది. అనిల్‌అంబానీ నివాసం దీని వెనుకే ఉంది. అనిల్‌అంబానీ ఇల్లు కూడా ప్యాలెస్ కంటే తక్కువేమీ కాదు. ధరలోను, ఎత్తులోనూ గౌతమ్ సింఘానియా ఇంటి తర్వాతే. పాలిహిల్ ప్రాంతంలోని నర్గీస్‌దత్ రోడ్‌లోని అనిల్ అంబానీ ఇల్లు, 17 అంతస్తుల విలాసవంతమైన భవనం. జెకె హౌస్‌కంటే రూ.1,000 కోట్లు తక్కువగా అంచనా వేస్తున్నారు. దాదాపు రూ.5,000 కోట్ల విలువైన భవనం. ఇందులో అనిల్‌అంబానీ తన భార్య టీనాఅంబానీ, ఇద్దరు కుమారులు జై అన్మోల్ అంబానీ, జైఅన్షుల్ అంబానీలతో నివసిస్తున్నారు. అనిల్‌అంబానీ కుటుంబానికి చెందిన ఈ ఇల్లు 16,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో 70 మీటర్లఎత్తులో ఉంది. జిమ్, స్పా, స్విమ్మింగ్ ఫూల్, ఇతర 7స్టార్ సౌకర్యాలు ఈ భవనంలో ఉన్నాయి. అంబానీ కార్ల సేకరణను ప్రదర్శించడానికి పెద్ద లాంజ్ ఏరియా ఉంది. ఇంటి బాల్కనీ నుండి సూర్యోదయం, సూర్యాస్తమయం చూడవచ్చు. కుటుంబసభ్యులు కూడా అద్భుతమైన సముద్రం అందాలను వీక్షించేందుకు వీలుగా ఉంటుంది. దేశంలోని టాప్ 10 అత్యంత ఖరీదైన ఇళ్లలో అనిల్‌అంబానీ నివాసం మూడో స్థానంలో ఉంది.

# శబరిమలలో మకర జ్యోతి దర్శనం

## పులకించిన అయ్యప్ప భక్తులు

**శబరిమల, జనవరి 14:** హరిహర క్షేత్రం శబరిమల 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ మార్మోగింది. మకర సంక్రాంతి సందర్భంగా జ్యోతి దర్శనంతో లక్షలాది భక్తులు పులకించిపోయారు. భక్తుల సుదీర్ఘ దీక్ష, నిరీక్షణకు తెరతీస్తూ శబరిమల ఆలయానికి ఈశాన్యదిశలో పొన్నాంబలంమేడు పర్వతశ్రేణుల నుంచి వెలుగులీనుతూ జ్యోతి దర్శనమిచ్చింది. దాంతో, భక్తులు పరవశించి పోయి స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణుఘోషలు పెట్టగా శబరిగిరులు ప్రతిధ్వనించాయి. జ్యోతి దర్శనానికి ముందు పందాళం నుంచి తీసుకువచ్చిన తిరువాభరణాలను ప్రధాన అర్చకులు స్వామివారికి అలంకరించారు. అనంతరం మూలమూర్తికి హారతి ఇచ్చారు. ఆ వెంటనే క్షణాల్లో చీకట్లను చీలుస్తూ పొన్నాంబలంమేడు పర్వత శిఖరాల్లో జ్యోతి దర్శనమిచ్చింది. జ్యోతి రూపంలో అయ్యప్ప దర్శనమిస్తారని భక్తుల విశ్వాసం. మకరజ్యోతి దర్శనం కోసం లక్షలాదిగా అయ్యప్ప భక్తులు తరలివచ్చారు. ఇరుముడులతో వచ్చిన అయ్యప్ప భక్తులు జ్యోతిని వీక్షించేందుకు వీలుగా పంబ, పులిమేడ్, నీలికల్ ప్రాంతాల్లో ఏర్పాట్లు చేశారు. మకర సంక్రాంతి రోజున జ్యోతిని దర్శించుకుంటే సాక్షాత్తూ అయ్యప్పస్వామిని చూసినట్లేనని భక్తులు భావిస్తారు. అందుకే జ్యోతి దర్శనం రోజున భక్తులు పెద్ద సంఖ్యలో శబరిమలకు చేరుకుంటారు. ఈసారి కరోనా భయం లేకపోవడంతో జ్యోతి దర్శనం కోసం తెలుగు రాష్ట్రాలు సహా దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు శబరిమలకు తరలివచ్చారు. దాంతో, లక్షలాది అయ్యప్ప భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. కాంతమాల కొండలపై దేవతలు, రుషులు కలిసి భగవంతునికి హారతి ఇస్తారని భక్తుల విశ్వాసం. మకర సంక్రాంతి పర్వదినాన జ్యోతి రూపంలో సాక్షాత్తూ అయ్యప్పస్వామే దర్శనం ఇస్తారని భక్తులు నమ్ముతారు. మకర సంక్రాంతి రోజున పొన్నాంబలంమేడు పర్వత శ్రేణుల నుంచి జ్యోతి దర్శనమవుతుంది. శబరిమలకు ఈశాన్య దిశలో నాలుగు కిలోమీటర్ల దూరంలో ఈ కొండలున్నాయి. ఈ కొండల మధ్యే అయ్యప్పస్వామి కొలువై ఉన్నాడని భక్తులు విశ్వసిస్తారు.

## దివ్యాంగుడిని వీపుపై మోసుకుని

# కోర్టుకు తెచ్చిన లాయర్

**కొట్టాయం, జనవరి 14:** దివ్యాంగుడయిన తన క్లయింటును వీపుపై మోసుకూంటూ ఒక న్యాయవాది కోర్టుకు తీసుకువచ్చి తన ఉదారతను చాటుకున్నాడు. కేరళకు చెందిన న్యాయవాది రయిన్ కెఆర్ మానవత్వానికి ప్రతిబింబంలా నిలిచారు. పోలి యో సోకి అవిటివాడయిన తన క్లయింటును ఆయన తన వీపు పై మోసుకుంటూ కోర్టుకు తీసుకువచ్చి అందరిదృష్టిలో పడ్డాడు. 40 ఏళ్ల రయిన్ కెఆర్‌కొట్టాయం కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్‌చేస్తున్నారు. సజీవన్ అనే 60 ఏళ్ల దివ్యాంగుడి కేసును ఆయన వాదిస్తున్నారు. అది ఒక సివిల్‌కేసు. ఈనెల 7న కేసు విచారణ కొట్టాయం కోర్టులోజరిగింది. విచారణకోసం సజీవన్ తన మూడుచక్రాల స్కూటర్‌పై కోర్టువద్దకు వచ్చాడు. కోర్టుహాలు మొదటి అంతస్తులో ఉండటంతో ఆయన పైకి ఎక్కలేకపోయారు. దాంతో న్యాయవాది రెయిన్ సజీవన్‌ను తన వీపుపై మోసుకుంటూ మెట్లమీదుగా మొదటి అంతస్తులోని కోర్టుహాలుకు తీసుకువచ్చారు. ఇతర న్యాయవాదులుసైతం రెయిన్‌చర్యను మనస్ఫూర్తిగా అభినందించారు.


# మకర వేడుకల్లో తొక్కిసలాట

## ఒకరి మృతి.. 20 మందికి గాయాలు, నలుగురి పరిస్థితి విషమం



**కటక్, జనవరి 14:** ఒడిశాలోని కటక్‌జిల్లాలోవనివారం జరిగిన మకర వేడుకల్లో జరిగిన తొక్కిసలాటకు ఒకరు చనిపోగా 20 మంది గాయాలపాలయ్యారు. వీరిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. బాదంబా గోపీనాథ్‌పూర్ టిబ్రిడ్జి వద్ద భారీ సంఖ్యలోజనం గుమి కూడారు. మకరమేళా సందర్భంగా భారీ ఎత్తున జనం దూసుకుని తోసుకుని వచ్చినట్లు పోలీసులు తెలిపారు. బాదంబా నరసింగ్‌పూర్‌ఎమ్మెల్యే మాజీ మంత్రి దేబిప్రసాద్ మిశ్రా మాట్లాడుతూ ఒక మహిళ 45 యేళ్ల అంజనా స్వైయిన్ ఈ తొక్కిసలాటలో చనిపోయింది. చమరో నలుగురు తీవ్ర గాయాలపాలయితే వారిని కటక్‌లోని ఎస్‌సిబి వైద్యకళాశాల ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మిశ్రా మాట్లాడుతూ ఇతరులను బదంబాలోని కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో చేర్చారు. భక్తులు ఒక్కసారిగా తోసుకు రావడంతో ఈసంఘటన జరిగిందని, మహిళలు, చిన్నపిల్లలు శనివారం మధ్యాహ్నం మకర పండుగకోసం వివిధప్రాంతాల నుంచి వచ్చినట్లు తెలిపారు. దేవుడు సింగనాథ్‌కు ప్రార్థనలు నిర్వహించుకునేందుకు భక్తులు విశేషసంఖ్యలో వచ్చారని పోలీసులు తెలిపారు. కటక్, ఖుర్దా, పూరి, అంగుల్, ఢెంకనాల్, బౌద్, నయాగర్ జిల్లాలకు చెందిన భక్తులు అత్యధికసంఖ్యలో ఇక్కడకు వచ్చినట్లు సబ్‌కలెక్టర్‌తెలిపారు.

# గూఢచర్యం ఆరోపణలపై అత్యున్నత మిలటరీ అధికారి ఉరితీత



**టెహ్రాన్, జనవరి 14:** ఇరాన్‌లో గూఢచర్యం కార్యకలాపాలకు పాల్ప డుతూ విద్రోహ చర్యలతో దేశభద్రతకు ముప్పుతెస్తున్నాడన్న అభియోగాలపై రక్షణమంత్రికి అత్యంత సన్నిహితుడైన ఆలిరెజా అక్బారీని ఇరాన్‌ప్రభుత్వం ఉరితీసింది. యుకె నిఘా వ్యవస్థకోసం అక్బారి దేశంలో గూఢచర్యంచేస్తూ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడినట్లు న్యాయవ్యవస్థ ఒక ప్రకటనజారీచేసింది. అయితే అక్బారిని అవినీతికి పాల్పడినట్లు పేర్కొంటూనే దేశ అంతర్గత, బాహ్య భద్రతను విదేశాలకు చేరవేస్తున్నాడని జ్యుడిషియల్ న్యూస్ ఏజెన్సీ మిజాన్ ఆన్‌లైన్ కథనం ప్రచురించింది. బ్రిటిష్ గూఢచర్య సేవలసంస్థ ఈకేసును కొట్టివేసింది. బ్రిటన్ ఈ ఆరోపణలపై టెహ్రాన్‌ను నిలదీసింది. ఈ ఉరిశిక్ష రాజకీయంగాప్రేరేపించిన శిక్షగా బ్రిటన్ విదేశాంగమంత్రి జేమ్స్ క్లవర్లీ వెల్లడించారు. 61 ఏళ్ల అక్బారి దేశంలోని రక్షణరంగ వ్యవస్థల్లో అత్యున్నతస్థాయిలోపనిచేసారు. రక్షణరంగ ఉపమంత్రిగా విదేశీ వ్యవహారాలుచూసేవారు. సుప్రీంనేషనల్ భద్రతా మండలిలో ఉన్నతస్థాయిలో పనిచేసారు. నేవి కమాండర్‌కు సలహాదారుగా కూడాపనిచేసారు. బ్రిటన్‌లోని అత్యంత కీలక గూఢచర్యసంస్థ ఎం16కు ఆయన ప్రతినిధిగా ఇరాన్‌లోపనిచేసాడని, ఫలితంగా అండన్‌లో ఖరీదైన ఇళ్లు, సొమ్ము ఆయనకు అందుతున్నట్లు ఇరాన్ ఆభియోగాలునమోదుచేసింది. ఇదేసంస్థ గత ఏడాది డిసెంబరులో కూడా ఇజ్రాయిలీ ఇంటెలి జెన్స్‌కు పనిచేస్తున్నారని నలుగురిని ఉరితీసింది. 2019:20 మధ్య కాలంలోనే అక్బారిని అరెస్టుచేసి దశలవారీగా విచారణనిర్వహించినట్లు తేలింది. దర్యాప్తులో అక్బారిని అనేక రకాలుగా వేధించారని, భౌతికంగా మానసికంగా వేధింపు లకు గురిచేసినట్లు మానవహక్కులసంఘాలు ఆరోపించాయి. అయితే ఇరాన్‌ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోలేదు. అక్బా రిని ఉరితీసారన్న సమాచారాన్ని కూడా ధృవీకరించలేదు.

# తెలంగాణ ఆచరిస్తే.. దేశం అనుసరిస్తుంది!

## బిఆర్ఎస్ సన్నాహక సమావేశంలో మంత్రి హరీశ్‌రావు

## ఇల్లెందు నియోజకవర్గం నుంచి 50వేల మంది జన సమీకరణ

## పండుగను వదిలి పనిచేస్తున్నాం.. బహిరంగ సభ పండుగలా ఉండాలి

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఎనిమిదేళ్ల క్రితం ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం పలు పథకాలు తీసుకొచ్చి ఆచరిస్తుంటే.. ఆ పథకాలకే పేర్లు మార్చి దేశంలోని పలు రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం సమీపంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెల సమీపంలోని ఎస్‌ఎస్ గార్డెన్స్‌లో శనివారం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నిజయోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ నెల 18న ఖమ్మంలో జరిగే భారత్ రాష్ట్ర సమితి ఆవిర్భావ సభకు జన సమీకరణ కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఉద్యమకారులతో పుట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి ఇప్పుడు జాతీయ పార్టీగా ఆవిర్భవించిందన్నారు. రాష్ట్రం కాకుండా జాతీయ స్థాయిలో మనమే కీలక భూమిక పోషించే పరిస్థితి ఇప్పుడు ఏర్పడిందన్నారు. కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ లాంటి అద్భుత పథకాలను ఇప్పుడు దేశంలో పేర్లు మార్చి వాటిని అనుసరిస్తున్నారని తెలిపారు. చెప్పింది చేశాం. అన్ని సకాలంలో ఇచ్చామన్నారు. ఖమ్మంలో జరగబోయేది గొప్ప బహిరంగ సభ అని సంక్రాంతి పండుగ, వ్యవసాయ పనులు, క్రికెట్ మ్యాచ్‌లు ఉన్నా వాటిని వదిలి అందరం పార్టీ కోసం పని చేస్తున్నామన్నారు. 18న జరిగేది నిజమైన పండుగని అన్నారు. ఇల్లెందు ఎమ్మెల్యే 50 వేల మందికి తక్కువ లేకుండా జనసమీకరణ చేసుకోవాలని, ఎక్కువ ఉన్నా పర్వాలేదని, తక్కువ ఉండొద్దన్నారు. మన సత్తా, బలం, బలగం, ఢిల్లీదాక చాటి చెప్పాలన్నారు. పార్టీ తల్లిలాంటిదని, ఒకరిద్దరు పార్టీలో ఉంటూ పార్టీ నష్టం చేయాలని చూస్తే తల్లికి ద్రోహం చేసినట్టేనని హరీష్‌రావు అన్నారు. నాయకుడు లక్ష్యానికి పనిచేయాలని, పార్టీ ఇచ్చిన పని చేసినప్పుడే నాయకుని లక్షణాలు కనిపిస్తాయన్నారు. కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదని, డిపాజిట్ కూడా రాదని, ఎవరైనా బీజేపీ గురించి ఆలోచిస్తే నట్టేట మునుగుతారని అన్నారు. బొగ్గు బావుల అమ్మకానికి పెట్టిన బీజేపీకి మద్దతిస్తారా అని ప్రశ్నించారు. రాంగుండంలో ప్రధాని చెప్పిన తార్వత నాలగు గనులను అమ్ముకున్నారని విమర్శించారు. రైళ్లు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ సంస్థలు, ఎల్ఐసీ లాంటివి కూడా ప్రవేటు పరం చేస్తున్నారని తెలిపారు. సింగరేని బచావో.. బీజేపీ హటావో నినాదంతో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బీజేపీలోకి పోతామంటే ఆత్మహత్య చేసుకోవడమేనని స్పష్టం చేశారు. సీపీఐ, సీపీఎంలు కలిసి వస్తున్నాయని వారితో కలిసి రాష్ట్రంలో అన్ని స్థానాలు గెలవచ్చని తెలిపారు. బహిరంగ సభకు వచ్చే నాయకులు ఎవరూ కార్లలో రావొద్దని, కార్యకర్తలతో వారి వచ్చే వాహనాల్లోనే రావాలని సూచించారు. ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేసి కావలసినన్ని నిధులు మంజూరీ చేయనున్నట్లు ప్రకటించారు.

**బొగ్గుట్ట బంగారు గుట్టగా తయారైంది : పువ్వాడ**

బొగ్గుట్ట ఎనిమిదేళ్ల కాలంలో బంగారు గుట్టగా తయారైందని, దానికి కారకులు కేసీఆరేనని రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మున్సిపాలిటీకి రూ.25 కోట్లు, నియోజకవర్గంలోని 138 పంచాయతీలకు ఒక్కొక్క దానికి రూ.10 లక్షలు ముఖ్యమంత్రి అదనపు నిధులు మంజూరీ చేశారని గుర్తు చేశారు. మీ ఎమ్మెల్యే పట్టుపట్టి నిధులు తీసుకొస్తున్నారని, కొందరు పార్టీ అవకాశం ఇస్తే తల్లిలాంటి పార్టీకి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఉద్యమ స్ఫూర్తితో 2023లో చరిత్ర సృష్టించబోతున్నామని అన్నారు. బహిరంగ సభ ఒక గుర్తింపుగా మిగిలిపోవాలని ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాలన్నారు. బయటి పార్టీ నాయకులు, కార్యకర్తలు అవసరం లేదని, మన పార్టీ వారే ఎక్కువ అవుతారన్నారు.

**ప్రజా అవసరాలు తీర్చగల నాయకత్వం కావాలి : తుమ్మల**

దేశంలో అనేక రాజకీయ పరిణామాలు ఏర్పడుతు న్నాయని, ప్రజల అవసరాలు తీర్చగల నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. దేశ రాజకీయ చరిత్ర మలుపు తిప్పే పరిస్థితి వస్తుందని అన్నారు. దేశ ప్రజలు మనవైపే చూస్తున్నారని తుమ్మల



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

తెలిపారు. ఇల్లెందు అభివృద్ధికి ఎంతో చేశామని, అనుగుణంగా ప్రజాస్పందన చూడాలన్నారు. అధినేతకు అండగా పనిచేయాలని తుమ్మల అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అధ్యక్షత వహించగా, ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధు, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మహబూబాబాద్ జెడ్పీ ఛైర్మన్ ఆంగోత్ బింధు, రాయల శేషగిరిరావు, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా, ఇల్లెందు మున్సిపాలిటీ, టేకులపల్లి, ఇల్లెందు మండలం, బయ్యారం, గార్ల, కామేపల్లి మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, జెడ్పీటీసీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సోషల్ మీడియా సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భోగి అంటే కొత్త ఆలోచనలకు నాంది

### సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** పాత ఆలోచనలు భోగి మంటల్లో వేసి.. కొత్త ఆలోచనలకు నాంది పలకడం ఈ పండుగ ఉద్దేశమని, మనలోని ప్రతికూలతలను విడిచిపెట్టి నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్దామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరం ఘనంగా జరుపుకుంటామని.. హైదరాబాద్‌లో కూడా సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని తెలిపారు. శనివారం కెబిఆర్ పార్కు వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్సీ కవిత సంప్రదాయంగా భోగి కార్యక్రమంలో పాల్గొని అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ జాగృతి నుంచి భారత్ జాగృతిగా రూపాంతరం చెందాక మొదటి సంక్రాంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పల్లె వాతావరణాన్ని నగరానికి తీసుకొచ్చిన హైదరాబాద్ జాగృతి వారిని అభినందించారు. ఈ సందర్భంగా హరిదాసులు, ఇతర కళాకారులను కవిత సత్కరించారు. ఈ కార్యక్రమంలో హరిదాసులు, గంగిరెద్దులు తదితర కళారూపాలతోపాటు సంక్రాంతి పండుగ విశిష్టతను చాటిచెప్పే పలు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు -1

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు బాగా తగ్గాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో ఒక్క పాజిటివ్ కేసు మాత్రమే నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,449పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3527 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,35,966 మందికి కరోనా పరీక్షలు నిర్వ హించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,293మంది కోలుకోగా (99.51శాతం) శనివారం ముగ్గురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 45కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ఒక్క కరోనా పాజిటీవ్ కేసు నమోదైంది.

## యాసంగిలో ఇప్పటికే రెట్టింపైన సాగు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** ప్రస్తుత యాసంగి సీజనకు సంబంధించి సాధారణ సాగు విస్తీర్ణం 47.85 లక్షల ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 28.56 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. గత ఏడాది ఇదే సమయానికి సాగైన పంట విస్తీర్ణంతో పోలిస్తే ఈసారి రెట్టింపు కావడం విశేషం. గత ఏడాది ఇప్పటికి అన్ని పంటలూ కలిపి కేవలం 14.81 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగైంది. సీజను ప్రారంభంలో అకాల వర్షాలు, వానాకాలం పంటల దిగుబడులకు సంబంధించిన కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించడం వంటి కారణాలతో యాసంగి సీజను ప్రారంభమైనప్పటి నుండి గత రెండు వారాల వరకూ నెమ్మదించగా, తదుపరి వేగం పుంజుకొంది.

## చైనా మాంజా గొంతుకు తగిలి చిన్నారికి తీవ్రగాయం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జనవరి 14, ప్రభాతవార్త:** ద్విచక్రవాహనంపై ఓ వ్యక్తి తన కూతురు కీర్తి(6)తో కలిసి వెళుతుండగా చైనా మాంజా ఆమె గొంతుకు తగిలి తీవ్రంగా గాయపడింది. ఈ ఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ మధుసూదన్ తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం కమలానగర్‌కు చెందిన వినయ్‌కుమార్ కూతురుతో కలసి నాగోల్ బ్రిడ్జిపై నుండి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో బ్రిడ్జిపైన విద్యుత్ స్తంభానికి తట్టుకొని ఉన్న పతంగి మాంజా (దారం) బాలిక కీర్తి గొంతుకు బలంగా తగిలింది. ఈ క్రమంలో కీర్తి గొంతు కోసుకుపోయింది. తీవ్ర గాయాలపాలైన ఆ బాలికను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రి ప్రథమ చికిత్స చేయించి తర్వాత మెరుగైన చికిత్స నిమిత్తం రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రికి తరలించారు. కీర్తికి ఎలాంటి ప్రాణా పాయం లేదని ప్రస్తుతం ఐసీయూలో ఉందని వైద్యులు తెలిపారు. వినయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అందని ఫీజురీయింబర్స్‌మెంట్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలో స్కాలర్‌షిప్‌లు, ఫీ రీయింబర్స్‌మెంట్ సొమ్ము అందక సంక్షేమ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూడేళ్లుగా సంక్షేమ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో 5 వేల కోట్ల రూపాయలకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. దీంతో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇబిసి మైనార్టీ విద్యార్థుల చదువులు ముందుకు సాగడం లేదు. సంక్షేమ విద్యార్థులకు సంబంధించి గత రెండేళ్లకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల నిమిత్తం 2,900 కోట్ల రూపాయల మేర బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు సంక్షేమ శాఖలకు చెందిన అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. వీటితో పాటు, ఈ ప్రసుత్త 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంత వరకూ ఒక్క పైసా కూడా విడుదల కాలేదు. 2020-21 నుండి ఇప్పటి వరకూ ఈ బకాయిలు దాదాపు 5 వేల కోట్ల రూపాయలకు పైగా పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. బకాయిలు లేకుండా పూర్తి స్థాయిలో ఫీజులు చెల్లించేందుకు అవసరమైన నిధులను వార్షిక అంచనా బడ్జెట్‌లో కేటాయించకపోవడంతో ప్రతీ ఏటా విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. బడ్జెట్లలో కోత పెడుతుండడంతో ఏటా ఉపకారవేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెరిగి పోతున్నాయి. దీంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై వత్తిళ్లు తెస్తున్నాయి. సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల్లో ప్రత్యేక అభివృద్ధి నిధులు అందుబాటులో ఉండడంతో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు పెద్దగా ఇబ్బంది ఉండడం లేదు. అయినా ఈ శాఖల్లో కూడా కోట్లాది రూపాయల మేర

**రూ.5 వేల కోట్లు దాటిన బకాయిలు**

**మూడేళ్లుగా విడుదల కాని నిధులు**

**యేటా పెరుగుతున్న బకాయిలు**

**సంక్షేమ విద్యార్థులపై కళాశాలల ఒత్తిళ్లు**

బకాయిలు ఉంటున్నాయి. కానీ వెనుకబడిన తరగతులు, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మాత్రం మరిన్ని కష్టాలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 18 లక్షల మంది విద్యార్థులకు ఈ బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో వాటి వసూలు కోసం సంబంధిత కళాశాల యజామాన్యలు వారికి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా పెండింగ్ పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫీజు చెల్లించకపోతే పరీక్షలకు హాజరు కానీయమని, సర్టిఫికెట్లు ఇవ్వబోమని బెదిరింపు ధోరణులకు పలు కళాశాల యాజమాన్యాలు పాల్పడుతుండడంతో విద్యార్థులు చదువులపై దృష్టి కేంద్రీకరించ లేకపోతున్నారు. మరోపక్క చదువులు పూర్తి అయి రెండేళ్లు అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము విడుదల కాక పోవడంతో, వారికి కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక, పైచదువులకు వెళ్లలేక పలువురు సంక్షేమ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదు ర్కొంటున్నారు. కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు గిన్నెలు, చెంబులు తాకట్టు పెట్టి బయట అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ఫీజులు కడుతున్నారు. ఈ విధంగా తెచ్చిన అప్పులకు వడ్డీ పెరుగుతుండడంతో అది మరింత భారంగా తయారైంది.

# ఇక బాస్మతి రైస్‌కు నాణ్యతా ప్రమాణాలు

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** బాస్మతి బియ్యానికి కేంద్రం నాణ్యతా ప్రమాణాలను రూపొందించింది. ఇక నుండి వీటిని అమలు చేయడం తప్పనిసరి కానుంది. వినియోగదారుల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు బాస్మతి బియ్యానికి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నాణ్యతా ప్రమాణాలను రూపొందించింది. ఈ ప్రమాణాలు ఈ ఏడాది అగస్టు 1వ తేదీ నుండి అమల్లోకి రానున్నాయి. దీనికి సంబంధించిఫుడ్ సేఫ్టీ అథారిటీ తాజాగా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వినియోగదారులకు నాణ్యమైన బాస్మతీ బియ్యం అందించేందుకు వీలుగా నియంత్రణ ప్రమాణాలు రూపొందించినట్లు సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ వెల్లడించింది.

**ఫిర్యాదులపై కేంద్రం నోటిఫికేషన్**

ఒరిజినల్ బాస్మతి రకాలుగా బ్రౌన్ బాస్మతి బియ్య., మర పట్టించిన బాస్మతీ బియ్యం, మర పట్టించిన పారా బాయిల్డ్ బియ్యంను నోటిఫికేషన్‌లో పేర్కొంది. నాణ్యతా ప్రమాణాల ప్రకారం బాస్మతీ బియ్యానికి ఎలాంటి కృత్రిమ రంగులు, పాలిష్ పట్టినట్లు కనిపించేందుకు వాడే రసాయనాలు, కృత్రిమ పరిమళాలు వినియోగించ రాదని స్పష్టం చేసింది. అలాగే బాస్మతి బియ్యం గింజ 7 మిల్లీ మీటర్ల కంటే పొడవు ఉండాలని, వండిన తర్వాత అది సగటున 12 మిల్లీ మీటర్లకు పెరగాలని పేర్కొంది. మర పట్టించిన బాస్మతి బియ్యపు గింజ పొడవు 6.61 మిల్లీ మీటర్లు ఉండి, ఉడికించిన తరువాత 12 మిల్లీ మీటర్ల కంటే పొడవు పెరగాలని నిర్దేశించింది. అంతేకాకుండా బాస్మతి బియ్యంలో తేమ, అమైలోజ్, యూరిక్ యాసిడ్ శాతం, సగం విరిగిపోయిన బియ్యం, నాన్ బాస్మతి రకాలు తదితర అంశాలను కూడా ఈ తాజా ప్రమాణాల్లో పొందుపరిచింది. ఈ ప్రమాణాల ప్రకారం ఇక నుండి వ్యాపారులు బాస్మతీ బియ్యానిన విక్రయించాల్సి ఉంటుంది.

## కొనసాగుతున్న చలి తీవ్రత

### 3 నుంచి 5 డిగ్రీల మేర పడిపోయిన ఉష్ణోగ్రతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 14:** ఉత్తరాది నుంచి వీస్తున్న చల్లని గాలులతో రాష్ట్రంలో తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. పల్లె,పట్టణాల్లో పొద్దుపోయే వరకు చలి వీడటం లేదు. మధ్యాహ్నం ఎండ కాస్తున్నా వణుకు పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 9 గంటల వరకు బయటకు రావాలంటే జనం గజగజ వణికిపోతున్నారు. వేకువ జామున రహదారులపై మంచుకురుస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రానున్న మూడు రోజుల పాటు తెలంగాణ వ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3 నుంచి 5 డిగ్రీల మేర తగ్గనున్నాయని పేర్కొంది. ఆదిలాబాద్, కుమురంభీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, వికారాబాద్, రంగారెడ్డి,సంగారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఈ జిల్లాల్లో చలిగాలులు మరింత పెరగనున్నాయని హెచ్చరించింది. ఈశాన్య దిశ నుంచి గాలులు గంటకు 4 నుంచి 6 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశం ఉందని పేర్కొంది. గడిచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో 10.5 డిగ్రీలు,మెదక్‌లో 12.4 డిగ్రీలు,రామగుండం 14.8 డిగ్రీలు, హాకీంపేట, నల్లగొండ, హన్మకొండలో 15.8 డిగ్రీలు కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# మాదకద్రవ్యాలకు కేరాఫ్‌గా మారుతున్న శివారు పారిశ్రామికవాడలు



**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** హైదరాబాద్ శివార్లలో గల పారిశ్రామికవాడలు రసా యన మాదక ద్రవ్యాలతో పాటు కల్తీ కల్తీ తయారీకి వాడే అల్ప్రాజోలం ఉ త్పత్తికి కేరాఫ్‌గా మారుతున్నాయి. శివార్లలోని ఘట్‌కేసర్‌లో గల పారిశ్రామికవాడలో కోటి రూపాయల విలువచేసే కెమికల్ డ్రగ్స్‌ను డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు ఇటీవలే పట్టుకోవడం తెలిసిందే. ఈ ఘటనలో నిర్వాహకులు అరెస్టవ్వగా ఇందులో కెమిస్ట్‌లు (ఔషధాల తయారీ పరిశ్రమలో ఔషధాల రూపక ల్పనలో కీలకంగా వ్యవహరించే చిన్నపాటి శాస్త్రవేత్తలు) వుండడం సంచలనం రేపింది. అంతకు ముందు ఇదే తరహాలో మెదక్‌లోని జిన్నారంలో ఎపిడ్రిన్, కెటమైన్, మెఫిడ్రిన్ రకం మాదకద్రవ్యాలు తయారవుతుండగా డిఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. ఇక్కడ వంద కోట్ల రూపాయల డ్రగ్స్‌ను పట్టుకోవడం సంచలనం రేపింది. ర సాయన డ్రగ్స్ తయారీ విషయం అలావుంచితే కల్తీ కల్లు తయారీకి అవసరం అయ్యే అల్ప్రాజోలం, డైజోఫాంలు కూడా పారిశ్రామికవాడలోని కొన్నిచోట్ల తయారవుతు ఒడడం విశేషం. శివార్లలోని పారిశ్రామికవాడల్లో రట్టవుతున్న డ్రగ్స్ తయారీపై సర్కారీ విభాగాలకు కనీస సమాచారం లేక పోవడం చెప్పుకోదగ్గ అంశం.

మాదకద్రవ్యాలు అంటే గంజాయి, కొకైన్, ఓపియం, ఎల్ఎస్‌డి, హెరాయిన్, వంటివే అని అందరికి తెలిసిందే. అయితే వీటి తయారీ, రవాణా కష్టంగా మారడంతో కొందరు నేరగాళ్లు రసాయన డ్రగ్స్ వైపు మళ్లారు. వీటినే సింథటిక్ డ్రగ్స్‌గా పిలుస్తుంటారు. చాటుమాటుగా పారిశ్రామిక వాడల్లో మూతపడ్డ పరిశ్రమలలో వీటిని త యారు చేస్తుండడం గమనార్హం. ఎపిడ్రిన్, కెటమైన్, మెఫిడ్రిన్, ఎండిఎంఎ వంటి ఘాటైన, గంటల తరబడి మనిషిని నిషాలో వుంచగల డ్రగ్స్ ఇక్కడ తయారవుతుం టాయి. సాధారణంగా గంజాయి, ఓపియం (నల్లమందు) దేశంలోనే అనేకచోట్ల లభిస్తుంది. గంజాయి పంట గురించి తెలిసిందే. ఈ పంట నుంచి నాణ్యమైన సరుకును వేరుచేసి, దాన్ని మరింత నాణ్యతగా మారిస్తే తయారయ్యేది నల్లమందు. ఈ నల్లమందులో ఇంకొంత ఘాటైనది హెరాయిన్‌గా చెప్పాలి. దీంతో పాటు గసగసాల నుం చి హెరాయిన్ తయారు చేస్తుంటటారు. ఇదే సమయంలో కొకైన్, ఎల్ఎస్‌డి వంటివి కూడా వున్నా ఇవి ఇక్కడ లభించవు. ఇవన్నీ విదేశాల నుంచి రావాల్సిందే. ఇవి కూడా నాణ్యమైన గంజాయి, గసగసాల పంటల నుంచి తయారయ్యేవే. ఇవి కూడా మన దేశంలో సాగులో లేవని చెప్పాలి. అయితే గడచిన కొన్నేళ్లుగా డ్రగ్స్ మాఫి యాపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపడంతో కొకైన్, ఎల్ఎస్‌డి, హెరాయిన్ వంటివి గతంలో లభించినంతగా లభించడం లేదని చెప్పాలి. అయితే గంజా యి సరఫరా మాత్రం ఆగడం లేదు. ఇదే క్రమంలో కొన్ని పారిశ్రామికవాడల్లో కొందరు చిన్నపాటి శాస్త్రవేత్తలు ఇంకొందరు ఫార్మసిస్టులతో కలిసి ఎపిడ్రిన్, కెటమైన్, మె ఫిడ్రిన్ వంటి డ్రగ్స్‌ను తయారు చేయసాగారు. కొన్ని రకాల జబ్బులకు వాడే కొన్ని రసాయనాలను కలిపితే తయారయ్యేవే ఈ మూడు రకాల మాదకద్రవ్యాలుగా చెప్పాలి. ఉదాహరణకు నిద్రపోవడానికి వాడే ఒక రకం మాత్రలు అధికమొత్తంలో వాడితే ప్రమాదం, ఈ మాత్రల్లో కొన్ని రకాల రసాయనాలు కలిపితే కొత్తరకం మాదక ద్రవ్యం తయారవుతుంది. ఈ క్రమంలో తయారవుతున్నవే ఎపిడ్రిన్, కెటమైన్, మెఫిడ్రిన్ వంటి మాదకద్రవ్యాలుగా

**కెమిస్ట్‌లు డ్రగ్స్ ఉత్పత్తిదారులుగా మారుతున్న వైనం**

**రసాయన డ్రగ్స్ మొదలుకొని, కల్తీ కల్లు తయారీకి వాడే**

**అల్ప్రాజోలం, డైజోఫాం వరకు అన్నీ ఇక్కడే ఉత్పత్తి**

చెప్పాలి. వీటి తయారీని కేంద్రం చాలా కాలం క్రిత మే నిషేధించింది. అయినప్పటికీ కొందరు చిన్నపాటి సైంటిస్టులు, ఫార్మసిస్టులు కలిసి వీటిని అక్రమంగా తయారు చేస్తూ యువతను మత్తులో జోగేలా చేయసాగారు. ఈ రకం మాదకద్రవ్యాలను తీసుకోవడం వల్ల మొదట్లో కొంత హుషారుగా, మత్తుగా అనిపించినా ఆ తరువాత నీరసంగా మారిపోతుంటారు. దీర్ఘకాలంలో దీర్ఘకాలం లో అనేకరకాల జబ్బులకు గురవుతారు. చివరగా వున్నట్లుండి మరణాలు కూడా సంభవిస్తుం టాయి. కొకైన్, ఓపియం, హెరాయిన్‌తో పోలిస్తే రసాయన డ్రగ్స్ ధరలు కొంత తక్కువగానే వుండడం వల్ల కొందరు బానిసలుగా మారుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

**మూతపడ్డ పరిశ్రమలే సింథటిక్ డ్రగ్స్ తయారీ కేంద్రాలు**

ఇక రసాయన డ్రగ్స్‌తోపాటు కల్తీ కల్లు తయారీకి వాడే రసాయనాల తయారీకి పెద్ద కార్ఖానాలు కావాల్సిన అవసరం లేదు. శివార్లలోని పారిశ్రామికవాడల్లో మూతపడ్డ పరిశ్రమలు, ఎవరికి అనుమానం రాకుండా వుండే ప్రాంతాలు స్థావరాలుగా వుంటున్నాయి. ఈ కార్ఖానాలకు ఎలాంటి బోర్డులు వుండవు. ఆఖరుకు ఇక్కడ ఓ పరిశ్రమ వుందనే విషయం కూడా ఎవరికి తెలియదు. ఏదో ఓ చిన్నపాటి పరిశ్రమ పనిచేస్తుంది..అంటే చేస్తుంది... అనేలా వుంటుంది వ్యవహారం. పైన పటారం లోన లొటారం అన్నట్లుగా ఈ పరిశ్రమల్లో అంతా గుట్టుగా సాగిపోతుంటుంది. ఎవరికి అనుమానం రాకుండా రహస్యంగా ఔషధాల్లో వాడే రసాయనాలను దిగుమతి చేసుకుని, వాటిని మరింత రహస్యంగా మూడో కంటికి తెలియకుండా నిషిద్ధ సింథటిక్ డ్రగ్స్, కల్తీ కల్లుకు కావాల్సిన రసాయనాలను తయారు చేస్తున్నారు. వీటిని తయారు చేశాకా దేశ వ్యాప్తంగా అన్ని నగరాలతో పాటు ఆఖరుకు విదేశాలకు కూడా పలురకాల పేర్లతో ఎగుమతులు చేస్తున్నారు. తక్కువ ధరలతో తయారవుతున్న ఈ రసాయన డ్రగ్స్ వ ల్ల కొందరు స్మగ్లర్లు మన్యం పులి సినిమాలో విలన్ తరహాలో స్వల్ప వ్యవధిలో కుబేరులవుతున్నారు. అయితే వీరి వల్ల ఎందరో జీవితాలు నాశనం అవుతున్నాయి. ఈ తరహా పరిశ్రమలపై సర్కారీ విభాగాల నిఘా కొరవడడం శోచనీయంగా చెప్పాలి. జిన్నారం, ఘట్‌కేసర్ ఘటనల నేపథ్యంలో ఈ తరహా పరిశ్రమలపై ఆయా ప్రాం తాల పోలీసులతో పాటు సర్కారీ విభాగాలు మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం వుంది.

## విద్య విషయంలో సర్కారు విధానం ఏమిటి?

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త:** తెలంగాణలో గడిచిన మూడు సంవత్సరాలుగా ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వకపోతే పేద విద్యార్థులు ఎలా చదువుకుంటారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ప్రశ్నించారు. రూ.5300కోట్ల రూపాయల బకాయిలు ఇవ్వకుండా చదువు అయిపోయిన విద్యార్థులకు సర్టిఫికెటక్లు ఇవ్వకుంటే వారి భవిష్యత్తు ఏమిటన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానం పేదలకు విద్యను దూరం చేయడమేనా అంటూప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉన్న ఫీజు రీయంబర్‌మెంట్ పథకాన్ని నీరు కారుస్తున్నారన్నారు. టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ అని పెట్టుకుని ఖమ్మంలో సభ పెడుతున్న కెసిఆర్ పేదల విద్య గురించి, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల గురించి ఏమి చెప్తారన్నారు. మూడు సంవత్సరాలుగా ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు బకాయిలు ఉండ టం అంటే ఈ సర్కారుకు అసలు విద్య పట్ల చిత్తశుద్ధి ఉందా అంటూ ప్రశ్నించారు. తెలంగాణలో చేస్తున్న విద్యావిధానమే బిఆర్ఎస్ పెట్టి దేశమంతా అమలుచేస్తారా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో త్యాగాలు చేసిన విద్యార్థులకు ప్రభుత్వంపై పోరాటం చేయడం పెద్దకష్టం కాదన్నారు.

## వారంలో గురుకుల నోటిఫికేషన్

**హైదరాబాద్, జనవరి 14, ప్రభాతవార్త :** సంక్షేమ గురుకులాల్లోని ఖాళీల భర్తీకి వచ్చే వారం నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు కసరత్తును పూర్తి చేసింది. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ శాఖల గురుకులాల్లో ఖాళీలను గుర్తించిన ఆయా శాఖల అధికారులు మొత్తంగా 9,096 పోస్టులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించారు. వాటికి ఇప్పటికే ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. తదుపరి అదనంగా 33 బిసి గురుకుల పాఠశాలు, 15 గురుకుల డిగ్రీ కళాశాలలు మంజూరు కావడంతో వాటికిగాను మరో 2,591 పోస్టులను కేటాయించింది. ఈ పోస్టులకు కూడా ఇటీవల ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. మొత్తంగా ఈ 11,687 పోస్టుల భర్తీకిగాను సంక్రాంతి తర్వాత నోటిఫికేషన్‌కు ఇచ్చేందుకు రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తోంది.



## కుర్రాళ్ల మతిపోగొట్టేలా ఒయ్యారం..

ప్రముఖ హీరోయిన్ కృతిసనన్... సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో 'నేనొక్కడినే' మూవీతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యిది.. ఆ తర్వాత కొద్దిగా సినిమాలుచేసి బాలీవుకు ఒకింతమకాం మార్చింది. అక్కడ ఈ భామ ఏడాదికి రెండు మూడు సినిమాలు చేస్తూ వస్తోంది. కాగా ఈఏడాది కూడ ఆదిపురుష్‌తో కలిసి మూడునాలుగు సినిమాలుచేస్తోంది..ఈ మూవీస్ త్వరలో బాక్సాఫీసు వద్ద సందడిచేయనున్నాయి.. ఈ భామ సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటూ వస్తోంది.. తాజా గా షేర్‌చేసిన అమ్మడి ఫొటోలు తెగవైరల్‌అవుతున్నాయి.. క్లీవేజ్‌షోతో రొమాంటిక్‌గా కుర్రాళ్లకు కునుకులేకుండా చేస్తోంది.. తన అందచందాలతో మతిపోగొడుతోంది అంటూ నెటిజన్లు కామెంట్లు వచ్చిపడుతున్నాయి.. కెరీర్ పరంగాచూస్తే ప్రభాస్‌తో ఆదిపురుష్ సినిమాలో నటించింది. ఇందులో ఆమె సీతాదేవి పాత్రలో కన్పించనుంది..

## యాక్షన్ థ్రిల్లర్ 'ఘోస్ట్' గీతాలు

కరుణడ చక్రవర్తి డాక్టర్ శివరాజ్ కుమార్ హీరోగా హై ఓల్టేజ్‌యాక్షన్‌థ్రిల్లర్‌గా పాన్‌ఇండియా స్థాయిలో రూపొందుతున్న చిత్రం ఘోస్ట్.. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు రూపొందించి తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ రాజకీయనేత, నిర్మాత సందేశ్ నాగరాజ్ కతన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఘోస్ట్ చిత్రాన్ని ప్రతిష్టాత్మకగా నిర్మిస్తున్నారు.. న్యూఇయర్ సందర్భంగా టీం అద్భుతంగా డిజైన్ చేసిన రెట్రో మోషన్ పోస్టర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. వింటేజ్ శివరాజ్ కుమార్ స్టిల్‌తో సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ లుక్ ఘోస్ట్ చిత్రంలో కీలమైన ఫ్లాష్‌బ్యాక్‌లో రానుంది.. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఘోస్ట్‌సెకండ్ షెడ్యూల్ ఇటీవల మైసూర్ లోపూర్తి చేసుకుంది.. మూడో షెడ్యూల్ ఫిబ్రవరి మొదటి వారంలో బెంగళూరులోవేసిన మరో భారీ సెట్‌లో ప్రారంభమవుతుంది.. ఈ షెడ్యూల్‌లో ఇంట్రడక్షన్, క్లైమాక్స్ సన్నివేశాలతో పాటూ నాలుగు యాక్షన్ సీక్వెన్స్‌లను షూట్ చేయనున్నారు.. దీంతో ఫిబ్రవరిలోనే షూటింగ్



పార్ట్ మొత్తం పూర్తవు తుంది. ప్రముఖ ఆడియో కంపెనీ ఆనంద్ ఆడియో ఘోస్ట్ మ్యూ జిక్ రైట్స్‌ను దక్కించుకుంది.. అన్ని భాషల ఆడియో హక్కులను ఆనంద్ ఆడియో సొంతం చేసు కుంది.ప్రముఖ మలయాళ నటుడు జయరామ్ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. ప్రశాంత్ నారాయణ్, అచ్యుత్‌కుమార్, దత్తన్న, అవినాష్ ఇతర ప్రధాన పాత్రల్లో కన్పిస్తారు. ఈచిత్రానికి టాప్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు.. సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత సందేశ్ నాగరాజ్ ఈచిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## ధనుష్ 'సార్' సెకండ్ సాంగ్ డేట్ ఫిక్స్



వెర్సటైల్ యాక్టర్ ధనుష్ హీరోగా యువ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడి యోస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థల పై నిర్మితం అవుతున్న ప్రతిష్టాత్మక మూవీ సార్.. ద్వి భాషా చిత్రంగా రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న సార్‌లో ధనుష్ ఒక పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు.. ఇప్పటికే ఈ మూవీ ఫస్ట్‌లుక్ టీజర్ రిలీజ్ అయ్యింది.. తమిళ్‌లో ఈ మూవీ వాతి టైటిల్‌తో రిలీజ్ కానుంది.. రిలీజ్ అయిన ఈ మూవీ ఫస్ట్‌సాంగ్‌కు కూడ మంచి స్పందన వచ్చింది.. సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 17న ఈ మూవీ నుంచి బంజారా అనే పల్లవితో సాగే సెండ్ సాంగ్ ను రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది..తెలుగు, తమిళ భాషల్లో ఫిబ్రవరి 17న విడుదల చేయనున్నారు.

# ఈ విజయంలో సమష్టి కృషి

## 'వాల్తేరు వీరయ్య' మెగామాస్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌లో మెగాస్టార్ చిరంజీవి



మంచి కంటెంట్ ఇస్తే ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తారని 'వాల్తేరు వీరయ్య' బ్లాక్‌బస్టర్ విజయం మరోసారి నిరూ పించిందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు.. ఈ విజయం వెనుక సమష్టికృషి ఉందన్నారు.. మెగాస్టార్ చిరంజీవి, రవితేజ దర్శకుడు బాబీ మోస్ట్ అవైటెడ్ మూవీ వాల్తేరు వీరయ్య.. సంక్రాంతి కానుకగా ఈనెల13న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై సంచలన విజయం సాధించిది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు.. ఈ సందర్భంగా మెగామాస్ బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌ను యూనిట్ ఘనంగా నిర్వహించింది.. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, ఈచిత్రం కోసం టీం అందరితో



కలిసి సమష్టి కృషిచేస్తూ బ్లాక్‌బస్టర్ అయి తీరుతుందనే నమ్మకంతో పనిచేశామన్నారు.. మేం ఏదైతే అనుకు న్నామో అది నెరవేరిన తర్వాత ఒక్కసారిగా మాటలు కొరవడి పోయాయన్నారు. ఈ సమయంలో మేం మాట్లాడటం ఆపేసి ప్రేక్షకులు చెబితే వినాలను మరస్ఫూర్తిగా అన్పిస్తోంద న్నారు. ప్రేక్షకుల స్పందనే మా ఇందనం అన్నారు అదే మమ్మల్ని ముం దుకు నడిపిస్తుందన్నారు.. ఒక సినిమాఅద్భుతంగా వస్తుం దంటే దానికి కారణం ఆ సినిమాకు పనిచేసే కార్మికులు, వాల్తేరు వీరయ్య విజయం సినిమాకు పనిచేసిన కార్మికులది అని అన్నారు. ఇందులో పనిచేసినఅందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అని అన్నారు. రవితేజ, బాబీ, దేవిశ్రీ నిర్మాతలు రవి, నవీన్ మిగతా నటీనటులు ఇలాంటి అద్భుతమైన టీమ్‌తో కలిసి పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.. వాల్తేరు వీరయ్య విజయం సమష్టి కృషి అన్నారు.సినిమా ఇంతగ్రాండ్‌గా చేయటం మైత్రీ మూవీ మేకర్స్ వలనే సాధ్యమైందన్నారు.. మైత్రీ మూవీ మేకర్స్ లాంటి నిర్మాతలు దొరకటం నా అదృష్టం అన్నారు. వారితో మళ్లీ కలిసి పనిచేయాలని ఉందన్నారు. దర్శ కుడు బాబీ ఈ కథను అద్భుతంగా మలిచారన్నారు. అను భవంతో ఏదైనాసూచన చెబితే.. దాన్ని ఒక సవాల్‌గా తీసుకుని ఎక్స్ ట్రార్డినరీ వర్క్‌చేశాడని అన్నారు. ఇది అందమైన స్క్రీన్‌ప్లే, యంగ్ స్టర్స్ దీన్ని ఒక కేస్ స్టడీలా చూడాలని అన్నారు. బాబీ సినిమా మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు సరిగా నిద్రపోలే దన్నారు. సినిమానుచాలా ప్లానింగ్‌తో పర్ఫెక్ట్‌గా తీశాడని అన్నారు. అందుకే నిర్మాతలకు ఎలాంటి భారం లేకుండా సజావుగా సాగిందన్నారు. రవితేజ మాట్లాడుతూ, ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఈచిత్రం తప్పకుండా బ్లాక్‌బస్టర్ సాధిస్తుందని చెప్పా నని, ఆ నమ్మకం ఇవాళ నిజమైంద న్నారు.. చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సంక్రాంతి మీదే అందరికీ థాంక్స్ అని అన్నారు. దర్శకుడు బాబీ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని చూసిన ప్రేక్షకులు ' మా చిరంజీవిని మాకు ఇచ్చావ్ అన్నా' అని అన్నారని అన్నారు.. ఒక అభిమాని అయిన దర్శకుడికి ఇంత కంటే గొప్ప సక్సెస్ ఏంకావాలి అన్నారు. చాలా గర్వంగా అన్పించిందన్నారు. చిరంజీవిగారికి కోట్లలో అభిమానుల్లో ఉన్నాను.. వాళ్ల రూపంలో నేను వచ్చాను.. ఆసినిమాచేసే ప్రయాణంలో ఒక దర్శకుడిగా నాకు ఎంతో ఫ్రీడమ్ ఇచ్చారన్నారు. ఆయన ఇచ్చిన ఫ్రీడమ్, ప్రేమ, భరోసా వల్లే ఈచిత్రం ఇంత అందంగా వచ్చిందన్నారు.. మైత్రీ మూవీ మేకర్స్‌కు నా కృతజ్ఞతలుఅని అన్నారు.నవీన్ యెర్నేని మాట్లా డుతూ, ఈచిత్రంతో పెద్ద బ్లాక్‌బస్టర్ కొట్టామన్నారు. ఎంత పెద్ద బ్లాక్‌బస్టర్‌అంటే చిరంజీవి గారి కెరీర్ బెస్ట్ మూవీని చాలా పెద్ద మార్జిన్‌తో కొట్టబోతుంది అన్నారు. చాలా ఆనందంగా ఉందన్నారు.. వై.రవిశంకర్ మాట్లాడుతూ, పూనకాలు లోడింగ్ అని ఏ ముహూర్తాన పెట్టామో కానీ ఇపుడు ఎక్కడ చూసినా వీరయ్య పూనాలే పూనకాలు అన్నారు. సంగీతానికి మంచి

## ది వాక్సిన్ వార్



దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి కశ్మీర్ ఫైల్స్ చిత్రంతో సంచలనం సృష్టించారు.. ఈచిత్రం బారీ బ్లాక్‌బస్టర్ విజయం సాధించిచటంతో పాటు విమర్శకుల ప్రశంసలుపొందింది.. ఆస్కార్ 2023 కోసం షార్ట్ లిస్ట్ అయ్యింది.. ప్రస్తుతం వివేక్ రంజన్ అగ్నిహోత్రి ది వాక్సిన్ వార్ చిత్రాన్ని డైరెక్టుచేస్తున్నారు.. ఈచిత్రం కోవిడ్–19, దేశంలోని వాక్సిన్ డ్రిల్స్ నేపథ్యంలో ఉండబోతోంది.. ఐయామ్ బుద్ధ ప్రొడక్షన్ పతాకంపై పల్లవి జోషీ ఈచిత్రాన్ని నిర్మించటంతోపాటు కీలకపాత్ర పోషిస్తు న్నారు.. ఈసినిమా చివరి షెడ్యూల్ లోకి అడుగుపెట్టింది.. భారత దేశం అంతటా చిత్రీకరించిన తర్వాత, ది వాక్సిన్ వార్ చివరి బ్యాటిల్ కోసం హైదరాబాద్‌కు షిఫ్ట్ అయ్యింది.. కాంతార ఫేమ్ సప్తమి గౌడ ఈ పాన్‌ఇండియా చిత్రంలో చేరారు.. హైదరాబాద్‌లో సినిమా షూటింగ్‌లో ఆమె జాయిన్ అయ్యిది.. ఈచిత్రంలో అనుపమ్ ఖేర్, నానా పటేకర్, దివ్య సేథ్ తదితరులు నటిస్తున్నారు.. ది కశ్మీర్ ఫైల్స్ కోసం వివేక్ అగ్నిహోత్రి తో కలిసి పనిచేసిన అభిషేక్ అగర్వాల్ తన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్ ద్వారా దేశవ్యాప్తంగా ది వాకిక్సన్ వార్ ను విడుదల చేయనున్నారు. ఈ ఏడాది ఆగస్టు 15న ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు రానున్నారు. హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ, బోజ్‌పురి, బెంగాలీ, మరాఠీ, తెలుగు, తమిళ, కన్నడ, ఉర్దే , అస్సామీ భాషలతోపాటు 19 భాషల్లో విడుదల కానుంది.




## గోపీచంద్, శ్రీవాస్ హ్యాట్రిక్ కాంబినేషన్‌లో 'రామబాణం'

మ్యాచో హీరో గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ టాలీవుడ్‌లో సక్సెస్‌ఫుల్ కాంబినేషన్,.. లక్ష్యం, లౌక్యం వంటి సూపర్‌హిట్స్‌ను అందించారు. ఇపుడు మూడోసారి హ్యాట్రిక్ కొట్టేందుకు ఈ ఇద్దరూ కలిసి పనిచేస్తున్నారు. ఈచిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లోటీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల నిర్మిస్తున్నారు. ఇందులో హీరో గోపీచంద్ సరసన డింపుల్ హయతి నటిస్తోంది.. జగపతిబాబు అన్నయ్యగా, ఖుష్బూ వదినగా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. గోపీచంద్ కెరీర్‌లో 30వ సినిమాగా ఇది రాబోతోంది ఈచిత్రం షూటింగ్ కార్యక్రమాలు ప్రస్తుతం ముగింపు దశలో



ఉన్నాయి. సంక్రాంతి శుభవేళ పేరును రామబాణంగా ప్రకటిస్తూ యూనిట్ ప్రచారం చిత్రాన్ని విడుదల చేసింది.. యువరత్న నందమూరి బాలకృష్ణ నిర్వహిస్తున్న అన్‌స్టాపబుల్‌కార్యక్రమం విజయవంతగా ప్రేక్షకాదరణ పొందుతోందన్న విషయం తెలిసిందే.. ఈ కార్యక్రమంలోనే యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్, గోపీచంద్‌లు పాల్గొన్న సందర్భంలో అది కూడ వెండితెరపై శ్రీరాముడు పాత్రను సమున్నత రీతిలో అద్వితీయగా పోషించిన యువరత్న బాలకృష్ణగారి ద్వారా ఈచిత్రం పేరును రామబాణంగా ప్రకటించటం తమకెంతో ఆనందాన్నికల్గించిందని దర్శకుడు శ్రీవాస్, నిర్మాతలు టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల తెలిపారు. ఫ్యామిలీ ఎమోషన్స్‌తోపాటు సామాజిక సందేశం కూడ మిళితమైన బలమైన కథాంశం ఉన్న చిత్రమిది.. ఈచిత్రంలో సరికొత్త గోపీచంద్‌ను చూడబోతున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే అంచనాలు మొదలయ్యాయి.. ఈఏడాది వేసవి కానుకగా ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు..

## 'దర్శకేంద్రుడు' చే 'అలా నిన్ను చేరి' ఫస్ట్‌లుక్

ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్ సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది.. ఇలాంటి కథలకు అటు యూత్‌తో పాటు ఇటు ఫ్యామిలీ ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది.. అదే బాటలో రాబోతున్న కొత్త సినిమా అలా నిన్నుచేరి... విజన్ మూవీమేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో ఈసినిమా రూపొందుతోంది.. ఈసినిమాతో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రంలో దినేష్ తేజ్, హెబ్బాపటేల్, పాయల్ రాధాకృష్ణ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఓవైపు షూటింగ్ చేస్తూనే మరోవైపు



ప్రమోషన్స్ చేపడుతున్న యూనిట్.తాజాగా సంక్రాంతి కానుకగా దర్శకేంద్రుడు కె.రాఘవేం ద్రరావు చేతులమీదుగా ఈసినిమా ఫస్ట్‌లుక్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌లుక్ లాంచ్ చేసిన అనంతరం యూనిట్‌కు ఆయన ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు.. లీడ్ క్యారెక్టర్ పోషిస్తున్న పాయల్, హెబ్బా పటేల్, దినేష్ తేజ్ మధ్య భావోద్వేగాలను చూడొచ్చు.. హీరో దినేష్ తేజ్ రెండు డిఫరెంట్ గెటప్స్‌లో కన్పించి ఆకట్టుకున్నారు. అతనితో హెబ్బాప టేల్ , పాయల్ రాధాకృష్ణ రొమాంటిక్ రిలేషన్ హైలెట్ చేస్తూ ఈవీడియో కట్ చేశారు. సుభాష్ ఆనంద్ తన ఆకర్షణీయమైన బ్యాగ్రౌండ్ స్కోర్‌తో మెస్మరైజ్ చేశారు.ఫీల్‌గుడ్ లవ్ స్టోరీగా నేటితరం ఆడియెన్స్ కోరుకునే అన్ని అంశాలతో రాబోతున్న ఈసినిమా రిలీజ్ డేట్, ఇతర వివరాలను త్వరలో ప్రకటించ నున్నారు.

## గెటప్ శ్రీను 'రాజు యాదవ్' టీజర్

సాయి వరుణ్ క్రియేషన్స్ బ్యానర్‌పై గెటప్ శ్రీను హీరోగా రూపొందిన చిత్రం రాజుయాదవ్.. సూడో హీరోయిజం జోనర్‌లో రూపుదిద్దుకుంటున్న ఈచిత్రాన్ని ప్రశాంత్ రెడ్డి నిర్మిస్తున్నారు.. కృష్ణమాచారి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడ క్షన్ కార్యక్రమాల్లో ఉన్న రాజుయాదవ్ టీజర్‌ను సంక్రాంతి కానుకగా ఈ వారం విడుదల చేశారు. హాస్యబ్రహ్మ బ్రహ్మానందం వాయిస్ ఓవర్‌తో మొదలైన టీజర్‌లో లవ్ కామెడీతో పాటు మంచి ఎమోషన్స్ తో ఆసక్తిక రంగా ఉంది. హీరోయిన్ అంకిత ఖరత్ స్క్రీన్ ప్రజెన్స్ ఆకట్టు కుంది.. సాయి రామ్ ఉదయ్ విజువల్స్ బ్రిలి యంట్‌గా ఉన్నాయి.. టీజర్‌కు హర్షవర్ధన్ రామేశ్వర్ అందించిన నేపథ్య సంగీతం ఎక్స్‌ట్రార్డిన రీగా ఉంది.. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి.. టీజర్ రాజు యాదవ్‌పై క్యూరియాసిటీని పెంచింది.. పోస్ట్‌ప్రొడక్షన్ కార్య క్రమాలు పూర్తిచేసుకుని మార్చిలో ఈసినిమాను విడుదల చేయటానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.





# సంస్కృతీ సమదర్శనం సంక్రాంతి

భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను కలిపి పెద్దపండుగ అంటారు. మకర సంక్రాంతికి ముందురోజు భోగి. తర్వాతి రోజు కనుమ. నాలుగోరోజు ముక్కనుమ. ఆధ్యాత్మిక సాధనకు, వేద విహిత కర్మలకు, తీర్థ యాత్రలకు ప్రశస్తమైన కాలం ఉత్తరాయణం. సూర్యుడు ఉత్తర దిశకు ప్రయాణం చేస్తాడు అనారోగ్యానికి హితువైన వర్షాకాలం పోయి, చలి తగ్గుముఖం పడుతుంది. ఫలితంగా ఆరోగ్యం, ఆనందం వెల్లివిరుస్తుంది.

. సూర్యుడు ఉత్తర దిశగా పయనించడమంటే, ఉత్తరాయణంలో దేవతలు మెలకువగా ఉంటారు కాబట్టి దైవాభిముఖంగా పయనించడమే అనేది ఉత్తరాయణ పరమార్థం. జీవుడికి, దేవతలకు, పితృదేవతలకీ ముగ్గురుకీ అతి పవిత్రమైనకాలం ఉత్తరాయణ పుణ్యకాలం. హరిదాసులు, గంగిరెద్దులు, బుడ బుడక్కలవాళ్ల వినోదాలు, కోడిపందేలు, ఎడ్ల పందేలు, గొర్రె పందేలు, కొత్త అల్లుళ్ళ రాకలు, అలుకలు, ఆటాపాటలు, కొత్తబట్టలు, పిండివంటలు, వేద పండిత సత్కారాలు, పెద్దలకు నమస్కారాలు, రంగవల్లుల పోటీలు, గొబ్బమ్మలు, దానధర్మాలు,



గాలిపటాలు, పనివాళ్లకు బహుమానాలు ఈ మూడు పండుగలలో ఆధ్యాత్మిక సంప్రదాయ విశేషాలు.

సూర్యుడు మకరరాశిలోనికి ప్రవేశించే పుణ్య కాలమే మకర సంక్రాంతి. సమ్యక్+క్రాంతి= సంక్రాంతి. సమ్యక్ అంటే పవిత్రమైన. క్రాంతి అంటే మార్పు. పవిత్రమైన మార్పును తెచ్చేది సంక్రాంతి. ప్రకృతిలో ఆహ్లాదకరమైన మార్పు వస్తుంది. వేదంలో చెప్పబడిన 'చక్షోసూర్యో: అజాయత:' అనే సూక్తి ప్రకారం, మన దృష్టిని దృక్పథాన్ని అంతర్ముఖం కావించుకోవటానికి, బుద్ధిని సాధనతో పయనింపచేసుకోవటమే సంక్రాంతి ఆధ్యాత్మిక అంతరార్ధం. మకర సంక్రమణ పుణ్య ఘడియలలో, స్నానం, గురు/దైవ దర్శనం, క్షేత్ర/తీర్థ పర్యటనం, ప్రదక్షిణం, భగవన్నామం, అతిథుల ఆదరణం, పెద్దల సేవనం, పవిత్ర గ్రంథ పఠనం, పితృకర్మలు విశేష ఫలాలు యిస్తాయి. మకర సంక్రాంతి రోజు పితృ తర్పణాలు వదులుతారు. బాగా సంతోషం కలిగిన సమయాన, దుంఖం తొలగిన క్షణాన పెద్దలను గౌరవించాలి. కావున గతించిన పెద్దలను మకర సంక్రాంతి నాడు కొలుస్తారు. అందుకే సంక్రాంతిని పెద్దల పండుగ అని కూడా అంటారు. కుటుంబంలో ఉన్న పెద్దలు అందరికీ దండాలు పెట్టి, వారిచ్చిన కానుకలు(డబ్బులు) తీసుకుంటారు. అందుకే కొన్ని ప్రాంతాల్లో ఈ రోజుని 'దండాల పండగ' అంటారు. మకర సంక్రాంతి రోజున దశ దానాలు చేస్తారు. గో (ఆవు), భూ (భూమి), తిల (నువ్వులు), హిరణ్య (బంగారం), ఆవునెయ్యి, బెల్లం, వస్త్రాలు, గోధుమలు వెండి ఉప్పు దశ దానాలు. శక్తికొలది అన్నీగాని కొన్ని గాని మకర సంక్రాంతి నాడు దానం చేస్తారు. వీటితో పాటు కూష్మాండ దానం చేస్తారు. కూష్మాండం అంటే తీపి గుమ్మడి పండు. గుండ్రంగా ఉంటుంది. భూగోళానికి సంకేతం. మకర సంక్రాంతి నాడు బలి చక్రవర్తి భూమి మీదకు వచ్చి, భూమిని పాలించడానికి, మహావిష్ణువు అనుమతి యిచ్చేడంటారు. అందుకు కూష్మాండ దానం చేస్తారు. సాయంత్రం శబరిమలలో జ్యోతి దర్శనం. సంక్రాంతికి నెల ముందు నుంచే అంటే ధనుస్సంక్రమాణం నుంచే పండుగ శోభ మొదలవుతుంది. ఆరోజు నుంచి గొబ్బెమ్మలు పెట్టటం. వైష్ణవ ఆలయాలలో గోదాదేవి పూజ, తిరుప్పావై మొదలుపెడతారు. గొబ్బెమ్మలు అంటే లక్ష్మీదేవి ఉపాసన, గోమయం (గోవుపేడ)ను కన్నె పిల్లలు ముద్దలుగా చేసి, పసుపు కుంకుమ, పూలతో అలంకరించి, బంతిపూలతో పూజిచేసి, ప్రదక్షిణలు చేసి నైవేద్యం పెడతారు. మూడు 'గ' కారాలకు ప్రతీకగా, మూడు గొబ్బమ్మలను పెడతారు. ఒకటి గోపాలుడు, రెండోది గోవర్ధన గిరి, మూడోది పాడి పంటలకు అనవాలమైన గోవుకు ప్రతీకలు. ఎండిన గొబ్బెబ్మలను భోగీ మంటలో వేస్తారు. ఇలా చేయటం వలన మంచి ఆలోచనలను ధార్మిక అభివృద్ధిని అగ్ని దేవుడు ప్రసాదిస్తాడు. ఫలితంగా ప్రతియిల్లు అభివృద్ధి చెందుతుందనేది





ఆధ్యాత్మిక అతర్థావిశ్వాసం. తిరుప్పావై కీర్తనలు/హరినామ సంకీర్తనలు దేవ ఋషి యజ్ఞాలు పితృతర్పణాలు పితృయజ్ఞం, బియ్యంపిండితో ముగ్గులు భూత యజ్ఞం. అతిథులకు, పేదలకు భోజనాలు మనుష్య యజ్ఞం. కాబట్టి ఈ పండుగలు పంచ మహాయజ్ఞాలు చేసేందుకు సహాయపడతాయి. 'గోవిందా హరి' అటూ హరినామ స్మరణతో, నిద్ర అనే తమస్సు నుండి లేపటమే హరిదాసు కీర్తనలు, సంస్కృతిలో ప్రధానమైన నగర సంకీర్తనకు యిది ప్రతీక. హరిదాసుకు అతని రాగిపాత్రలో బియ్యం పోయటం దాన గుణానికి సూచిక. ఇక ఎద్దులను గౌరవించటం. ఎద్దుడెక్కల నుంచి అమృతం కారుతుందని వేదం చెబుతోంది. డెక్కల నుంచి పొలాల్లో స్రవించిన అమృతం ఫలితంగా పంటల వృద్ధి జరుగుతుంది. అందుకని ఎద్దులను అలంకరించి పూజచేసి గౌరవిస్తారు. ఇక గంగిరెద్దులాట. గంగిరెద్దులను అలంకరించి, పురాణాలోని అంశాలను ఆశక్తికరంగా సంభాషణల రూపంలో, ఆనందాన్ని అందించే కనువిందైన కళారూపం గంగిరెద్దులా. తిథి పట్టింపు లేని ఏకైక పండుగ భోగి. దక్షిణాయన ఆఖరి రోజు భోగీ, భోగీ అంటే భోగాన్ని అనుభవించేరోజు, ఈ కాలంలో అమ్మవారు పంటల రూపంలో ఇళ్లకు వస్తుంది. మానవాళి పాడి పంటలతో భోగ అనుభవిస్తుంది. భోగీనాడు తెల్లవారుజామున, ఐహికమైన కోరికలను కాల్చి వేయటానికి సంకేతంగా, భోగీ మంటలు వేస్తారు. లౌకికమైన కామాన్ని విడిచిపెట్టి, ఈశ్వర పరమైన కామాన్ని పొందాలనేదే భోగీమంటల ఆధ్యాత్మిక అంతర్థాం. ఉపాసన పరంగా చూస్తే, దక్షిణాయణం ఉపాసనా కాలం, జీవుల ఉపాసన ఫలితంగా, భగవంతుని అనుగ్రహం కలిగి భోగం అనుభవించే రోజు భోగీ, మహావిష్ణువు బలిచక్రవర్తికి మోక్షం యిచ్చిందీ ఈ రోజే. భోగీనాడు వైష్ణవ ఆలయాలలో గోదా రంగనాధుల కళ్యాణం జరుపుతారు. భోగినాటి సాయంత్రం చిన్నపిల్లలకు భోగీపళ్లుపోస్తారు. రేగిపండు లక్ష్మీనారాయణ ప్రతి రూపం. సూర్యునికి ప్రీతిపాత్రమైన పండు. అమ్మవారి అనుగ్రహం భోగీనాటికి రేగుపండులో ప్రవేశిస్తుంది. అందుకనే రేగుపండ్లు కొబ్బరి ముక్కలు, చెరుకు ముక్కలు, బంతి పువ్వులు, చిల్లర పైసలు చిన్న పిల్లల తలమీదపోసి, దిష్టితీసి హారతి ఇస్తారు. భోగీపళ్లు పోయడం వలన, పీడలు తొలగి చిన్న పిల్లలకు ఆరోగ్యం సిద్ధిస్తుందనేది విశ్వాసం. భోగినాడు ఉదయం తలంటుపోసుకుని కొత్త బట్టలు వేసుకుంటారు. ఇక కనుమ. పశువుల పండుగ. పాడి పంటలతో గో/పశు సంతతి మానవాళికి చేసిన సేవలకు కృతజ్ఞతగా, గోవులను అలంకరించి ఊరేగిస్తారు. గృహిణులు గోపూజ చేసి, పొంగలి తినిపిస్తారు. పక్షులు తినేందుకు ధాన్యం వెన్నులను ఇళ్ళముందు, దేవాలయాలలోను వేళ్లాడ దీస్తారు. పశువుల పట్ల కృతజ్ఞతకు సాక్ష్యమే కనుమ పండుగ. కనుమనాడు మినుము ఖచ్చితంగా తింటారు. గారెలు వండుకుని తింటారు. మాంసాహారులు మాంసాహారం తప్పక తింటారు. కనుమనాడు కాకి కూడా ప్రయాణం చేయదనేది సామెత. ఎవరూ ప్రయాణాలు చేయరు. అందరూ తప్పనిసరిగా తలస్నానం చేస్తారు. తర్వాత రోజు ముక్కనుమ రోజున కూడా పశుసేవ చేస్తారు. సంస్కృతీ సంప్రదాయాలకుపై పండుగలు పట్టం కడతాయి. ఐహికమైన సుఖ సంతోషాలతో పాటు, ఆధ్యాత్మిక పరమైన ఐశ్వర్యాలను కూడా పండుగలు అందిస్తాయి. అంతరార్థాలను గ్రహించి సంక్రాంతి సందేశాన్ని అందుకోవటం అందుకో గలగటమే మనందరి కర్తవ్యం.

- రమాప్రసాద్ ఆదిభట్ల

## మకర సంక్రాంతి శోభ



మకర సంక్రాంతి
మకర సంక్రాంతి
ముగ్గలు తీర్చి దిద్దిన
ముత్యాల ముగ్గుల శోభ
రంగు రంగుల రంగవల్లులు
పౌష్య లక్ష్మి కళా వైభవం
ప్రకృతి వసంత సంక్రాంతి
తెలుగింట కళ కళ లాడే
పండుగ శోభ మకర సంక్రాంతి
మహిళా లోకానికి ఆదర్శం
హిందూ సంస్కృతి మణి దీపం
గొబ్బెమ్మలను పూజిద్దాం
గోమాతను కొలుద్దాం
పశువుల పండుగ చేద్దాం
భోగిమంటలు వేద్దాం
చీకటి బ్రతుకుల్లో వెలుగులు
ఈ సంక్రాంతి వైభవం
తెలుగు వారి ప్రియమైన పండుగ
మధుర సంక్రాంతి మకర సంక్రాంతి
దూ దూ బసవన్న విన్యాసాలు
గంగిరెద్దుల హరిదాసు కీర్తనలు
ఉత్తరాయణ పుణ్యకాల పరమార్థం
ఈ మకర సంక్రాంతి
పచ్చని సంక్రాంతి!

-ఎల్. ప్రఫుల్ల చంద్ర

### చెలి చిట్కా



పకోడీలు మెత్తగా వస్తున్నాయా?
సెనగపిండిలో చెంచా వేడి నూనె, చిటికెడు వంటసోడా కలిపితే కరకరలాడతాయి.

## చలిలో పిల్లల ఆరోగ్యం కోసం..

**తీసుకునే ఆహారం** విషయంలో మనమే మన కోరికల్ని కంట్రోల్ చేసుకోలేం. అలాంటిది పిల్లలెలా వింటారు. చలికాలమైనా ఐస్‌క్రీమ్ కావాలని, అనారోగ్యమని తెలిసినా పిజ్జా, బర్గర్లు తింటామని మారాం చేస్తుంటారు. ఇక ఈ క్రమంలో పిల్లల్ని నియంత్రించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పిల్లలకు అలవాటు చేయడం తల్లులకు కత్తి మీద సామే! అయితే చిన్నారులకు ఒక్కో ఆహార పదార్థం అలవాటు చేసే క్రమంలోనే హెల్దీ ఆప్షన్స్ ఎంచుకోవాలని, ఈ క్రమంలో మన పూర్వీకులు పాటించిన ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను వారికి అలవర్చాలని సూచిస్తున్నారు నిపుణులు. ఇలా పిల్లలకు పసి వయసు నుంచే ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తే.. పెద్దయ్యాక కూడా వారు అవే అలవాట్లను కొనసాగించే అవకాశం ఉందని, తద్వారా తల్లులకు తమ పిల్లల ఆరోగ్యం



విషయంలో ఎలాంటి దిగులూ ఉండదని చెబుతున్నారు. ఆరోగ్యంగా ఉంటేనే అన్నీ సక్రమంగా జరుగుతాయి. అయితే పిల్లలు మాత్రం ఇవేవీ వినిపించుకోరు. అవి ఆరోగ్యానికి మంచివి కావు. అని చెప్పినా అవే కావాలని పట్టుబడతారు. పెద్దయ్యాక పిల్లలు ఇలా తయారుకాకుండా ఉండాలంటే చిన్నతనం నుంచే వారికి ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను అలవాటు చేయాలి. ఈ క్రమంలో మన పెద్దలు తమ పిల్లల విషయంలో పాటించిన చిట్కాలను, ఆరోగ్యకరమైన వంటకాలను మనమై మన పిల్లలకు అలవాటు చేయించాలి. అనారోగ్యాలకు దూరంగా... సీజన్ మారుతున్న కొద్దీ మనం ఎలాగైతే మన ఆహారపుటలవాట్లలో మార్పులు చేర్పులు చేసుకుంటామో.. పిల్లల విషయంలోనూ ఇది పాటించాలి. ఈ క్రమంలో తాజాగా, చక్కటి పోషకాహారంతో కూడిన పదార్థాలు అందిస్తే.. అవి వారిని ఆయా కాలాల్లో ఎదురయ్యే ఎన్నో అనారోగ్యాలకు దూరంగా ఉంచుతాయి. ఇక ఈ చలికాలంలో సాధారణంగానే పిల్లల్లో రోగనిరోధక శక్తి తగ్గిపోతుంటుంది. పైగా ఇది పండగల సీజన్ కూడా! ఇలాంటి సమయాల్లో స్వీట్స్, డెజర్ట్స్.. వంటివి చేసుకోవడం మామూలే. ఈ క్రమంలో చక్కెరకు బదులు బెల్లం, దాల్చినచెక్క పొడి.. వంటి ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి. పిల్లలకు అటు ఆరోగ్యకరమైన ఆహారం, ఇటు అప్పుడప్పుడూ వారికి నచ్చిన ఆహారం అందిస్తూ వారి ఆహారపు కోరికల్ని అదుపు చేస్తే వాళ్లు మనం చెప్పిన మాట వింటారు. ఆరోగ్యంగా ఉంటారు. అలాగే ఎప్పుడైనా జలుబు, దగ్గు అనిపిస్తే ఆవిరి పట్టడంతో పాటు రోజూ రాత్రి పడుకునే ముందు పసుపు కలిపిన పాలు తాగించడం వంటివి చేయాలి. ❑

## పండక్కి రేగూ, చెరకూ !

సంక్రాంతి పండగలో కొన్ని పదార్థాలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. సంప్రదాయం పేరు చెప్పి తిన్నా.. వీటి నుంచి అందే పోషకాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి.


**రేగు:** ఈ కాలంలో దొరికే రేగి పళ్లను భోగి రోజు భోగిపళ్ల పేరుతో పిల్లల తలపై పోస్తారు. ఇలా చేస్తే దిష్టి పోతుందనీ, వారికి శక్తి అంది ఆయురారోగ్యాలూ పొందుతారని నమ్మకం. అంతేకాదు రథసప్తమి రోజున జిల్లేడు ఆకుపై ఈ పండ్లను ఉంచి పెద్దలూ స్నానం చేస్తారు. నమ్మకాలు ఎలా ఉన్నా.. వీటిల్లో పోషకాలు మాత్రం పుష్కలంగా ఉంటాయి. విటమిన్ ఎ, పొటాషియం, జింక్ మాంగనీస్ వంటివెన్నో వీటి నుంచి అందుతాయి. వీటిని నేరుగా తినొచ్చు. వడియాల్లానూ పెట్టుకోవచ్చు. పచ్చళ్లూ చేసుకోవచ్చు. ఎలా తిన్నా.. వీటిని తినడం వల్ల రక్తహీనత అదుపులోకి వస్తుంది. ఎముకలు ఆరోగ్యంగానూ ఉంటాయి.

**చెరకు..** సంక్రాంతి రోజున కట్టెల పొయ్యి మీద.. చేసే పొంగలిని



కలబెట్టడానికి చెరకు గడలను వాడుతుంటారు. అది అదనపు రుచిని తెచ్చిపెడుతుంది మరి. ఇక, చెరకులో ఉండే పోషకాల సంగతి అంటారా.. తక్షణ శక్తిని అందించడం దగ్గర నుంచి దంతక్షయం తగ్గించే వరకూ ఎన్నో. అతిదాహం, అతి వేడితో బాధపడేవారికి చెరకు చక్కటి పరిష్కారం చూపిస్తుంది. ఇందులో ఎక్కువగా ఉండే పీచు శరీరంలోని కొవ్వుని త్వరగా కరిగిస్తుంది. పిండిపదార్థాలూ, మాంసకృత్తులతో పాటు పొటాషియం, జింక్,ఫాస్ఫరస్, క్యాల్షియం వంటి ఖనిజాలూ, ఎ,బి,సి విటమిన్లూ సమృద్ధిగా ఉండటం వల్ల పోషకా లేమి సమస్య ఎదురు కాదు. దీనిలోని ఖనిజాలు దంతాలకూ, ఎముకలకూ బలాన్నిస్తే.. పీచు కొలెస్ట్రాల్ స్థాయుల్ని తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇతర పోషకాలు మూత్రపిండాలూ, కాలేయ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ❑

## మినుప లడ్డు



**కావలసినవి:** మినపప్పు- అరకేజీ, పచ్చికోవా తురుము- ఒకటీస్పూను, బాదం పప్పుల పొడి-ఒకటీ స్పూను, పంచదార నీళ్లు-3 టీస్పూన్లు, ఏలకుల పొడి -అరటీస్పూను, నెయ్యి- ఒక టేబుల్ స్పూను, గార్నిషింగ్ కోసం బాదం పప్పులు-కొద్దిగా

**తయారీ :** మినపప్పుకు తగినన్ని నీళ్ల జతచేసి ఆరు గంటలు నానిన తరువాత, నీళ్ల వడకట్టి, పక్కన ఉంచాలి. స్టౌ మీద బాణలిలో నెయ్యి వేసి కరిగిచాలి. మినపప్పు జత చేసి సన్నని మంట మీద బంగారు రంగులోకి వచ్చేవరకు ఆప కుండా కలుపుతుండాలి కోవా తురుము జతచేయాలి. బాదం పప్పుల పొడి జత చేయాలి పంచదార నీళ్ల ఏలకుల పొడి జత చేసి ఆపకుండా కలిపి దింపి చల్లార్చాలి. ఉండలుగా చేసి, బాదం పప్పులతో అలంకరించాలి. ❑


## ముగ్గులు సులువుగా!

**పెద్ద పెద్ద వాకిళ్లు.. ముగ్గు పెట్టడం రోజువారీ ప్రక్రియలా ఉండేది ఒకప్పటి అమ్మాయిలకి! ఇప్పుడు చదువు, ఉద్యోగాల్లో పడి వాటికి సమయం కేటాయించేవారు తక్కువ. సంక్రాంతి అంటేనే ముగ్గుల పండగ. మరి అప్పుడూ రాదని కూర్చోలేంగా! కొత్తగా ప్రయత్నిస్తోంటే.. ఈ చిట్కాలతో చక్కని రంగవల్లిక దిద్దేయండి.**

- ఏం వేయాలనుకుంటున్నారో పేపర్ మీద పట్టేయండి. ముగ్గుతో కష్టం కానీ పెన్సిల్‌తో సులువుగానే వేయొచ్చు. అలాగని తీర్చిదిద్దాల్సిన పనిలేదు. ఎలా వేయాలని అనుకుంటున్నారో గీసి, దేనిలో ఏ రంగు వేస్తే బాగుటుందో రాసి పెట్టుకుంటే సరి. ఎక్కువ మెలికలు, గీతల్లాంటివి పెట్టుకోవద్దు. ఒకసారి బోర్డర గీసుకుంటే రంగులు నింపేసి, మాయ చేసేలా ఎంచుకుంటే హిట్ కొట్టేయొచ్చు. ఒకసారి బాగుందనుకున్నాక చాక్‌పీస్‌తో నేలమీద గీయండి. తప్పు దొర్లినా తుడుచుకునే వీలుంటుంది. బాగుందా.. రంగులు నింపేసి.. మధ్యలో పూలు జల్లితే చాలు.
- గీత సరిగా పడదు.. మొదటిసారి ప్రయత్నించే అందరికీ ఎదురేయ్య సమస్యే ఇది. అలాంటప్పుడు చిన్న ప్లాస్టిక్ డబ్బాలు. అవీ లేకపోతే పేపర్‌ని కోన్‌లా చేసి, దానిలో ముగ్గుపోయండి. కింద చిన్న రంధ్రం చేసి, దాని సాయంతో వేయండి. సమాన గీతలు వచ్చేస్తాయి. భిన్నరంగుల్ని లేయర్లుగా వేసి, వాటిమీద తెల్లని ముగ్గుతో చిన్న చుక్కలు, గీతలు పెట్టినా చూడముచ్చటగా కనిపిస్తుంది.
- అంత సమయం లేదు. శ్రమా మావల్ల కాదు అనిపిస్తే.. స్టెన్సిల్స్ తెచ్చుకోండి. ఇవి జల్లెడలా ఉంటాయి. నేలమీద పెట్టి దానిపై ముగ్గు జల్లి సమానంగా పరిచి, నెమ్మదిగా పైకి తీసేస్తే సరి. అందమైన చిన్న ముగ్గులు సిద్ధం. వాటిలో రంగులు దిద్దు కుంటే సరిపోతుంది.
- వివిధ రంగుల పూలు, ఆకులను తెచ్చేయండి. చాక్‌పీస్‌తో కావాల్సిన ఆకారాన్ని గీసుకొని వాటిల్లో పూల రేకలు, ఆకులతో నింపేసి.. మధ్యలో గొబ్బెమ్మలను ఉంచితే సరి. చేయడం సులువు. పర్యావరణ హితం..చూడటానికి బాగుంటుంది. ❑



## ముత్యాల ముగ్గు





కాసర సింధూరెడ్డి
జంగారెడ్డి గూడెం
ప.గో.జిల్లా

వీలును బట్ట చుక్కలు పెట్టుకోవాలి



మౌనిక
ఖజామల్‌పూర్



10 చుక్కలు
10 వరుసలు



ఎస్. శాంతికుమారి
సరూర్‌నగర్
హైదరాబాద్



19 చుక్కలు
3 వరుసలు
అటు ఇటు వదిలి
1 వరకు (పై వైపు)
రథం ఆకారంలో
పెట్టుకోవలెను





పి.వారతి
సూళ్ళూరుపేట
తిరుపతిజిల్లా

13 చుక్కలు
3 వరుసలు
3 వరకు





సి. రాజ్యలక్ష్మి
ఎ.ఎస్.రావు నగర్
హైద్రాబాద్

13 చుక్కల నుండి
7 చుక్కల వరకు మధ్య



# తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంక్రాంతి కానుక

ప్రారంభోత్సవం

## వందే భారత్ ఎక్స్‌ప్రెస్

### సికింద్రాబాద్ నుండి విశాఖపట్నం వరకు

ప్రారంభించువారు

**నరేంద్ర మోది**
ప్రధాన మంత్రి
(వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా)

**తేది : 15 జనవరి, 2023**
**సమయం : ఉ. 9.30 గం.కు | సికింద్రాబాద్ రైల్వే స్టేషన్**



### సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ రైలు ముఖ్యాంశాలు

- భారతదేశపు 8వ వందే భారత్ ఎక్స్‌ప్రెస్, ఆత్మనిర్భర్ భారత్ క్రింద దేశీయంగా తయారు చేయబడినది.
- 700 కి.మీ. దూరం కవర్ చేసేందుకు ప్రయాణ సమయం సరాసరి 12 గంటల నుండి 8 గంటల 30 నిమిషాలకు తగ్గించబడుతుంది.
- 160 kmph గరిష్ఠ వేగంతో చేరేందుకు సమర్థవంతమైనది.
- ఇది ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ మధ్య అనుసంధానత పటిష్టపరుస్తుంది మరియు తదుపరి ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక అనుబంధాన్ని పెంపొందిస్తుంది.
- ఉత్తమ ప్రయాణానికి ప్రపంచ శ్రేణి లక్షణాలు అంటే – సౌకర్యవంతమైన, ఎర్గానమిక్ రిక్లైనింగ్, దివ్యాంగ్‌జన్ ఫ్రెండ్లీ సీట్లు, కవాచ్ ఎనేబుల్డ్ సేఫ్టీ, వాటంతట అవే ముడుచుకుని తెరుచుకునే ఫుట్ స్టెప్స్‌తో ఆటోమేటిక్ డోర్స్ ఉంటాయి.
- ఉత్తమ ట్రెయిన్ కంట్రోల్ మేనేజ్‌మెంట్ కొరకు లెవల్-II సేఫ్టీ ఇంటిగ్రేషన్ సర్టిఫికేషన్
- చక్కని హీట్ వెంటిలేషన్ మరియు ఎయిర్ కండీషనింగ్ కంట్రోల్
- $360^0$ రొటేషనల్ సీట్స్ అండ్ ఇన్‌ఫోటెయిన్‌మెంట్ సిస్టమ్

| 20833 విశాఖపట్నం - సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ | | ↓ స్టేషన్లు ↑ | 20834 సికింద్రాబాద్ - విశాఖపట్నం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ | |
|---|---|---|---|---|
| బయలుదేరుట | చేరుట | | బయలుదేరుట | చేరుట |
| 05:45 | ---- | విశాఖపట్నం | ---- | 23:30 |
| 07:55 | 07:57 | రాజమండ్రి | 20:58 | 21:00 |
| 10:00 | 10:05 | విజయవాడ | 19:00 | 19:05 |
| 11:00 | 11:01 | ఖమ్మం | 17:45 | 17:46 |
| 12:05 | 12:06 | వరంగల్ | 16:35 | 16:36 |
| ---- | 14:15 | సికింద్రాబాద్ | 15:00 | ---- |

నడిచే రోజులు : ఆరు రోజులు (ఆదివారం మినహా)

**వీరి సమక్షంలో**

**డా॥ తమిళసై సౌందర్య రాజన్**
గవర్నర్, తెలంగాణ

**కె. చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**అశ్వినీ వైష్ణవ్**
కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్స్ & ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖల మంత్రి

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి

మమ్మల్ని అనుసరించండి : /RailMinIndia

DD NEWS డిడి న్యూస్‌లో కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారం వీక్షించండి

**భారతీయ రైల్వేలు**
www.indianrailways.gov.in


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.